అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 27-4-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 117 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



"సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే నరేంద్ర మోడీ ప్రభుత్వం గడ్డు పరిస్థితిని ఎదుర్కోక తప్పదు. ఎన్డీఏ కూటమి 400కు పైగా స్థానాలు గెలుచుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని మరచిపోవాల్సిందే"

ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే...

బీజేపీకి గడ్డుకాలమే

ప్రధాని నిరాశానిస్పృహల్లో ఉన్నారు

ఈసారి మతం కార్డు పనిచేయదు

ఈసీ పనితీరు బాగోలేదు

బీజేపీని నిలువరించేందుకే మిత్రపక్షాల పోటీ

పినరయిపై రాహుల్ వ్యాఖ్యలు దురదృష్టకరం

తిరిగి పూర్వ వైభవం సాధిస్తాం : డక్కన్ హెరాల్డ్ ఇంటర్వ్యూలో సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి

న్యూఢిల్లీ : తొలి దశ ఎన్నికల పోలింగ్ సరళిని గమనిస్తే గతంలో ఉన్న స్థానాలను నిలుపుకోవడం కూడా ఆ పార్టీకి కష్టంగానే కన్పిస్తోందని అన్నారు. ఈ విషయాన్ని గ్రహించినందునే ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రచార పంథాను మార్చుకున్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో 'డక్కన్ హెరాల్డ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి పలు అంశాలను ప్రస్తావించారు. అవి ఆయన మాటల్లోనే...

ఈసీలో నిష్పాక్షికత ఏది?

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ చేయాల్సినంత పని చేయడం లేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను చూస్తున్నాం. ఆ విషయంలో కూడా ఈసీ నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదు. సాక్షాత్తూ ప్రధానమంత్రి, ఇతర బీజేపీ నేతలు ఉల్లంఘనలకు పాల్పడుతుంటే ఈసీ పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు స్వేచ్ఛకు, నిష్పాక్షికతకు చోటెక్కడిది? ఓట్లను దండుకోవడానికి భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రచారం చేస్తుంటే అనుమతిస్తున్నారు. ప్రవర్తనా నియమావళి అనేది అందరికీ ఒకేలా ఉంటుంది. ఏదో మాట్లాడారని ప్రతిపక్ష నేతను రెండు రోజుల పాటు ప్రచారం చేయకుండా నిషేధిస్తున్నారు. అదే అధికార పార్టీ సభ్యుడు అంతకంటే దారుణంగా మాట్లాడుతుంటే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

అనుకూల పవనాలేవీ లేవు

తొలి దశ పోలింగ్ తర్వాత ప్రధాని మోడీలో నిరాశానిస్పృహలు కన్పిస్తున్నాయని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే వారు గతంలో గెలుచుకున్న స్థానాలను సైతం కోల్పోతున్నారు. మీరు సీటు గెలుస్తారా లేదా అనేది వేరే విషయం. ఓటింగ్ శాతం తగ్గడాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఓటింగ్ శాతం తగ్గడం ఎప్పుడూ అధికార పార్టీకి మంచి ఫలితాలు ఇవ్వదు. ఇక రెండో విషయం...ఓటింగ్ శాతం తగ్గడాన్ని బట్టి ఈసారి ఎలాంటి అనుకూల పవనాలు వీయడం లేదని అర్థమవుతోంది. ప్రజలను చైతన్యపరిచే అంశం కూడా ఏదీ లేదు. ఓ గాలి అంటూ లేనప్పుడు మోడీ గెలవడం ఎప్పుడూ కష్టమే. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే బీజేపీ ఆశించిన స్థాయిలో దాని పనితీరు కన్పించటంలేదని తెలిపోయింది. ఇప్పుడు వారి వద్ద ఉన్నది ఒకటే అస్త్రం. మతపరమైన సమీకరణ, హిందువులు-ముస్లింల మధ్య విద్వేషాలను ...3లో

మోడీ ఓ కాలనాగు

మళ్లీ గెలిస్తే రాజ్యాంగం రద్దు





- బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ
- గుజరాతీ బ్యాచ్ దేశ సంపదను దోస్తోంది
- రూ.60 లక్షల కోట్ల పబ్లిక్ సెక్టార్‌ను మింగేసింద్రు
- బిడ్డ బెయిల్ కోసం బీజేపీ గెలుపునకు కేసీఆర్ గూడుపుఠాని
- వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేశాం
- జహీరాబాద్‌లో ఫార్మాక్లస్టర్ ఏర్పాటు చేస్తాం : పెద్ద శంకరంపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నరేంద్ర మోడీ పగబట్టిన కాలనాగు లాంటోడని, మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతాంగంపై ఉన్న పగతో రాజ్యాంగాన్ని రద్దు చేస్తాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో నిర్వహించిన జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచార జనజాతర సభకు హాజరై మాట్లాడా రు. బ్రిటీష్ వాళ్ల గుజరాత్‌లోని సూరత్ నుంచి ఇండియాలోకి వచ్చి మన మధ్య విభజన, విద్వేషాలు నింపి దేశాన్ని వందేండ్లు పాలించి సంపదను దోచుకు న్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం 75 ఏండ్ల తర్వాత అదే గుజరాతీ, సూరత్ బ్యాచ్ మోడీ, అమిత్ షా.. బయలుదేరి ప్రజల మధ్య మతం, కులం, భాష పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి దేశ సంపద, వనరులను దోచుకుంటున్నారని తెలిపారు. మోడీ, అమితాషాకు తోడు అంబానీ, అదానీ కలిసి ఆ నలుగు రు విష పూరితంగా ఆలోచిస్తూ బ్రిటీషోళ్ల మాదిరే దేశాన్ని దోచుకుంటున్నారని అన్నారు. బీజేపీ అధికా రంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అందుతున్న రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్నారని తెలిపారు. నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూసిన మోడీకి చెమటలు పట్టించి రైతులు పోరాడారని ...13లో

బలవంతం చేస్తే వాట్సాప్ బంద్..!

భారత్ నుంచి వెళ్లిపోతాం

వినియోగదారుల గోప్యతకు భంగం

కలిగించలేం : ఢిల్లీ హైకోర్టుకు మెటా వెల్లడి

13లో..



పాలస్తీనియన్లకు విద్యార్థి లోకం మద్దతు

అమెరికావ్యాప్తంగా పలు వర్సిటీల్లో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు

వందలాదిమంది అరెస్టు. పోలీసుల అణచివేత చర్యలతో ఉద్రిక్త వాతావరణం

భారత సంతతికి చెందిన విద్యార్థి అరెస్టు. వర్సిటీ నుంచి బహిష్కరణ

5లో..

అంతరిక్షంలో అణ్వాయుధాలపై రగడ

ఐరాసలో అమెరికా, దాని మిత్రదేశాలు తీర్మానం

వీటో చేసిన రష్యా , ఓటింగ్‌కు దూరంగా చైనా

అమెరికా మోసపూరిత వైఖరిని ఎండగట్టిన రష్యా



13లో..

పథకాలను సీఎం నిర్వీర్యం చేస్తున్నారు

బీజేపీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదు

పాలమూరు కార్నర్ మీటింగ్‌లో మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారు.. దేశంలో పదేండ్ల బీజేపీ పరిపాలనలో ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. మాట నిలుపుకోని బీజేపీకి మళ్లీ ఎందుకు ఓటేయాలి..? ప్రధాని మోడీ కట్టు కథలు.. పిట్టకథలు చెప్పడం తప్ప ఇచ్చిన హామీలు అమలు చేసేది లేదని, పైగా మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని" కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన రోడ్ షో అనంతరం క్లాక్ టవర్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. బేటీ పడావో బేటీ బచావో అన్నది నినాదం తప్ప కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్క బేటీని కాపాడలేదని, చదివించలేదని విమర్శించారు. సబ్కా వికాస్ అనే నినాదం కాగితాలపైనే కానీ పేదల జీవితాల్లోకి తొంగి చూడలేదని అన్నారు. భవిష్యత్ అంతా అమృత్‌కాలంగా ఉంటుందన్న మోడీ పాలన.. పారిశ్రామికవేత్తలకే అమృత కాలంగా మారిందని విమర్శించారు. ఆత్మ నిర్భర భారత్ ఏమైందని ప్రశ్నించారు. ఫసల్ బీమాలో పసలేకుండా పోయిందన్నారు. పథకాలను అమలు చేయకుండా.. ఉన్నవాటిని నిర్వీర్యం చేస్తున్న మోడీకి మూడోసారి



ప్రధానిగా ఎందుకు అవకాశం ఇవ్వాలని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ పథకాలు ఇలా ఉంటే.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మరోరకంగా పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15000 ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని ...13లో



ముగిసిన రెండో దశ

13 రాష్ట్రాలు, యూటీలలో పూర్తైన పోలింగ్

- 64 శాతానికి పైగా ఓటింగ్
- యూపీలో ఓటింగ్ శాతం తగ్గింది.. త్రిపురలో మళ్లీ పెరిగింది
- త్రిపురలో ఓటింగ్ బహిష్కరించిన ఓ గ్రామప్రజలు
- కేరళలో వడదెబ్బకు నలుగురు ఓటర్లు మృతి
- ఈవీఎంలలో రాహుల్ సహా పలువురి నేతల భవితవ్యం
- జూన్ 4న తుది ఫలితాలు

వివరాలు 13లో..

మేం నిత్యం ప్రజల మధ్యనే..


ఎన్నికలప్పుడే వచ్చి మాయమాటలు చెప్పే వారిని నమ్మొద్దు

- నిజాయితీగా పని చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ని గెలిపించాలి: పెద్ద కందుకూరు బహిరంగ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- ఓటు చాలా విలువైనది : ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కేంద్రంలో, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల కోసం పోరాడేది ఒక్క సీపీఐ(ఎం) మాత్రమేనని, ఇప్పటికే పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఎర్రజెండాకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్‌లో నిర్వహిం చిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు మాయమాటలతో అనేకమంది వచ్చి ఓట్లు అడుగుతారని.. వారిని నమ్మొద్దని సూచించారు. నికరంగా ప్రజల కోసం నిజాయితీగా పని చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ చరిత్ర ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఎర్రజెండా మాత్రమే ప్రజల సమస్యలపై గళం విప్పుతుందని చెప్పారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పార్టీలు, అభ్యర్థుల చరిత్ర.. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ముందు, తమ పార్టీ చరిత్ర ముందు పైసకు పనికిరావని అన్నారు. విలువల్లేని ...13లో



సుర్రుమంటున్న సూరీడు

గడప దాటాలన్నా భయం..భయం..

- మండిపోతున్న తెలంగాణం
- జమ్మికుంటలో 45.6 డిగ్రీలు
- ఈ ఏడాది ఇదే అత్యధికం
- చాలా జిల్లాల్లో 44 డిగ్రీలకుపైనే నమోదు

సాయంత్రం వరకూ వేడి గాలులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణం మండిపోతున్నది. ఎన్నికల వేడి కంటే భానుడి ఎండ తీవ్రతే ఎక్కువగా కలవరపెడుతున్నది. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అత్యధికంగా 45.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాది ఇప్పటి వరకూ ఇదే అత్యధికం. చాలా జిల్లాల్లో పగటిపూట 44 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా 24 డిగ్రీల నుంచి 28 డిగ్రీల వరకు నమోదవుతుండటం గమనార్హం. ఏప్రిల్ చివరి వారంలోనే ఈ తరహాల్లో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగిపోతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరై పోతున్నారు. ఉక్కపోత తీవ్రంగా ఉంది. దీనికి తోడు సాయంత్రం ఆరేడు గంటల దాకా వేడిగాడ్పులు వీస్తూనే ఉన్నాయి. దీంతో ప్రజలు సాయంత్రం వరకు ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రంలోని ప్రజలు ఉష్ణతాపానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉందనివాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వచ్చే ఐదు రోజులు కూడా రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశమున్నదనీ, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. శనివారం రాష్ట్రంలోని మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, హన్మకొండ, రంగారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లో పలుచోట్ల వడగాడ్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో రాష్ట్రంలో ఒకటెండ్రు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది.

తగ్గుతున్న తేమ..జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

గాలిలో తేమశాతం వేగంగా పడిపోతున్నది. ఓవైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు, ఇంకోపక్క తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో ఫ్యాన్లు, కూలర్లు ...13లో



జమ్మికుంట(కరీంనగర్)	45.6 డిగ్రీలు
నిడమనూరు(నల్లగొండ)	45.2 డిగ్రీలు
మంథని(పెద్దపల్లి)	45.2 డిగ్రీలు
మర్యాల (యాదాద్రి భువనగిరి)	45.1 డిగ్రీలు
మాడ్గులపల్లి(నల్లగొండ)	45.1 డిగ్రీలు
వీణవంక(కరీంనగర్)	45.1 డిగ్రీలు
వెల్గటూరు(జగిత్యాల)	45.1 డిగ్రీలు
కొల్వాయి(జగిత్యాల)	45.1 డిగ్రీలు
మాటూరు(నల్లగొండ)	45.0 డిగ్రీలు
కన్నాయిపల్లి(వనపర్తి)	45.0 డిగ్రీలు

వడగాడ్పులు తీవ్రం

ఉక్కపోతతో కూలీల ఉక్కిరి బిక్కిరి

ఉపాధి పనుల్లో కానరాని వసతులు

వివరాలు 6లో..

ఈవీఎంలకే సుప్రీం ఓటు

వీవీ ప్యాట్‌లపై పిటిషన్ల తిరస్కృతి

పేపర్ బ్యాలెట్‌కు నో

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించరాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వీవీ ప్యాట్‌లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీ ప్యాట్‌లపై దాఖలైన అన్ని పిటిషన్లనూ కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలైన ఓట్లను వీవీ



ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు ...5లో

హైదరాబాద్‌లో బీసీల్లేరా? వారు కార్పొరేటర్లు కావొద్దా?

బీఆర్ఎస్, ఎంఐఎం బీసీ సీట్లను ముస్లింలకు కేటాయించాయి



కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీహెచ్ఎంసీ పరిధిలో బీసీల్లేరా? వారు కార్పొరేటర్లు కావొద్దా? 50 సీట్లు బీసీలకు రిజర్వు అయితే 31 సీట్లలో ముస్లిం కార్పొరేటర్లు ఉన్నది వాస్తవం కాదా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ముస్లిం రిజర్వేషన్లను ...5లో

125 పట్టణాల్లో వీఐటీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత్‌లోని 125 పట్టణాలు, విదేశాల్లో ఆరు నగరాల్లో వీఐటీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయి. ఈనెల 19న ప్రారంభమైన ఈ పరీక్షలు 30 వరకు నిర్వహిస్తారు. విదేశాల్లో దుబాయి, మస్కట్, ఖతార్, కువైట్, సింగపూర్, కౌలాలంపూర్‌లో పరీక్ష కేంద్రాలున్నాయి. వచ్చేనెల మూడో తేదీన ఫలితాలను విడుదల చేస్తారు. అదేరోజు నుంచి ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. లక్ష ర్యాంకు వరకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశమున్నది. వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో మొదటి విడత కౌన్సెలింగ్‌లో ఒకటి నుంచి 20 వేల ర్యాంకుల వారికి, 18,19 తేదీల్లో జరిగే రెండో విడత కౌన్సెలింగ్‌లో 20,001 నుంచి 45 వేల ర్యాంకుల వారికి, అదేనెల 29,30 తేదీల్లో నిర్వహించే మూడో విడత కౌన్సెలింగ్‌లో 45,001 నుంచి 70 వేల ర్యాంకుల వారికి, జూన్ తొమ్మిది, పది తేదీల్లో జరిగే నాలుగో విడత కౌన్సెలింగ్‌లో 70,001 నుంచి లక్షల ర్యాంకుల వారికి ప్రవేశాలను కల్పిస్తారు. లక్ష ఆపైన ర్యాంకుల వారికి వీఐటీ-ఏపీ, వీఐటీ-భోపాల్‌లో సీట్లు కేటాయిస్తారు. జూన్ 20,21 తేదీల్లో అందుకు సంబంధించిన కౌన్సెలింగ్ జరుగుతుంది. జులై రెండో వారంలో వీఐటీ ప్రాంగణాల్లో ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభమవుతాయి.

గ్రేటర్‌లో సెల్‌ఫోన్ల స్నాచింగ్

- సుడాన్‌కు స్మగ్లింగ్
- రాత్రి సమయంలో నిందితుల సంచారం
- షాపింగ్ మాల్స్, సినిమాకు వెళ్లొచ్చేవారి కదలికలపై కన్ను
- అడ్రస్ అడిగి ఫోన్ స్నాచింగ్
- రూ.1.75కోట్ల విలువైన 703 సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఐదుగురు సుడాన్ దేశస్థులు సహా 12 మంది అరెస్ట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో సెల్‌ఫోన్లు చోరీ చేస్తూ సుడాన్ దేశానికి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు సుడాన్ దేశస్థులతోపాటు 12 మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.75 కోట్ల విలువైన 703 సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీలు రేష్మి పెరుమాళ్, జానకి, ఏసీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. సంతోష్‌నగర్‌కు చెందిన మహ్మద్ షఫీ, బంజారాహిల్స్‌కు చెందిన జె.యలమందా రెడ్డి, తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ ముజమిల్ అలియాస్ ముజ్జు, సయ్యద్ అబ్రార్‌తోపాటు నగరానికి చెందిన మరో 8 మంది ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా పాత నేరస్థులు. సులువుగా డబ్బులు సంపాదించాలంటే సెల్‌ఫోన్‌లు స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు, ఐదుగురు కలిసి సంచరించేవారు. పోలీసులకు చిక్కకుండా చోరీ చేసిన వాహనాలపై తిరిగేవారు. రాత్రి సమయంలో ఒంటరిగా వెళ్లేవారిని, ట్యాక్సీ డ్రైవర్లను, రెస్టారెంట్లు, సినిమా నుంచి ఇంటికి వెళ్లేవారిని, షాపింగ్ మాల్స్, మార్కెట్‌లకు వెళ్లేవారితోపాటు, ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారిని టార్గెట్ చేసేవారు. మెట్రో స్టేషన్లు, బస్టాండ్స్‌లో ఉన్నవారిని టార్గెట్ చేసుకుని వారి వద్దకు వెళ్లి సమీపంలోని ఓ చిరునామా లేదా ఇతర సమాచారాన్ని అడిగినట్టు నటిస్తూ వారి నుంచి సెల్‌ఫోన్లు లాకెళ్తున్నారు. రోడ్డు పక్కల పార్క్‌చేసిన కారు, ట్యాక్సీలు, ఆటోల్లో డ్రైవర్లు నిద్రిస్తున్న సమయంలో సెల్‌ఫోన్లను ఎత్తుకెళ్లేవారు. ముఠాలోని మరికొందరు కత్తులు చూపించి స్నాచింగ్‌లకు పాల్పడేవారు. చోరీ చేసిన సెల్‌ఫోన్లను అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో ఉన్న సెల్‌ఫోన్ల వ్యాపారి మహ్మద్ షఫీ, బంజారాహిల్స్‌కు చెందిన జె.యలమందా రెడ్డికి అందించేవారు. అందులో ఐఫోన్, ఇతర ఖరీదైన కొన్ని సెల్‌ఫోన్ల నుంచి కెమెరాలు, డిస్‌ప్లే, మదర్‌బోర్డు ఇలా విలువైన వాటిని తీసుకునేవారు. అవి కొత్తవిగా మార్చి వేలల్లో కస్టమర్లకు విక్రయించేవారు. పెద్దఎత్తున చోరీ చేస్తున్న సెల్‌ఫోన్లను విక్రయించాలని నిర్ణయించుకున్న నిందితులు.. సుడాన్ దేశానికి చెందిన (బంజారాహిల్స్‌లో నివాసముంటున్నారు) ఖలిద్ అబ్దెల్ బాగీ మొహమ్మద్ అల్బద్వీ, అబ్దలేలా అహ్మద్ ఉస్మాన్ బాబికర్, ఇమ్మ మొహమ్మద్ సలీహ్ అబ్దల్లా, అనస్ సిద్దిగ్ అబ్దెల్‌గాదర్ అహ్మద్, ఒమర్ అబ్దల్లా ఎల్తాయేబ్ మొహమ్మద్‌తో చేతులు కలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో చోరీ చేసిన వాటిని సముద్రమార్గంలో ఓ కంటైనర్‌లో సుడాన్ దేశానికి స్మగ్లింగ్ చేస్తున్నారు. వచ్చిన డబ్బులల్లో వాటాలు వెళ్లేవి. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. ముందుగా 12 మంది నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్సు విచారించగా.. స్మగ్లింగ్ అంతర్జాతీయ ముఠా గుట్టురట్టయింది.

ఫిర్యాదులు తీసుకోకుంటే చర్యలు : సీపీ

నగరంలో పెద్దఎత్తున సెల్‌ఫోన్లు చోరీకి గురవుతున్నాయి. బాధితులు సంబంధిత పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. అయితే కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులను తీసుకోవడం లేదని సీపీ దృష్టికి వచ్చింది. ఫిర్యాదులు తీసుకోకుంటే సంబంధిత అధికారికి మెమోలు జారీ చేస్తాం.

సతీష్ పిల్‌పై హైకోర్టు విచారణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ పరిధిలోని కోమటికుంట చెరువులో 'వాసవి ఇన్ ఫ్రా' అక్రమంగా నిర్మాణాలు చేపడుతుందంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. చెరువుకు చెందిన బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేస్తోందంటూ నగరానికి చెందిన సతీష్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని చీఫ్ జస్టిస్ అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. బఫర్‌జోన్‌లో నిర్మాణాల వ్యవహారంపై ఆధారాలను అందజేయాలని పిటిషనర్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి ధర్మాసనం ఆదేశించింది. నిర్మాణాలను నిలిపివేయాలన్న ఉత్తర్వులను వాసవీ ఇన్‌ఫ్రా సవాల్ చేసిన పిటిషన్‌ను కూడా విచారించింది. వీటిపై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపడుతున్నామని వాసవి వాదించింది. దీనిపై హెచ్ఎండిఏను హైకోర్టు వివరణ కోరింది.

హైకోర్టులో మరోసారి సునీల్ యాదవ్ పిటీషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో బెయిల్ మంజూరు చేయాలని హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ హైకోర్టులో మరోసారి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ లక్ష్మణ్ శుక్రవారం విచారించారు. సీబీఐ వాదనల నిమిత్తం విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు. గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా నిందితుడిని ఇంతకాలంగా జైలులో ఉంచటం సుప్రీం కోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ లాయర్ వాదన. నిందితుడు దస్తగిరి వాంగ్మూలం తప్ప సునీల్ యాదవ్‌కి వ్యతిరేకంగా మరో ఆధారం లేదన్నారు.

ఇంతకాలంగా సునీల్ యాదవ్ ను జైల్లో ఉంచటం రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడమేనని న్యాయవాది బి.రమేష్ వాదించారు. బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత న్యాయవాది వాదించారు. సీబీఐ వాదనల నిమిత్తం విచారణ సోమవారానికి వాయిదా పడింది.

నిరుద్యోగులతో ఆటలు

• ఉద్యోగ కల్పనకు మంగళం • వేలల్లో ఉద్యోగాలు...లక్షల్లో దరఖాస్తులు

- చిన్న ఉద్యోగాలకు పోటీ పడుతున్న పెద్ద సార్లు
- భర్తీ ఊసే ఎత్తని ప్రభుత్వం

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యులనే కాదు....నిరుద్యోగ యువతనూ నిలువునా ముంచేసింది. వారి ఆశలపై నీళ్లు చల్లింది. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామంటూ తీయని కబుర్లు చెప్పి చివరికి మొండిచేయి చూపింది. మోడీ పాలనలో ఉద్యోగాలు వస్తాయని, తమ జీవితాలు బాగుపడతాయని, కుటుంబాలు చల్లగా ఉంటాయని ఎన్నో కలలు కన్న యువతను తీవ్రంగా నిరాశ పరిచింది.

చెప్పిందేమిటి?

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. దాని ప్రకారం గడిచిన పది సంవత్సరాలలో ఇరవై కోట్ల మంది నిరుద్యోగులు ఉద్యోగులు కావాల్సి ఉంది. స్కిల్ ఇండియా'లో భాగంగా 2022 నాటికి 40 కోట్ల మందికి నైపుణ్య శిక్షణ ఇస్తామని కూడా కమలదళం చెప్పుకొచ్చింది. అంతేకాకుండా మహిళలకు మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని ఊరించింది. అయితే ఈ హామీలేవీ నెరవేరలేదు.

వ్యాపారంగా మారిన విద్య

మోడీ పాలనలో విద్యా రంగాన్ని లాభాపేక్ష కలిగిన వ్యాపారంగా మార్చేశారు. ఆ రంగానికి ప్రభుత్వం బడ్జెటరీ కేటాయింపులను, గ్రాంట్లను తగ్గించి వేసింది. దీంతో పుట్టగొడుగుల మాదిరిగా పుట్టుకొచ్చిన ప్రయివేటు విద్యా సంస్థలు రకరకాల వ్యాపార ప్రకటనలతో, కల్లబొల్లి కబుర్లతో విద్యార్థులను ఆకర్షించి జేబులు నింపుకున్నాయి. పేదలు, మధ్య తరగతి కుటుంబాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షే అయింది. అనేక కష్టనష్టాలు అనుభవించి, తల్లిదండ్రులపై భారీగా ఆర్థిక భారం మోపి బీఏ, బీఎస్సీ, బీకాం, బీఈడీ, ఎంఏ, ఎమ్మెస్సీ, డిప్లొమా, ఐటీఐ, ఇంజినీరింగ్ వంటి డిగ్రీలు పొందిన యువత ఉద్యోగాల వేటలో కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మంచి ఉద్యోగంతో మెరుగైన జీవితాన్ని అనుభవించాలని అనుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి.



భర్తీకి నోచుకోని లక్షల ఉద్యోగాలు

వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుం డడంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది యువకులు జీవనోపాధి కోసం మూటా ముల్లే సర్దుకొని పెద్ద సంఖ్యలో పట్టణాలు, నగరాలకు వలస వస్తున్నారు. అయితే అక్కడ కూడా ఉపాధి అవకాశాలు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వ తొలి ఐదు సంవత్సరాల కాలంలో... అంటే 2014-19 మధ్యకాలంలో 60 లక్షల ప్రభుత్వోద్యోగాలు భర్తీకి నోచుకోక ఖాళీగా ఉండిపోయాయి. ఖాళీగా ఉన్న ఉద్యోగాల వాస్తవ సంఖ్యను బహిర్గతం చేసేందుకు ప్రభుత్వం నిరాకరించింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాల సంఖ్య బహుశా ఇప్పుడు రెట్టింపై ఉండవచ్చు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా అతి తక్కువ సంఖ్యలోనే సిబ్బంది కన్పిస్తుంటారు. ఉన్న వారు సైతం అలసత్వం, ఉదాశీనత ప్రదర్శిస్తున్నారు. కొందరు తక్కువ వేతనాలతో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సాయంతో పనులు పూర్తి చేస్తున్నారు. వ్యవస్థలను బలహీనపరచి, వాటిని ప్రయివేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం పన్నిన ఎత్తుగడలో ఇదంతా భాగమే.

సాయుధ దళాలలోనూ బ్రేక్

ప్రతి సంవత్సరం సాయుధ దళాలలో యాభై వేల మందిని నియమించే వారు. అయితే ఇప్పుడు 'అగ్నివీర్' పథకాన్ని తీసుకొచ్చి నియామకాలను నిలిపివేశారు. ఈ పథకం కింద నియమితులైన వారిలో 75 శాతం మంది నాలుగు సంవత్సరాల తర్వాత మళ్లీ నిరుద్యోగులుగా మారిపోతారు.

కార్పొరేట్ కంపెనీలలో పెట్టుబడులు

అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలకు చెందిన కంపెనీలలో మోడీ ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఫలితంగా ప్రభుత్వ రంగంలోనూ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల్లోనూ ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన బాధ్యతను నిర్లక్ష్యం చేసింది. తద్వారా యువత భవిష్యత్తును నాశనం చేసింది.

ఉపాధి వెతుక్కుంటూ...

పది సంవత్సరాల క్రితం 2.1 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు ఇప్పుడు 8.1శాతానికి చేరుకుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగ యువత దక్షిణాదికి తరలివచ్చి ఉపాధి వెతుక్కుంటోంది. తమ విద్యార్హతకు సంబంధించిన ఉద్యోగం కోసం అన్వేషించడం మానేసి, కడుపు నింపుకోవడానికి ఏదో ఒకటి దొరికితే చాలునని నిరుద్యోగులు భావిస్తున్నారు.

మూతపడుతున్న సంస్థలు, పరిశ్రమలు

మోడీ ప్రభుత్వ పాలనలో చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు, కుటీర పరిశ్రమలు బాగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ మద్దతు లేకపోవడం, జీఎస్టీ విధింపు, పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ సమయంలో సాయం కొరవడడం వంటి కారణాలతో ఈ వ్యాపార సంస్థలు బడా కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడలేకపోతున్నాయి. ఈ సంస్థలు చవిచూస్తున్న నష్టాలకు, 25 శాతం నుండి 35 శాతం మధ్యతరహా సంస్థలు, 40 శాతం చిన్నతరహా సంస్థలు మూతపడడానికి మోడీ ప్రభుత్వం అవలంబించిన విధానాలే కారణం. ఫలితంగా లక్షలాది ఉద్యోగాలు అదృశ్యమయ్యాయి.

16 వేల పోస్టులకు 50 లక్షల దరఖాస్తులు !

పదో తరగతి చదివిన వారి కోసం పత్రికలలో ఉద్యోగ ప్రకటనలు ఇస్తుంటే బీఏ, ఎంఏ, చివరికి పీహెచ్‌డీ చేసిన వేలాది మంది సైతం వాటి కోసం దరఖాస్తు చేస్తున్నారు. గత సంవత్సరం ఉత్తర ప్రదేశ్‌లో 16 వేల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తే యాభై లక్షల అప్లికేషన్లు వచ్చాయి. నిరుద్యోగ సమస్య తీవ్రతకు ఇది అద్దం పడుతోంది. డిగ్రీలు, డబుల్ డిగ్రీలు కలిగిన లక్షలాది మంది పట్టభద్రులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు చివరికి రూ.6,000 నుండి రూ.12,000 జీతం కోసం గెస్ట్ లెక్చరర్లు, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా పని చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.



విశ్వసిస్తలేరు

- బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే అంతే
- రాజ్యాంగం మారుతుందని జనంలో భయం
- రిజర్వేషన్లు రద్దవుతాయనీ ఆందోళన
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల్లో కాషాయపార్టీపై పెరిగిన తీవ్ర వ్యతిరేకత
- 'చార్ సౌ పార్'పై మోడీ మాటల్లో తగ్గిన విశ్వాసం
- రాజకీయ విశ్లేషకులు, నిపుణుల అంచనాలు

న్యూఢిల్లీ : 'అబ్ కీ బార్.. చార్ సౌ పార్' అంటూ మొన్నటి వరకు నినాదాలు వినిపించిన బీజేపీని ప్రజలు విశ్వసించటం లేదు. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే ..రాజ్యాంగాన్ని మారుస్తారనీ, రిజర్వేషన్లు రద్దవుతాయని ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు కాషాయ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. తొలి రెండు దఫా ఎన్నికల సరళిని అర్థం చేసుకున్న బీజేపీ అధినాయకత్వంలో నమ్మకం సన్నగిల్లిందనీ, 'చార్ సౌ పార్'పై మోడీ మాటల్లో ఇప్పుడు విశ్వాసం కనిపించటం లేదని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు.

బీజేపీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణాన్ని మార్చబోదనీ, రిజర్వేషన్లను రద్దు చేయదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వంటి అగ్రనాయకులు కాషాయపార్టీ తరపున స్పష్టం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మోడీ క్యాబినెట్‌లో సీనియర్ నాయకుడైన రాజ్‌నాథ్ సింగ్ మళ్లీ రిజర్వేషన్లపై స్పందించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదన్న సంకేతాలు కాషాయ పార్టీకి అందిన తర్వాతే.. రాజ్‌నాథ్‌సింగ్ వంటి సీనియర్ నాయకుడు ఈ విధంగా స్పందించాల్సి వచ్చిందని రాజకీయ నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. "రిజర్వేషన్లను ఆపే ప్రశ్నే లేదు. రిజర్వేషన్లు అవసరమని నేను గట్టిగా నమ్ముతున్నా. రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని మార్చవలసిన అవసరం మాకు ఎప్పటికీ ఉండదని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని ఒక ఆంగ్ల వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మోడీ తర్వాత రెండో స్థానంలో ఉన్న అమిత్‌షా సైతం ఇవే మాటలను వల్లె వేయాల్సిన పరిస్థితులు వచ్చాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బీజేపీ భారత రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నదనీ, రిజర్వేషన్లను రద్దు చేయనున్నదని ప్రజల్లో ప్రస్తుతం నడుస్తున్న చర్చ. కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలు సైతం బీజేపీపై ఇవే ఆరోపణలను గుప్పిస్తున్నాయి. మొత్తానికి ఈ ప్రచారం ప్రజల్లోకి లోతుగా వెళ్లిందనీ, ఇది కాషాయ పార్టీకి రానున్న ఎన్నికల్లో తీవ్ర నష్టాన్నే తెచ్చిపెడుతుందని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2009 నుంచి ఓబీసీ ఓట్లపై పెరుగుతున్న పట్టు కారణంగా బీజేపీ విజయం సాధించిందనీ, అది ఈ సారి ఎన్నికల్లో ఈ ప్రచారంతో తగ్గిపోయే ప్రమాదమున్నదని అంటున్నారు.

కానీ బీజేపీ నేతలు మాత్రం ఇంత ప్రతికూల పరిస్థితుల్లోనూ 'చార్ సౌ పార్' నినాదాన్ని వినిపిస్తు న్నారు. మోడీ నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు ఇటు రాజకీయ సమావేశాల్లో, అటు సోషల్ మీడియాల్లో బీజేపీ విస్తృత ప్రచారాన్నే చేసుకుంటున్నది. బీజేపీ అగ్రనాయకత్వం రాజకీయాన్ని మార్చబోమని, రిజర్వేషన్లను రద్దు చేయబోమని ప్రకటనలిస్తున్నా.. బీజేపీ కిందిస్థాయి నాయకులు, శ్రేణులు మాత్రం 'హిందూత్వ దేశం' బీజేపీ నినాదమనే ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉన్నందున దేశవ్యాప్తంగా బీజేపీకి 400 సీట్లు కావాలని వారు పిలుపునిస్తున్నారు.

అయితే, రోజులు గడుస్తున్న కొద్దీ బీజేపీ, మోడీ వ్యవహార శైలిలో మార్పు కనిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 400కు పైగా సీట్లను లక్ష్యంగా పెట్టుకున్న మోడీ.. విడతలవారీగా ఎన్నికలు ముగుస్తున్నా కొద్దీ ఆ స్వరాన్ని మారుస్తున్నారనీ, క్షేత్రస్థాయిలో క్లియర్ పిక్చర్ మోడీ, షా ద్వయానికి అవగతమైందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 400 సీట్లు సాధించటం ప్రస్తుత పరిస్థితుల్లో కాషాయపార్టీకి చాలా కష్టమైన పనేనని చెప్తున్నారు.

ఆరెస్సెస్ సిద్ధాంతాలను అమలు చేయాలనే గట్టి సంకల్పంతో బీజేపీ ఉన్నదనీ, ఇందులో భాగంగానే ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం వంటి లక్ష్యాలను కాషాయపార్టీ పూర్తి చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే.. యూసీసీ, మత మార్పిడి నిరోధక చట్టాలు మాత్రమే కాదు.. ఏకంగా భారత రాజ్యాంగమే మార్పునకు గురయ్యే ప్రమాదమున్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ 2015లో సంఘ్ మౌత్‌పీస్ పాంచజన్యలో ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజర్వేషన్లను పునఃసమీక్షించాలని (రాజ్యాంగంలో ప్రాథమిక మార్పులకు సంబంధించిన కోడ్) చెప్పినట్టు ఉదహరించారు. అయితే, ఇది ఆ తర్వాత ఆ ఏడాది తర్వాత జరిగిన బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్ బంధన్‌కు బీజేపీ పరాజయానికి కారణమని విశ్లేషకులు చెప్తున్నారు.

సీపీఐ(ఎం), వామపక్ష అభ్యర్థుల గెలుపు

దేశానికి అవసరం

- రాజ్యాంగం, లౌకిక, ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థలకు భరోసా
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం
- ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఎర్రజెండా

నవతెలంగాణ న్యూఢిల్లీ ప్రతినిధి

లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం), వామపక్షాల గెలుపు దేశానికి అవసరం. లౌకిక, ప్రజాస్వామ్య వాదులకు అవసరం. కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, పేద వర్గాలకు అవసరం. బుద్ధి జీవులకు అవసరం. దళిత, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు అవసరం.సీపీఐ(ఎం), వామపక్షాలు నిరంతరం ప్రజా, దేశ ప్రయోజనాల కోసమే పోరాడుతున్నాయి. రాజ్యాంగ, ప్రజాస్వామ్య, లౌకిక, సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు ఉద్యమిస్తున్నాయి. ప్రజలు ఆపదలో ఉన్నారంటే, అన్యాయానికి గురవుతున్నారంటే అక్కడ కనిపించేది ఎర్ర జెండా మాత్రమే. మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటం చేస్తున్నాయి.

బుల్డోజ్‌రాజ్‌పై ప్రతిఘటన

2023 ఏప్రిల్ 16 ఉదయం 9.30. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ ఢిల్లీ గోల్ మార్కెట్‌లోని ఏకేజీ భవన్‌కు చేరుకుని న్యాయవాదులతో మాట్లాడిన అనంతరం తొలుత జహంగీర్‌పురి వెళ్లారు. అక్రమ భవనాల తొలగింపు పేరిట ముస్లిం దుకాణాలను కూల్చివేస్తున్నారని సమాచారం తెలిసింది. సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ ఢిల్లీ మున్సిపల్ కమిషనర్, ఢిల్లీ నార్త్ పోలీస్ కమిషనర్ సారథ్యంలో కూల్చివేతలు కొనసాగడం అక్కడ కనిపించింది. బృందాకరత్ బుల్డోజర్ల ముందు నిలబడి చేతులు పైకెత్తి బిగ్గరగా అరిచారు. రోకో..! సుప్రీమ్ కోర్ట్ కా ఆర్డర్ హై...' (ఆపండి... సుప్రీం కోర్టు నుంచి ఆర్డర్ ఉంది) అంటూ బుల్డోజర్‌ను అడ్డగిస్తూ అడ్డం నించున్నారు. ఆ చిత్రం నాడు సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాలో వైరల్ అయింది. పార్లమెంటు లోపలా, వెలుపలా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పడంలో సీపీఐ(ఎం), వామపక్షాలు ఎప్పుడూ ముందుంటాయని ఈ సన్నివేశం స్పష్టం చేసింది.

పాలస్తీనా అయినా.. కాశ్మీర్ అయినా..

అమెరికా, నాటో దళాల ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తున్న సమయంలో బాధిత పాలస్తీనా ప్రజలకు సంఘీభావ ర్యాలీలు, మన దేశంలో మత ప్రాతిపదికన పౌరసత్వం కల్పించేందుకు మోడీ సర్కారు తెచ్చిన సీఏఏకు నిరసనగా పోరాటం, ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో సవాల్, గెలుపు...సీపీఐ(ఎం), వామపక్షాలే ఈ అంశాలను చేపట్టాయి. సీపీఐ(ఎం), వామపక్షాలు పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షంగా ఉంటేనే, నిర్ణయాత్మక పాత్ర పోషిస్తేనే, రాజకీయాలపై కార్పొరేట్ల పట్టుకు అడ్డుకట్ట పడుతుంది. ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయడంతో మత కలహాలు చెలరేగిన జమ్మూ కాశ్మీర్, మణిపూర్‌లలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పర్యటించాకనే అక్కడి వాస్తవ పరిస్థితులు లోకానికి విదితమయ్యాయి. మణిపూర్‌లోని సహాయ శిబిరాలను సందర్శించి, బీజేపీ 'డబుల్ ఇంజన్ ప్రభుత్వం' విఫలమైందని దేశ ప్రజలకు సీపీఐ(ఎం) బృందం పర్యటించి తెలియ జేసింది. మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, మతోన్మాద కుట్రలను పార్లమెంటులో వ్యతిరేకించే తమ వైఖరిలో వామపక్షాలు రాజీపడలేదు. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రజాస్వామ్య విధ్వంసాన్ని ఎండగడుతూ ప్రజా సమస్యలపై ఎలుగెత్తడంలో వామపక్ష ఎంపీలు ముందున్నారు. 2019లో మోడీ ప్రభుత్వం యూఏపీఏకు తీసుకొచ్చిన సవరణలకు వ్యతిరేకంగా నిలబడ్డారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను వామపక్ష ఎంపీలు చట్ట సభల్లో లేవనెత్తారు.

ప్రజా ఉద్యమాలు..పార్లమెంట్‌లో నిలదీతలు... న్యాయపోరాటాలు...

ప్రజా ఆందోళనలు, పార్లమెంటులో జోక్యాలే కాకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు వామపక్షాలు బలమైన న్యాయపోరాటాలు చేశాయి.

ఆదివాసీల హక్కులు, దళిత, మైనార్టీలపై దాడులపై సీపీఐ(ఎం), వామపక్షాలు పోరాడు తున్నాయి. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలనే ఆందోళనలో రైతులతో కలిసి సీపీఐ(ఎం) అగ్రభాగాన ఉంది. పార్లమెంట్‌లో వామపక్ష ఎంపీలు రైతుల గొంతు కయ్యారు.

చారిత్రాత్మక ఉద్యమంతో మోడీ సర్కారు వ్యవసాయ చట్టాల రద్దుకు దిగి రావాల్సి వచ్చింది. ఎలక్టోరల్ బాండ్లకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును సీపీఐ(ఎం) రెండుసార్లు ఆశ్రయించింది. కేసు విచారణ సందర్భంగా.. 'దీని ద్వారా మీకు నిధులు రావడం లేదా' అని కోర్టు ప్రశ్నించగా.. 'దీని ద్వారా మాకు ఒక్క రూపాయి కూడా అక్కర్లేదు' అని సీపీఐ(ఎం) గట్టిగా సమాధానం ఇచ్చింది.ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు సీపీఐ(ఎం)కు గుర్తింపు తెచ్చింది. బీజేపీ నేతల విద్వేషపూరిత ప్రసంగాలపై సీపీఐ(ఎం) నేత ..బృందాకరత్ దాఖలు చేసిన పిటిషన్లు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన తొలి రాష్ట్రం ఎల్‌డీఎఫ్ పాలిత కేరళ. రాష్ట్రాల హక్కులు, అసెంబ్లీ చేసిన బిల్లులను గవర్నర్ నిలుపుదల చేయడం పైనా కేరళ ప్రభుత్వం సుప్రీంలో సవాల్ చేసింది. ఉత్తర భారతదేశంలో గో హత్యలు జరిగిన ప్రాంతాల్లో ఈశాన్య ఢిల్లీలో అల్లర్లకు గురైన ప్రాంతాలలో, క్రైస్తవులపై హింస జరిగిన ఛత్తీస్‌గఢ్‌లో ఆ గాయాలను మాన్పడానికి సీపీఐ(ఎం), వామపక్షాలు తీవ్రంగా కృషి చేశాయి.

ప్రతీదీ మా నుంచి లాక్కున్నారు, ఓటును కూడా లాక్కోవద్దు

బీజేపీ ఎన్నికల వాయిదా సూచనలపై ఈసీకి మెహబూబా ముఫ్తి లేఖ



శ్రీనగర్ : అనంత్‌నాగ్-రాజౌరి లోక్‌సభ సీటుకు ఎన్నికలను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ బిజెపి సహా కొన్ని పార్టీలు కోరడంపై జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి తీవ్రంగా మండిపడ్డారు.

"అనంత్‌నాగ్-రాజౌరిలో అవకాశాలు, పరిస్థితులను అంచనా వేయాల్సిందిగా కోరుతూ జమ్మూ కాశ్మీర్ పాలనా యంత్రాంగానికి ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడం దిగ్భ్రాంతి కలిగించింది. చాలా కాలం తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వం మా నుండి అన్నీ లాగేసుకుంది. కానీ ఈ బ్యాలెట్‌ను కూడా లాక్కోకండి. కాశ్మీర్‌ను మండిపోయేలా చేసిన, తరతరాలను ప్రభావితం చేసిన 1987ను పునరావృతం చేయొద్దు." అని ముఫ్తి కోరారు. మే 7న ఇక్కడ ఎన్నికలు జరగాల్సి వున్నాయి. బీజేపీ, జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్, జెఅండ్ కె అప్నీ పార్టీ, ఇండిపెండెంట్లు సహా పలువురు ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. మంచు విపరీతంగా కురుస్తుండడంతో ముఘల్ రోడ్డును మూసివేశారని, దాంతో రాజౌరి, పూంచ్‌లకు చెందిన అభ్య ర్థులు నామినేషన్ పత్రాలు కూడా దాఖలు చేయలేకపో యారని వారు తమ వినతి పత్రాల్లో పేర్కొన్నారు. ఈ సీటు నుండి బిజెపి పోటీ చేయడం లేదనేది ఆసక్తికరమైన అంశం.

ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే... బీజేపీకి గడ్డు కాలమే

(మొదటి పేజీ తరువాయి)

రెచ్చగొట్టడం.

ప్రజా సమస్యలను విస్మరించి...

అయితే వారు ఆశించిన విధంగా మతం కార్డు పనిచేస్తుందని నేను అనుకోవడం లేదు. ఇప్పటికే ఈ వ్యూహాన్ని అతిగా, గరిష్టంగా వాడేశారు. వారు అల్లర్లను, అలాంటి ఘటనలను ప్రేరేపిస్తే అది వేరే కథ. అయితే ప్రస్తుతం మత సమీకరణ అనేది పనిచేయదు. హిందువు అయినా, ముస్లిం అయినా...రోజువారీ జీవన గమనం గురించే ఆలోచిస్తారు. అయితే ప్రజా సమస్యలపై మోడీ మౌనం వహిస్తున్నారు. ప్రజల మనుగడకు అవసరమైన ఉపాధి, ఆహారం, అత్యవసర ప్రయోజనాల గురించి ఆయన పట్టించుకోరు. వాటికి బదులుగా మాంసం, పుక్కిటి పురాణాల గురించి మాట్లాడుతుంటారు. ముస్లిం జనాభా పెరిగితే హిందువుల ప్రయోజనాలు దెబ్బతింటాయని చెబుతారు. ముస్లిం జనాభా పెరుగుదలపై ఆయన చెబుతున్న మాటలు అర్థం లేనివి. ఇక్కడ మరో అంశం 'కోటా' కూడా ఉంది. ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలను ముస్లింలకు ఇస్తారన్నది మోడీ వాదన. ఇది అసంబద్ధమైనది. హిందువుల సంపదను దోచుకుంటారని, మంగళసూత్రాలను గుంజుకుంటారని అంటారు. మోడీ చేస్తున్న ఇలాంటి ప్రసంగాలు దారుణంగా, ఆగ్రహం కలిగించేలా ఉన్నాయి. ఆయనలోని నిరాశానిస్పృహలను అవి ప్రతిబింబిస్తున్నాయి.

బీజేపీ ఓటమి కోసమే...

కొన్ని రాష్ట్రాలలో అవగాహన సాధ్యం కాదని మాకు ముందు నుండే తెలుసు. ఉదాహరణకు కేరళ. బీజేపీని మట్టికరిపించడానికి అక్కడ ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కృషి చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో కూడా అంతే. బీజేపీని ఓడించడమే లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య పోటీ సాయపడితే అది విజయవంతమవుతుంది. బెంగాల్‌లో ముక్కోణపు పోటీ జరిగితేనే బీజేపీని ఓడించగలం లేదా దానిని పరిమితం చేయగలం. ముక్కోణపు పోటీ జరగకుండా తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, వామపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరితే ప్రభుత్వ వ్యతిరేకతను పూర్తిగా బీజేపీ తన ఖాతాలో వేసుకుంటుంది. ఫలితంగా ఆ పార్టీ బాగా ప్రయోజనం పొందుతుంది. పంజాబ్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఆప్, కాంగ్రెస్ మధ్య అవగాహన కుదిరితే అకాలీదళ్ లబ్ధి పొందుతుంది. అంతిమంగా అది బీజేపీకి లాభిస్తుంది. ఇదంతా ఎందుకు జరుగుతోందంటే బీజేపీని ఓడించేందుకు లేదా దాని స్థానాలను తగ్గించేందుకే.



రాహుల్ ఆరోపణలు ఆరోగ్యకరం కావు



కేరళలో రాహుల్ గాంధీ సీపీఐ (ఎం) ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. అది ఫలితాన్ని ఇవ్వదు కూడా. గత శాసనసభ ఎన్నికలలో వారు ముఖ్యమంత్రిని 'ధోవతిలో మోడీ' అని అభివర్ణించారు. అయితే అది ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కేరళ ఎన్నికల చరిత్రలో తొలిసారిగా ఓ రాజకీయ కూటమి తిరిగి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడి నోటి నుండి అలాంటి వ్యాఖ్య రావడం దురదృష్టకరం. కేరళ ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటూ మోడీని కోరడం ఆయన పరిణితిలేమినే సూచిస్తోంది.

రాష్ట్ర స్థాయిలోనే సీట్ల సర్దుబాటు

ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు రాష్ట్ర స్థాయిలోనే సాధ్యపడుతుందని నేను చెబుతూనే ఉన్నాను. జాతీయ స్థాయిలో దీనిపై కసరత్తు ఏమీ జరగలేదు. మా భాగస్వామ్య పక్షాలకు నచ్చచెప్పేందుకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో అంతా పురోగతిలోనే ఉంది. సంతృప్తికరంగా సాగుతోంది. మహారాష్ట్ర, బీహార్, తమిళనాడులో కూటములు ఏర్పడ్డాయి. ఇతర రాష్ట్రాలలో ప్రధాన పార్టీలు అవగాహనకు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ అవగాహన కుదుర్చుకున్నాయి కదా. రాజస్థాన్‌లో మేము ఒకే ఒక స్థానంలో పోటీ చేస్తున్నాము. అది సానుకూల సంకేతం. లేకుంటే మేము నాలుగైదు స్థానాలలో పోటీ చేసే వారం. రాష్ట్ర స్థాయిలో ఆశించిన విధంగానే ఇండియా కూటమి పార్టీలు ముందుకు సాగుతున్నాయి.

మళ్లీ బలం పుంజుకుంటాం

గత 20 సంవత్సరాలుగా ఎన్నికల్లో సీపీఐ (ఎం) బలం తగ్గుతున్న మాట వాస్తవమే. గత ఎన్నికల్లో అది కనిష్ట స్థాయికి చేరింది. ఈ ఎన్నికల నుండి మళ్లీ పూర్వ వైభవం ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నాను. ఇక్కడి నుండే బలం పుంజుకోవడానికి మేము ప్రయత్నించాలి. మెరుగైన ఫలితాల కోసం ముందుకు సాగాలి.

మిత్రపక్షాలకు సముచిత స్థానాలు

కొన్ని రాష్ట్రాలలో మిత్రపక్షాలు ఎక్కువ సీట్లు కోరాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఉదారంగా వ్యవహరించింది. ఆర్జేడీ, డీఎంకే పార్టీలకు సముచితంగానే స్థానాలు దక్కాయి. మహారాష్ట్రలో అనేక పార్టీలు ఉండడం వల్ల కొంత క్లిష్టత ఏర్పడింది. కాంగ్రెస్ ప్రధాన పార్టీగా ఉన్న ఇతర రాష్ట్రాలలో భాగస్వామ్య పక్షాలకు సీట్ల కేటాయింపులో న్యాయమే జరిగింది. దీంతో పరిస్థితి మరింత మెరుగైంది.

నవతెలంగాణ

దుష్టుల క్రూరత్వం, అణచివేతకన్నా, ఉత్తముల మౌనమే విషాదకరం - మార్టిన్ లూథర్ కింగ్

చిత్తశుద్ధి లేని బ్లింకెన్ పర్యటన

సంపాదకీయం

హాలీవుడ్ సినిమాల్లో అనకొండ మాదిరి చైనాను మింగివేయాలన్నంత కసి ఉంది.మాయ కొండచిలవల గురించి ఇతరులకంటే సృష్టించిన తమకే నిజానిజాలేమిటో తెలుసు గనుక అమెరికన్లు వాస్తవాలను మింగలేక కక్కలేకుండా ఉన్నారు. బీజింగ్‌తో పూర్తి స్థాయి పోరుకు దిగితే కొన్ని అమెరికా కార్పొరేట్లకు కోపం, లేకపోతే మరికొన్నింటికి ఆగ్రహం.పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్రలో ఇలాంటి పరిస్థితి గతంలో లేదు. శ్వేతసౌధంలో గాడిద(డెమోక్రాట్లు)-ఏనుగు(రిపబ్లికన్లు) పార్టీ నేతలు ఎవరున్నా దారీ తెన్నూ తేల్చుకోలేని డోలాయమానంలో పడ్డారు. పర్యవసానాలను ఊహించలేక డోనాల్డ్ ట్రంప్ 2018లో చైనాతో ప్రారంభించిన వాణిజ్య పోరును గెలవలేక, గౌరవప్రదంగా ముగించలేక అమెరికా పాలకవర్గం సతమతమౌతున్నది. ఏం చేస్తారో చేసుకోండి అన్నట్లుగా చైనా తనపని తాను చేసుకుపోతున్నది. ఈ పూర్వరంగంలో శుక్రవారం వరకు జరిపే పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం నాడు చైనా గడ్డపై కాలుమోపాడు. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా తమ భవిష్యత్ గురించి చైనాలో ఉన్న అమెరికా కంపెనీలు ఆందోళన వెల్లడిస్తూ ఈ సందర్భంగా ఒక నివేదికను వెల్లడించాయి. చైనా మార్కెట్ ఆకర్షణ వారిని అక్కడే ఉండాలని కట్టిపడేస్తున్నది. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లుగా జో బైడెన్-డోనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్నారు.తమ కార్పొరేట్లకు రాయితీలు సాధించేందుకు ఒక వైపు ఒత్తిడి మరోవైపు తెగేదాకా లాగేందుకు సిద్ధం కాని స్థితిలో బ్లింకెన్ పర్యటన సాధించేదేమీ ఉండదనే విశ్లేషణలు ముందే వెలువడ్డాయి. కాపురం చేసే కళ కాళ్ల గోళ్లపుడే బయటపడుతుందన్న సామెత మాదిరి తమ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తప్ప చైనాతో వివాద పరిష్కారానికి సిద్ధంగా లేనట్లు బ్లింకెన్ పర్యటనకు ముందు అమెరికా చర్యలున్నాయి.చైనాతో అమీతుమీ తేల్చుకొనేందుకే ఉన్నాం అన్నట్లుగా కనిపించేందుకు రెండు ప్రధాన పార్టీలు చూస్తున్నాయని న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొన్నది. రెండు దేశాల మధ్య ఉక్రెయిన్ వివాదం, మధ్య ప్రాచ్య ఉద్రిక్తతలు, తైవాన్, దక్షిణ చైనా సముద్ర అంశాల మీద ఏకాభిప్రాయం లేదని ఎపి వార్తా సంస్థ విశ్లేషించింది. వీటిలో ఏ ఒక్కదాని మీద రెండుదేశాల మధ్య సయోధ్య కుదిరే అవకాశమే లేదు.



ఆంక్షలతో నిమిత్తం లేకుండా రష్యాతో సహా అన్ని దేశాలతో తాము సాధారణ ఆర్థిక, వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తామని, తమ హక్కుల్లో జోక్యం చేసుకోవద్దని పదే పదే స్పష్టం చేస్తున్నది. తమ మీద రుద్దిన వాణిజ్య, సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై ఆంక్షలను ఎత్తివేయాలని, దక్షిణ చైనా సముద్రం, తైవాన్ అంశంలో జోక్యం చేసుకోవద్దని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను పాటించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నది. వీటి మీద రాజీపడేందుకు అమెరికా పాలకవర్గం సిద్ధంగా ఉందా ?

అమెరికా తప్పుడు అంచనాలు, వైఖరితో వివాదాలు మరింతగా పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లుగా అమెరికా తీరు ఉంది.తాజాగా చైనా సముద్ర రవాణా,నౌకా నిర్మాణ సంబంధిత అంశాలపై దర్యాప్తు జర పాలని నిర్ణయించింది.రష్యాకు ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకొనేందుకుగాను ప్రపంచ ద్రవ్య వ్యవస్థ నుంచి కొన్ని చైనా బాంకులను దూరం చేయాలన్న సూచనలను కూడా వెల్లడించింది. రష్యా పారిశ్రామిక పునాది పునర్‌నిర్మాణానికి, మిలిటరీ ఉత్పత్తులకు అవసరమైన చిప్స్ మొదలు ఖండాంతర క్షిపణులకు కావాల్సిన ఇంజన్లను చైనా సరఫరా చేస్తున్నదని అమెరికా ఆరోపిస్తున్నది. దక్షిణ చైనా సముద్ర వివాదం పేరుతో జపాన్, ఆస్ట్రేలియాలను ఫిలిప్పీన్సుకు మద్దతుగా సమీకరించేందుకు పూనుకున్నది. మానవ హక్కులపై తప్పుడు ప్రచారం, తైవాన్‌కు ఆయుధ సరఫరా సరేసరి. ఈ అంశాలపై అమెరికాకు ఓటమే తప్ప విజయం కనుచూపు మేరలో కనిపించటం లేదు. స్వజనాన్ని, బయటివారినీ ఎంతకాలమో మభ్యపెట్టే అవకాశమూ కనిపించకపోవటంతో ఒత్తిడి, గారడీలకు పాల్పడుతున్నది.

చైనా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోనుందని అమెరికా, ఇతర పశ్చిమదేశాల మీడియా, ఆర్థికవేత్తలు చెప్పిన జోస్యం ఒక్కటీ నిజమయ్యే దాఖాలు లేవు. ఒకవైపు పతనం కానుందని చెబుతూనే తమకు ప్రధాన పోటీదారుగా ఉందని, చైనాను అదుపు చేయాలని అమెరికా అంటున్నది. కూలిపోయేదానితో జగడమెందుకు? ఒక వైపు తమను అణచివేయాలని చూస్తున్న అమెరికా మరోవైపు తన పాటలకు అనుగుణంగా నృత్యం చేయాలని కోరుకుంటున్నదని ఇదెలా సాధ్యమని చైనా ప్రశ్నిస్తున్నది.ఆంక్షలతో నిమిత్తం లేకుండా రష్యాతో సహా అన్ని దేశాలతో తాము సాధారణ ఆర్థిక, వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తామని, తమ హక్కుల్లో జోక్యం చేసుకోవద్దని పదే పదే స్పష్టం చేస్తున్నది. తమ మీద రుద్దిన వాణిజ్య, సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై ఆంక్షలను ఎత్తివేయాలని, దక్షిణ చైనా సముద్రం, తైవాన్ అంశంలో జోక్యం చేసుకోవద్దని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను పాటించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నది. వీటి మీద రాజీపడేందుకు అమెరికా పాలకవర్గం సిద్ధంగా

లౌకిక విలువల్ని కాపాడుకుందాం..

ప్రజాస్వామిక లౌకిక విలువల్ని ప్రేమించే మిత్రులారా..

భారతదేశాన్ని సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా నిర్మాణం చేయాలని పాలకులను రాజ్యాంగం ఆదేశించింది. ముఖ్యంగా రాజ్యాంగ పీఠిక ప్రకారం దేశ పౌరులందరికీ సమాన హోదా, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం దక్కాలి. స్వతంత్రంగా ఆలోచించడానికి, భావాలను ప్రకటించడానికి, విభిన్న విశ్వాసాలు కలిగి ఉండి తదనుగుణంగా నడుచుకోవడానికి స్వేచ్ఛ, సమానత్వం ఉండాలి. పౌరుల మధ్య పరస్పర గౌరవాభిమానాలకు హామీ ఇచ్చే సౌభ్రాతృత్వం ఉండాలి.మన సమాజంలో ఎన్ని అసమానతలు, వివక్షలు ఉన్నప్పటికీ అట్టడుగు ప్రజాజీవితంలో స్వేచ్ఛ, సహకారం, లౌకిక భావన ఉన్నాయి. ప్రజలు వ్యక్తిగత, సాముదాయక జీవితంలో కట్టుబాట్లకు, విశ్వాసాలకు లోబడి ఉన్నప్పటికీ ఇతరులతో ప్రజాస్వామికంగా వ్యవహరించే వారనడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ప్రజా జీవితంలో ఉన్న సమానత్వం, స్వేచ్ఛ, సహకారం, లౌకిక దృష్టి అనేవాటిని రాజ్యాంగం ఆధునిక ప్రజాస్వామిక విలువలుగా తనలో భాగం చేసుకుంది. వీటి ద్వారా ఈ లోకాన్ని మరింత మానవీయం చేయాలని, మంచిగా తయారు చేయాలని భారత ప్రజలు కలగన్నారు. అనేక సామాజిక ప్రక్రియల ద్వారా వీటిని నిజం చేసుకోడానికి రాజ్యాంగంలో మార్గనిర్దేశం చేసుకున్నారు.

దేశ ప్రజలు వందల ఏండ్లుగా స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక ప్రగతి కోసం చేసిన పోరాటాలు లేకుండా వీటిని మనం ఊహించలేం. రాచరిక భూస్వామ్య వ్యవస్థ నుంచి, వలస పాలన నుంచి విముక్తి పొందే క్రమంలో ఈ ఆదర్శాలు ముందుకు వచ్చాయి. అలాగే అంతర్జాతీయంగా జరిగిన వివిధ ప్రజాపోరాట అనుభవాల నుంచి, ఆచరణల నుంచి కూడా ఇవి క్రోడీకరించబడ్డాయి. మహత్తరమైన ప్రజాస్వామిక లౌకిక విలువలు రాజ్యాంగ



పీఠికలో భాగమయ్యాయి. మన సమాజాన్ని ఆధునికత వైపు నడిపించడానికి చారిత్రకంగా ఇవన్నీ అవసరమయ్యాయి.అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చిన 74 ఏండ్లలో దేశ సార్వభౌమాధికారం ఏమైంది? లౌకిక విలువలు ఎంతవరకు ప్రజల జీవితంలో భాగమయ్యాయి? మొత్తంగానే మన దేశం ప్రజాస్వామిక స్వభావం సంతరించుకున్నదా?సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆచరణలోకి వచ్చాయా? అసలు మన దేశం సామ్యవాదం వైపుగా పయనిస్తున్నదా? ఇలాంటి ప్రశ్నలు ఈనాడు మన ముందుకు వచ్చి నిలబడ్డాయి. ముఖ్యంగా రాజ్యాంగం ద్వారా ప్రజలకు లభించిన రాజకీయ సమానత్వం సామాజిక సమానత్వంగా పరివర్తన చెందడానికి ఒక అనివార్యమైన షరతుగా ఉండాల్సిన లౌకికవాద స్ఫూర్తి క్రమంగా రాజ్య విధానాలలో లుప్తమైపోయింది.

తత్ఫలితంగా ప్రజల లౌకిక జీవితాచరణ తీవ్రంగా దెబ్బతినిపోయి, యావత్ సమాజమే మెజారిటీ మతాచారాల, విశ్వాసాల, కట్టుబాట్లలోకి దిగజారిపోతున్నది. మైనారిటీ మత సమూహాల ప్రజలు తీవ్రమైన అభద్రతకు గురవుతున్నారు. కులాధిపత్య పితృస్వామ్య విలువలతో కూడిన వర్ణధర్మాన్ని కాపాడే మనుస్మృతి ముందుకు వచ్చింది. ఫలితంగా వర్గ, వర్ణ, లింగ అసమానతల వ్యవస్థకు తగినట్లుగా ప్రజల మానసికత తయారవుతున్నది. ప్రజల్లో సహనం, సహజీవనం స్థానంలో విద్వేష సంస్కృతిని ప్రేరేపించి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. ఇందుకు విదేశీ పెట్టుబడులు, కార్పొరేట్ అభివృద్ధి, వాటి భావజాలం సైతం తోడయ్యాయి. మతతత్వంతో ప్రజల సామాజిక జీవితాన్ని, కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానాలతో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తూ ప్రజల్లోని లౌకిక, సమానత్వ పునాదుల్ని దెబ్బతీస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మనిషి సృష్టించిన మతమే మనిషిని శాసించే నిరంకుశ శక్తిగా రూపాంతరం చెందుతున్నది. భారత రాజ్యాంగం ఏ విలువల మీద, ఆదర్శాల మీద రూపొందిందో వాటికి తీవ్రమైన విఘాతం కలుగుతోందని దేశ ప్రజలు ఆందోళన పడుతున్నారు. చట్టబద్ధ పాలన, రాజ్యాంగ మార్గదర్శకత్వం లోపిస్తే దేశం ఎట్లా ఉంటుందో మన అనుభవంలోకి వచ్చింది. కాబట్టి రాజ్యాంగం ప్రకటించిన లక్ష్యాల వైపు నుంచి ఈ స్థితిని అంచనా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటిలో 'లౌకిక విలువలు' కీలకమైన అంశంగా ఇప్పుడు మన ముందున్నది.

ఇటువంటి పరిస్థితుల్లో సాహిత్యకారులుగా మన కర్తవ్యం ఏమిటి? ప్రయివేటు వ్యక్తిగత జీవితానికి పరిమితం కావాల్సిన మతానికి సామాజిక జీవితంలో చోటులేదని చెప్పాలి. రాజకీయ ప్రయోజనాలకు మతాన్ని సాధనం చేసుకోవడం ప్రమాదకరమని చెప్పాలి. ఈరోజు మన కండ్లముందే లౌకిక, ప్రజాస్వామిక విలువలను ధ్వంసం చేస్తున్న ఫాసిస్టు క్రమాలను మానవ జీవితంలో దర్శించి సాహిత్యంగా మలచాల్సి ఉంది. వర్తమాన సామాజిక అవసరాలకు తగినట్లుగా లౌకిక విలువలకు ఉండే భిన్న పార్శ్వాలను సూక్ష్మస్థాయిలో అర్థం చేసుకుంటూ సాహిత్య వస్తువుగా ఎంచుకోవాలి. గత కాలపు సాహిత్యాన్ని సైతం మౌలిక లౌకిక దృష్టితో కొత్తగా అధ్యయనం చేయాలి. ఇందుకు కావాల్సిన జ్ఞాన చైతన్యాల వినిమయం కోసం సమూహ-సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ 2024 ఏప్రిల్ 28న 'లౌకిక విలువలు-సాహిత్యం' అనే అంశంపై వరంగల్లు నగరంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నది. ప్రజాస్వామికవాదులైన తెలంగాణ రచయితలందరూ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని లౌకిక విలువల పరిరక్షణను సాహిత్య ఉద్యమంలో భాగంగా విస్తరింప చేయాలని కోరుతున్నాం.

- సమూహ-సెక్యులర్ రైటర్స్ ఫోరమ్

చల్లకొచ్చి ముంతదాచుడెందుకు?




ఆర్ సుధాభాస్కర్

దేశంలో పెచ్చరిల్లిన మతోన్మాద రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఏప్రిల్ 22న రాజస్థాన్‌లో ప్రారంభించి దేశమంతా స్వయానా ప్రధానే వెదజల్లుతున్న ప్రసంగాల తీరు చూసి ప్రపంచమే విస్తుపోతోంది. మోడీ కక్కుతున్న విషం మైనారిటీలనే కాదు, మెజారిటీ మతస్తుల్లోనూ భయాందోళనలు కల్పిస్తోంది. ఈ ఉన్మాదం దేశాన్ని ఏ స్థాయికి చేరుస్తుందోనని సామాన్య పౌరులు సైతం ఆందోళనపడుతున్నారు. కష్టజీవుల వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే సాధనంగా, ఆ విధంగా శతసహస్ర కోటీశ్వరుల బొక్కసాలు నింపే మార్గంగా దీన్ని పరిగణిస్తున్నారు.

విషయం ఇది కాగా, గత డిసెంబరు వరకు 'హిజ్ మాస్టర్స్ వాయిస్'గా ఒక వెలుగు వెలిగిన 'రాజమానస పుత్రిక'కు అసలీ ధ్యాసే ఉన్నట్టు కనపడదు. అధినేత ఆయన లెఫ్టినెంట్లు మౌఖికంగా వాడే భాషకి, ఈ పత్రికలో రాసే మాటలకీ పొంతనుండదు. అంటే, 'సామ్రాట్టు'కి రైటింగ్‌లో దొరకరన్నమాట. అవసరమైనపుడు 'బారాఖూన్ మాఫ్' చేయమని అభ్యర్థించుకునేందుకేనా ఆ విన్యాసం? ఇక 'పతనా'ల గురించి, 'స్వాభిమానం' గురించి సీపీఐ(ఎం)ను దెప్పిపొడిచిన వ్యక్తి కంటే 'వివేక భ్రష్ట సంపాతముల్'కు సూట్‌కాగల వ్యక్తులు అరుదు.

'టంకశాల' వారి వంటి పెద్దలు ఊరకరాస్తారా వ్యాసాలు? ఆ వ్యాస లక్ష్యం సీపీఐ(ఎం)కు, కాంగ్రెస్‌కు మధ్య మంటపెట్టడం. కాంగ్రెస్‌ని విమర్శిస్తున్నట్టు కనపడుతూ 'మీ పార్టీ విజయన్‌ని తిడితే మీరెందుకు మాట్లాడరని సీపీఐ(ఎం)ను దెప్పిపొడవడం! రాజకీయాలు వదిలేసిన కాంగ్రెస్ స్థాయికి సీపీఐ(ఎం) ఎందుకు దిగజారదని అశోక్‌గారి చొప్పదంటు ప్రశ్న అనుకుంటా! పైగా కేరళకుపోయి రేవంత్‌రెడ్డి, ఆయన అధినేత రాహుల్‌గాంధీ కేరళ ముఖ్యమంత్రిని 'దోషి'గా నిర్ధారించివస్తే తమ్మినేని వీరభద్రం, భట్టి విక్రమార్కతో సయ్యాటలాడారనేది అశోక్‌గారి విమర్శ. నవతెలంగాణలో వీరభద్రం మాట్లాడిన వాక్యం ఒకటే కనపడటం కూడా అశోక్‌గారి ఆశ్చర్యానికి మరో కారణం. అది విలేకరుల ముందు అన్న విషయం. అడగదల్చుకున్న దాన్ని మొహమ్మీదే అడిగే అలవాటున్న నలుగురు సీపీఐ(ఎం) నేతలు లోపల మాట్లాడినదాన్ని బయట విలేకరులతో చెప్పిన మాటలతో పోల్చి ఊహాగానాలు చేయడం ఎంతటి జర్నలిస్టులకైనా తగదు.

సీపీఐ(ఎం) రాజకీయ విధానం తప్పనుకుంటే దాన్ని సూటిగా విమర్శించవచ్చు. ఆ పని కొందరు చేస్తున్నారు కూడా. దాన్నెవరైనా అర్థం చేసుకుంటారు. కాని స్పష్టంగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్న దాన్ని టంకశాల వారు చూడలేదో, చూసినా తన విమర్శనా పత్రానికి సూట్ కాదనుకున్నారో తెలీదుగాని నవతెలంగాణలో వచ్చిన కింది విషయాలను ఐచ్ఛికంగా పరిగణనలోకి తీసుకోలేదు.



అదేరోజు కాప్రాలో మాట్లాడిన రాఘవులు టంకశాల వారన్నట్టు 'మరి కొన్ని వ్యాఖ్యలు' చేయటం కాదు నవతెలంగాణ వార్త చదివితే ఏ కాంగ్రెస్ నాయకుడికైనా నషాళానికి ఎక్కేపదాలు వాడారు. అదే రోజు అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కేరళలోనే మాట్లాడుతూ అసలు 'రాహుల్‌కు విజ్ఞత ఉందా?' అని ప్రశ్నించారు. దాదాపు పది లైన్లు నవతెలంగాణ ప్రచురించింది. రాహులయినా, రేవంతయినా సీపీఐ(ఎం)కు చుట్టాలు కాదు. సీపీఐ(ఎం) నడిచేది రాజకీయాలను బట్టి. రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి సస్పెండ్ చేస్తే మొట్టమొదట దాన్ని ఖండించింది విజయన్ మాత్రమే.

'టంకశాల' వారి వంటి పెద్దలు ఊరకరాస్తారా వ్యాసాలు? ఆ వ్యాస లక్ష్యం సీపీఐ(ఎం)కు, కాంగ్రెస్‌కు మధ్య మంటపెట్టడం. కాంగ్రెస్‌ని విమర్శిస్తున్నట్టు కనపడుతూ 'మీ పార్టీ విజయన్‌ని తిడితే మీరెందుకు మాట్లాడరని సీపీఐ(ఎం)ను దెప్పిపొడవడం! రాజకీయాలు వదిలేసిన కాంగ్రెస్ స్థాయికి సీపీఐ(ఎం) ఎందుకు దిగజారదని అశోక్‌గారి చొప్పదంటు ప్రశ్న అనుకుంటా! పైగా కేరళకుపోయి రేవంత్‌రెడ్డి, ఆయన అధినేత రాహుల్‌గాంధీ కేరళ ముఖ్యమంత్రిని 'దోషి'గా నిర్ధారించివస్తే తమ్మినేని వీరభద్రం, భట్టి విక్రమార్కతో సయ్యాటలాడారనేది అశోక్‌గారి విమర్శ. నవతెలంగాణలో వీరభద్రం మాట్లాడిన వాక్యం ఒకటే కనపడటం కూడా అశోక్‌గారి ఆశ్చర్యానికి మరో కారణం. అది విలేకరుల ముందు అన్న విషయం. అడగదల్చుకున్న దాన్ని మొహమ్మీదే అడిగే అలవాటున్న నలుగురు సీపీఐ(ఎం) నేతలు లోపల మాట్లాడినదాన్ని బయట విలేకరులతో చెప్పిన మాటలతో పోల్చి ఊహాగానాలు చేయడం ఎంతటి జర్నలిస్టులకైనా తగదు.

తెలంగాణలో మతతత్వ ప్రమాదం ఏ స్థాయిలో ఉందో అశోక్‌కి అర్థం కాదనో, కాలేదనో అనుకోలేం. బీఆర్ఎస్ నాయకులు పక్కచూపులు చూడడమేకాదు. బీజేపీ, కాంగ్రెస్సుల్లోకి సర్దుకుంటున్నారు. వారి అనుయాయులూ గోడదూకేస్తున్నారు. ఈ దశలో బీఆర్ఎస్ పక్కనుండాల్సిన కమ్యూనిస్టులు కాంగ్రెస్ పక్షం వహించడమేంటి? అనేది అశోక్ ప్రధాన అంశం. చల్లకోసం వచ్చి ముంత దాచుకుంటే ఏం ఉపయోగం? అసలీ మతోన్మాద ప్రమాదంగాని, దాని సీరియస్‌నెస్‌గాని ఏ ఎండకాగొడుగు పట్టే బీఆర్ఎస్‌కు అర్థం కాలేదంటే అర్థం చేసుకోవచ్చు. టంకశాల అశోక్ వంటి సీజన్డ్ కాలమిస్ట్‌లకు తెలియాలికదా!?

కేరళలో కాంగ్రెస్ చేస్తున్న కక్కుర్తి రాజకీయాలు తప్పిస్తే, బీజేపీని నిరోధించేందుకు సీరియస్ ప్రయత్నం చేస్తున్న ఇండియా కూటమిలో కాకుండా, అసలుంటుందో లేదో తెలియని కేసీఆర్ ఊహాలోకాల్లోని 'హాచ్ పాచ్' కూటమిలో వామపక్షాలు భాగస్వాములయ్యుండాలనేది ఈ మేటి కాలమిస్ట్ ఆలోచన కాబోలు!

అశోక్ వ్యాసంలో మరో కీలకాంశం ఇండియా కూటమిలో ఐక్యత లేదట! ఉమ్మడి పత్రం ప్రకటించలేదట! నాయకుడెవరో తేల్చుకోలేదట! శక్తివంతులైన అనేక ప్రాంతీయ పార్టీలతో కూడిన వేదికకు విధానాలు కీలకమవుతాయి. అనేకసార్లు సీపీఐ(ఎం) నేతలు ప్రకటించినట్టు ముందీ మహమ్మారి'ని దింపేస్తే 1977లాగా, 1996లాగా, 2004లాగా కూటములు, దానికి అందరికీ ఆమోదయోగ్యమైన నాయకులు సమకూరడం పెద్ద కష్టమేమీకాదు. అనేక మంది బీఆర్ఎస్ నేతల ఉపన్యాసాల్లో బీజేపీని ఓడించాలనే మాట సెర్చ్‌లైట్ వేసి వెతికినా కనపడదు. బహుశా ఆ కోవకే అశోక్ వ్యాసం చెందుతుందేమో.

అశోక్ సౌకర్యవంతంగా కొన్ని విషయాలను వదిలేశారు. లేదా తిరగేసి చెప్పారు. కేరళ మోడల్ ఒక 'నానుడి' కాదు అది ఒక నిజం. అది తెలంగాణ మోడల్‌లో, గుజరాత్ మోడల్‌లో కాదు. ప్రజల ఆశల నుండి ఆవిర్భవించిన ప్రజాపాలన మోడల్. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆర్థికంగా కేరళ గొంతు నులిమేస్తున్నది. అయినా అక్కడ ఇళ్ళు లేనివారికి ఇళ్ళు కట్టించి ఇచ్చింది ఆ ప్రభుత్వం. వాటిని పార్టీల వారీగా పంచుకోలేదు మన డబుల్ బెడ్‌రూం ఇళ్ళలా. గ్రామ సభల్లో నిర్ణయించిన వారికే ఇల్లు. ఫలానా వ్యక్తికి అని సర్పంచ్ ప్రతిపాదిస్తే ఆయనకు లేదా ఆమెకు ఇల్లు ఇప్పటికే ఉందని చెప్పి ఎవరైనా రుజువు చేస్తే ఆ వ్యక్తికి ఇల్లురాదు. ఈ పద్ధతి ఇతర బూర్జువా పార్టీలకు అసాధ్యమైన విషయం. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో సగం పంచాయతీలు, లోకల్ బాడీల ద్వారా ఖర్చు చేస్తారక్కడ. యావత్ భారతదేశంలో 41, 42 రాజ్యాంగ సవరణలను అమలుచేసిన రాష్ట్రం అది.

బీఆర్ఎస్ వైఖరి బీజేపీకి ధైర్యం తెస్తోందనే విషయం అశోక్ గమనించారా? బీఆర్ఎస్ ఓట్లు చెదిరి ఎటుపోతున్నాయి? కాపాడుకునే ప్రయత్నం చేయట్లేదెందుకు? అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా బీజేపీ కంటే కాంగ్రెస్‌పైనే దాడెందుకు ఎక్కుపెట్టారు? బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెసే ఎందుకు ప్రమాదకరంగా కనిపిస్తోంది? కవిత అరెస్టుపై కేసీఆర్ ఎదుకు స్పందించలేదు? ఈ విషయం అశోక్ పరిగణనలోకి తీసుకున్నారా? నమస్తే తెలంగాణలో టంకశాల అశోక్ రాసిన వ్యాసం లక్ష్యం బీజేపీని ఓడించడమా? కాంగ్రెస్ చేతగానితనాన్ని ప్రశ్నించడమా? సీపీఐ(ఎం)ను నిందించడమా? ఆయన ఏమి కోరుకున్నారు? బీజేపీని ఓడించడానికి కాలకూటవిషమైనా మింగడానికి సిద్ధంగా ఉండాలని ఆయనకి తెలియదనుకోలేం. నాజీలపై యుద్ధంలో అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లతో జట్టుకట్టినందుకు.. సోవియట్ అధ్యక్షుడు స్టాలిన్‌పై వచ్చిన విమర్శలకు సమాధానంగా "తన మాతృదేశ రక్షణకు తాను దెయ్యంతోనైనా సంధి చేసుకుంటా"నన్న విషయం మనగమనంలో ఉండాలి.

బీఆర్ఎస్ వైఖరి బీజేపీకి ధైర్యం తెస్తోందనే విషయం అశోక్ గమనించారా? బీఆర్ఎస్ ఓట్లు చెదిరి ఎటుపోతున్నాయి? కాపాడుకునే ప్రయత్నం చేయట్లేదెందుకు? అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా బీజేపీ కంటే కాంగ్రెస్‌పైనే దాడెందుకు ఎక్కుపెట్టారు? బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెసే ఎందుకు ప్రమాదకరంగా కనిపిస్తోంది? కవిత అరెస్టుపై కేసీఆర్ ఎదుకు స్పందించలేదు? ఈ విషయం అశోక్ పరిగణనలోకి తీసుకున్నారా? నమస్తే తెలంగాణలో టంకశాల అశోక్ రాసిన వ్యాసం లక్ష్యం బీజేపీని ఓడించడమా? కాంగ్రెస్ చేతగానితనాన్ని ప్రశ్నించడమా? సీపీఐ(ఎం)ను నిందించడమా? ఆయన ఏమి కోరుకున్నారు? బీజేపీని ఓడించడానికి కాలకూటవిషమైనా మింగడానికి సిద్ధంగా ఉండాలని ఆయనకి తెలియదనుకోలేం. నాజీలపై యుద్ధంలో అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లతో జట్టుకట్టినందుకు.. సోవియట్ అధ్యక్షుడు స్టాలిన్‌పై వచ్చిన విమర్శలకు సమాధానంగా "తన మాతృదేశ రక్షణకు తాను దెయ్యంతోనైనా సంధి చేసుకుంటా"నన్న విషయం మనగమనంలో ఉండాలి.

తెలంగాణలో మతతత్వ ప్రమాదం ఏ స్థాయిలో ఉందో అశోక్‌కి అర్థం కాదనో, కాలేదనో అనుకోలేం. బీఆర్ఎస్ నాయకులు పక్కచూపులు చూడడమేకాదు. బీజేపీ, కాంగ్రెస్సుల్లోకి సర్దుకుంటున్నారు. వారి అనుయాయులూ గోడదూకేస్తున్నారు. ఈ దశలో బీఆర్ఎస్ పక్కనుండాల్సిన కమ్యూనిస్టులు కాంగ్రెస్ పక్షం వహించడమేంటి? అనేది అశోక్ ప్రధాన అంశం. చల్లకోసం వచ్చి ముంత దాచుకుంటే ఏం ఉపయోగం? అసలీ మతోన్మాద ప్రమాదంగాని, దాని సీరియస్‌నెస్‌గాని ఏ ఎండకాగొడుగు పట్టే బీఆర్ఎస్‌కు అర్థం కాలేదంటే అర్థం చేసుకోవచ్చు. టంకశాల అశోక్ వంటి సీజన్డ్ కాలమిస్ట్‌లకు తెలియాలికదా!?

బీజేపీ మరోసారి అధికారంలోకొస్తే దేశ రాజ్యాంగానికి, సమగ్రతకు, సమైక్యతకు పెనుప్రమాదం పొంచి ఉందనేది ఒక్క సీపీఐ(ఎం) అభిప్రాయమేకాదు. అనేకమంది జ్యూరిస్టులు, సైంటిస్టులు, ఆర్టిస్టులవంటి మేధావులేకాదు, చివరికి మతాచార్యులు సైతం ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మతోన్మాద ప్రమాదాన్ని సాకల్యంగా ఆకళింపు చేసుకున్నవారు కమ్యూనిస్టులే! వారిని దారి తప్పించే ప్రయత్నాలు చెల్లుబాటుకావు.

సీపీఐ(ఎం) తాను నిర్ణయించుకున్న పంథాలో నడుస్తుంది. అది బీఆర్ఎస్‌కో, బీజేపీకో ఉపయోగపడేందుకు కాదు. ఆ రాజకీయ విధానమే సరైంది కాదని భావించినవారు దాన్ని విమర్శించవచ్చు. సరిచేసుకొమ్మని చెప్పవచ్చు. కాని అశోక్ కాంగ్రెస్‌ను ఏమని విమర్శించారో, ఎందుకు విమర్శించారో ఆ పనినే సీపీఐ(ఎం)ను చేయమని అడగడం ఏం న్యాయం?

మతం, మంగళసూత్రం...ఓ చౌకీదార్!



భరత్ చౌహాన్
9030666999

పార్లమెంట్ తొలి దశ ఎన్నికల్లో జరిగిన ఓటింగ్ విధాన సరళి మోడీని భయపెట్టిందా? అందుకేనా మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసింది.2006 నాటి మన్మోహన్‌సింగ్ మాటలను వక్రీకరిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నది. వికాస్ పురుష్, ఆత్మనిర్భర భారత్ అనే నినాదాలు మర్చిపోయి మతం, మంగళ సూత్రాలు చుట్టూ రాజకీయాలు చేస్తున్నది అందుకేనా? రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ దేశంలో ఎవరి దగ్గర ఎంత ఆదాయం బంగారం ఉందో లెక్కించి ఆ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హిందూ మహిళా మంగళసూత్రాలను లాక్కొని, ఎక్కువ మంది పిల్లలు న్న కుటుంబాలకు ఇస్తుందని తమ మేనిఫేస్టోలో పేర్కొందని తీవ్రమైన మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు ప్రధాని.సామాజిక శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అందుబా టులో ఉన్న సహజ వనరులపై రాజ్యానికి నియంత్రణ ఉండాలి. సమాజంలో వాటిని అందరికీ సమానంగా పంచాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో ఆర్టికల్ 30(బి)స్పష్టం చేస్తున్నది.అంతే కాకుండా ఉత్పత్తి పరికరాలు, సంపద కేవలం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా ఆర్థిక విధాన రూపకల్పన చేయాలని ఆర్టికల్ 39(సి) తెలుపు తున్నది. అదే కదా కాంగ్రెస్ పార్టీ కూడా తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. దానిని వక్రీకరిస్తూ కాంగ్రెస్ పార్టీ హిందూ మహిళల మంగళ సూత్రాలను ముస్లిం మహిళలకు పంచాలనుకుంటుంది అనే అర్థం వచ్చే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు మోడీ.

ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ (ఎంసిసి) అమలో ఉన్నపుడు ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే 1951 పీపుల్స్ రిప్రజేంటేషన్ యాక్ట్ ప్రకారం నేరమని చట్టం చెపుతున్నది. అయినా కూడా మోడీ మత విద్వేషాపు వ్యాఖ్యలపై చట్టం చుట్టమై చోద్యం చూస్తున్నది. కనీసం వివరణ కోరే సాహసం కూడా చేయలేకపోతున్నది ఎలక్షన్ కమిషన్! దేశంలో 22 కోట్ల మంది పేదలు తీవ్ర దారిద్రంలో బతుకుతున్నారు. వారికి రోజుకు సగటున 375 రూపాయల కంటే తక్కువ ఉపాధి పొందుతున్నారు. నిజానికి భారత దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలు తగ్గించాలంటే ఈ దేశంలో ఉన్న అదానీ, అంబానీల లాంటి వారి సంపదను పంచితే చాలుకదా! దేశంలో తరతరాలుగా ఉన్న కటిక పేదరికం దారిద్ర్యం అనేది అంతరించి పోతుంది. అప్పుడు ఎవరు ఎవరి మంగళ సూత్రాలు, బంగారం లాక్కొని పంచాల్సిన అవసరం ఉండదు! చౌకీదార్ ఇంత చౌకబారు మాటలు మాట్లాడం వెనుక ఓటమి భయం స్పష్టంగా అర్థమవుతున్నది. ఉత్తర భారత దేశంలో ముఖ్యంగా తన సొంత రాష్ట్రం గుజరాత్ నుంచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నాడు మోడీ. పాటిదార్ కమ్యూనిటీకి చెందిన నేత కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల గుజరాత్‌లోని రాజ్‌కోట్ నుంచి పోటీ చేస్తున్నారు అందులో భాగంగా వాల్మీకి కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ వాల్మీకులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారని, బ్రిటిషర్లు ఎన్ని విధాలుగా హింసించినా లొంగకుండా ధైర్యంగా పోరాటం చేశారని, రాజపుత్రులు మాత్రం లొంగిపోయారని, భయపడి వారితో వైవాహిక సంబంధాలు పెట్టుకున్నారని ప్రసంగించారు ఈ మాటల వల్ల రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో రాజపుత్రులు, క్షత్రియులు బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. ఆ తర్వాత అభ్యర్థి రూపాలా నష్టాన్ని గుర్తించివెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పినప్పటికీ రాజపుత్రులు శాంతించడం లేదు. పురుషోత్తం రూపాలను పోటీ నుంచి తప్పించాలని పట్టుపడుతున్నారు. ఆయన్ను ఒకవేళ తప్పిస్తే దాదాపు పదిహేను శాతం ఉన్న పాటిదర్ కమ్యూనిటీ ఓట్లను కొల్పోయి తీవ్రంగా నష్టపోతామని, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో బీజేపీ తర్జన భర్జన పడుతున్నది.

అంతే కాకుండా హర్యానా, ఉత్తరఖాండ్ లాంటి రాష్ట్రాల్లో సైన్యంలో చేరి ఉపాధి పొందుతున్న వారి సంఖ్య ఎక్కువ. అగ్నిపథ్ స్కీమ్ వల్ల కొత్తగా చేరాలనుకునే వారిలో తీవ్ర ఆందోళన, భయం ఉంది. అగ్నిపథ్‌కు వ్యతిరేకిస్తూ వారు బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేసే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇవన్నీ గ్రహించి బీజేపీ అధినాయకత్వం మోడీ ఉత్తర భారత దేశంలో కొల్పోయే ఓట్లను, సీట్లను దక్షిణ భారత



శ్రావణమాసంలో విపక్ష నాయకులు మటన్ తింటున్నారని వారి బుద్ధి మొఘల్స్ బుద్ధని కూడా కామెంట్స్ చేయడం మోడీకే చెల్లుతుంది. ఎవరు ఏం తినాలి, ఏ బట్టలు వేసుకోవాలి, ఎవరిని పెండ్లి చేసుకోవాలి, ఎవరితో కలిసి జీవించాలి అనే వ్యక్తిగత విషయాల్లో వేలు పెట్టడం శోచనీయం. భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, అనేక రకాల ఆచారాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు పాటించే సువిశాల భారత దేశంలో అందరు ఒకే రకమైన పద్ధతులు పాటించాలనుకోవడం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో ఎలా సాధ్యం? అలా బలవంతం చేయడమనేది నియంతృత్వ పాలనకు నిదర్శనమే అవుతుంది.

దేశంలో పూడ్చుకోవాలని కచ్చతీవు లాంటి ఎప్పుడో ముగిసి పోయిన వివాదాస్పద అంశాలను రాజకీయంగా రగిలించి ఓట్లు దండుకోవాలని ఆశిస్తున్నాడు. కానీ ఓటర్లు ఆ వైపుగా ఆకర్షితులు కాలేదని గ్రహించిన మోడీ వెంటనే తన అమ్ముల పొదిలో ఎప్పుడూ రెడీగా ఉండే అస్త్రాలైన హిందూత్వ బాణాలను బయటకి తీశాడు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న సమయంలోనే 2002-గోద్రా అల్లర్లలో ముస్లింల రక్తపాతంతో ఆ నేల తడిసిముద్దయింది. ఇందులో ప్రధానంగా విద్వేషాలు రెచ్చగొట్టి సంఘ్ కార్యకర్తలను ముస్లింల మీదకు ఎగదోసింది మోడీనేని అందరికీ తెలుసు. అలాంటి రక్తపాతాలు, విద్వేషాలు జరిగితేనే ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చనేది మోడీ అంతంగంలో ఉన్నదే. దేశంలో ఉన్న ముఖ్యమైన సమస్యలైన నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు వంటి వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చి మంగళ సూత్రాలు లాక్కోనీ మైనార్టీలకు పంచాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని చవకబారు ఆరోపణలు చేస్తున్నాడు.

శ్రావణమాసంలో విపక్ష నాయకులు మటన్ తింటున్నారని వారి బుద్ధి మొఘల్స్ బుద్ధని కూడా కామెంట్స్ చేయడం మోడీకే చెల్లుతుంది. ఎవరు ఏం తినాలి, ఏ బట్టలు వేసుకోవాలి, ఎవరిని పెండ్లి చేసుకోవాలి, ఎవరితో కలిసి జీవించాలి అనే వ్యక్తిగత విషయాల్లో వేలు పెట్టడం శోచనీయం. భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, అనేక రకాల ఆచారాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు పాటించే సువిశాల భారత దేశంలో అందరు ఒకే రకమైన పద్ధతులు పాటించాలనుకోవడం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో ఎలాసాధ్యం? అలా బలవంతం చేయడమనేది నియంతృత్వ పాలనకు నిదర్శనమే అవుతుంది. అంతేకాదు మోడీ కాంగ్రెస్ మేనిఫెస్టోని ముస్లింలీగ్ తో పోల్చారు. దేశ విభజన చేసే ఆలోచనలు కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉందనడం దారుణం. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికితెచ్చి దేశంలో ఉన్న ఒక్కొకరికి రూ.15 లక్షల నుంచి 20 లక్షలు ఉచితంగా ఇస్తానని, దేశానికి ఓ చౌకీదార్‌గా పని చేస్తానని ప్రచారం చేసుకున్న మోడీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా దేశ ప్రజలకు పంచిది లేదు. చౌకీదార్ చోరీదారులకు సహాయం చేశాడే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు. అదే విధంగా రామమందిరం, హిందుత్వ అనేది బీజేపీ ఎన్నికల నినాదం కాదని మోడీ పేర్కొన్నారు. కానీ ఇప్పుడు ఏ ఎన్నికలు చూసినా హిందూ, ముస్లిం, మందిర్, మాంసం ఇవే ప్రధాన అజెండాగా తిప్పుతున్నారు.

హిందూ మహిళల మంగళ సూత్రాలు, బంగారం డబ్బులు మైనార్టీలకు పంచి పెట్టాలని 2006లోనే మన్మోహన్ సింగ్ చెప్పాడని చెబుతున్న మోడీ అలాగైతే 2006 నుంచి 2014 వరకు ఎంత మంది మంగళ సూత్రాలు, డబ్బులు లాక్కొని పంచి పెట్టారో చెప్పాల్సింది కదా. 2006లో ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై ఏర్పాటు చేసిన జాతీయ అభివృద్ధి మండలి 52వ సమావేశంలో మైనారిటీలు, ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలు, చిన్నారులందరినీ ఉద్దేశించి తను అన్నట్లుగా అప్పుడే వివరణ కూడా ఇచ్చారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. ఎన్నికల్లో లబ్ధికోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తూ మెజార్టీలకు మైనార్టీల వల్ల ప్రమాదం ఉంటుదని, ఒకరి వల్ల ఇంకొకరికి సమస్యలు వస్తాయని అభద్రత భావం కల్పించడం సరైన పద్ధతి కాదు. దేశ ప్రజలల్లో ఒకరిమీద ఒకరికి నమ్మకం, విశ్వాసం ఉండే విధంగా, సోదరభావం పెంపొందే విధంగా ప్రధాని రాజకీయ ఉపన్యాసాలు ఉండాలి గానీ, ఇలా మత, విద్వేషాలు రెచ్చగొట్టడాన్ని మాత్రం భారత ప్రజలు క్షమించరు.

వేతన స్కేళ్లను స్థిరీకరించాలి

- తెలంగాణ నర్సెస్ అసోసియేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర నర్సింగ్ ఆఫీసర్ల వేతన స్కేళ్లను స్థిరీకరించాలని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షురాలు జయమ్మ, ప్రధాన కార్యదర్శి మరియమ్మ, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రుఢావత్ తదితరులు శుక్రవారం హైదరాబాద్‌లో పీఆర్సీ ఛైర్మెన్ శివశంకర్‌ను కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో నర్సింగ్ ఆఫీసర్లు ప్రధానంగా వైద్యారోగ్యశాఖతో పాటు కార్మిక, సంక్షేమశాఖ (గురుకులాలు) తదితర శాఖల్లో వివిధ హెూదాలు, క్యాడర్లలో పని చేస్తున్నారని తెలిపారు. నిత్యావసర ధరలు, ఇంటి అద్దెలు పెరిగాయనీ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అలవెన్సులు పెంచేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి కొండాకు ఈసీ అక్షింతలు

- కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలపై ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా మాట్లారంటూ ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఈ నెల ఒకటిన వరంగల్‌లో మంత్రి చేసిన వ్యాఖ్యలను ఈసీ తప్పు పట్టింది. ఎన్నికల సమయంలో బహిరంగంగా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కమిషన్ హెచ్చరించింది. తమకు బీఆర్ఎస్ నేతల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి నుంచి సమాచారం తెప్పించుకుని పరిశీలించినట్టు పేర్కొంది. ఆరోపణలు చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది. స్టార్ క్యాంపెయినర్, మంత్రిగా ఉన్న సురేఖ మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది.

భారత్ బయోటెక్‌ను సందర్శించిన ఉపరాష్ట్రపతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒక రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాష్ట్రానికి విచ్చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలోని భారత్ బయోటెక్ క్యాంపస్‌ను సందర్శించారు. అందులో తయారయ్యే వ్యాక్సిన్లు, ఇతర ఔషధాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. అంతకు ముందు ఉపరాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ సీపీ.రాధాకృష్ణన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్వాగతం పలికారు. సాయంత్రం రాజ్‌భవన్‌లో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఓ వివాహానికి హాజరయ్యారు. అనంతరం టీటీడీ సంస్కృత విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు తిరుమలకు బయలుదేరి వెళ్లారు.



ఆహారోత్పత్తుల పేరుతో
తప్పుడు ఔషధాల తయారీ

- డీసీఏ దాడుల్లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆహారోత్పత్తుల పేరుతో తప్పుడు ఔషధాలను తయారు చేసి అమ్ముతున్న తయారీ దారులపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు దాడులు నిర్వహించారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలోని ఎమినెంట్ రెమిడీస్, కెన్ క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లో చట్టవిరుద్ధంగా వీటిని తయారు చేస్తున్నట్టు గుర్తించారు. వీరిపై కేసులు నమోదు చేసి విచారిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అదే విధంగా మూత్రపిండాల్లో రాళ్లను కరిగించే ఔషధమంటూ తప్పు దారి పట్టిస్తూ అమ్ముతున్న పథార్ చటడీ (స్టోన్ క్రాకర్) ఆయుర్వేద ఔషధాన్ని అదే జిల్లా కేపీహెచ్ బీలోని ఒక మెడికల్ షాప్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీన్ని రాజస్థాన్ కు చెందిన రాజ్ పుటానా అగ్రికో తయారు చేస్తున్నది.

నకిలీ క్లినిక్ లపై దాడులు

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట గ్రామంలో వైద్యం చేసేందుకు అవసరమైన అర్హత లేని జి. శ్రీనివాసులు నడుపుతున్న శ్రీరాం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పై దాడి చేసి 28 రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా హైదరాబాద్ జిల్లా ముషీరాబాద్, గాంధీనగర్ , పద్మశాలీ కాలనీలో యునానీ మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ అహ్మద్ షాహిద్ వారీస్ వద్ద నిల్వ ఉన్న అల్లోపతిక్ ఔషధాలను గుర్తించారు. అతడి వద్దనున్న 21 రకాల ఔషధాలను సీజ్ చేశారు. లైసెన్స్ లేకుండా డ్రగ్స్ అమ్మడం, అర్హత లేకుండా వైద్యునిగా ప్రాక్టీస్ చేయడం చట్టరీత్యా నేరమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన
మాజీ మంత్రి సంభాని, యడవల్లి కృష్ణ

- కండువా కప్పిన జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ ఆధ్వర్యంలో పలువురు నేతలు హస్తం గూటికి చేరారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సీనియర్ నేత యడవల్లి కృష్ణతోపాటు పలువురు నేతలు జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో పార్టీని వీడిన నేతలు తిరిగి సొంత గూటికి చేరడం మంచి పరిణామమన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ సమక్షంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి జగదీశ్వర్‌రావు కూడా తిరిగి హస్తం గూటికి చేరారు.

అక్షింతలు రాముని కల్యాణం తర్వాత వస్తాయా? ముందే వస్తాయా ?

- బీజేపీ నేతలకు మంత్రి పొన్నం ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓట్ల కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాముని కల్యాణం తర్వాత అక్షింతలు వస్తాయా? కళ్యాణానికి ముందే వస్తాయా? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. రాముని విగ్రహాలు, ఫోటోలు పెట్టి బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి, అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్, శ్రీనివాస్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో బీజేపీ గ్రాఫ్ పడిపోతుందనే అక్కసుతో ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు ఓట్లు వేయబోరని చెప్పారు. 'దేవుడు గుడిలో ఉండాలి...భక్తి గుండెల్లో ఉండాలి' అన్నారు. కాంగ్రెస్ హయాంలో హనుమాన్ చాలీసా చదవలేదా? అంటూ బీజేపీ నేతలను ప్రశ్నించారు.

పాలస్తీనియన్లకు విద్యార్థి లోకం మద్దతు



లాస్‌ఏంజెల్స్ : అమెరికాలోని పలు యూనివర్సిటీ కేంపస్‌ల్లో ఈ వారంలో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, ఆందోళనలు ఉవ్వెత్తున సాగుతున్నాయి. గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమాన్ని ఖండిస్తూ విద్యార్థి లోకం ఆందోళనలకు దిగింది. దీంతో పలు చోట్ల కేంపస్‌లను మూసివేసి, వందల సంఖ్యలో విద్యార్థులను అరెస్టు చేశారు. వారిపై అణచివేత చర్యలకు దిగారు. ఈ అరెస్టులకు భయపడేది లేదని, ఆందోళనలను విరమించేది లేదని విద్యార్థి నాయకులు స్పష్టం చేశారు. న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో గత వారం మొదలైన పాలస్తీనా అనుకూల అందోళనలు క్రమంగా అన్ని వర్శిటీల కేంపస్‌లకు విస్తరించాయి. దారుణమైన యూదు వ్యతిరేకతను కాలేజీ క్యాంపస్‌ల్లో సహించేది లేదని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరించారు. అయితే క్యాంపస్‌ల్లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ వుంటుందని వైట్‌హౌస్ తెలిపింది.

నిరసనల్లో పాల్గొన్నందుకు గానూ కాలిఫోర్నియా, టెక్సాస్‌ల్లో రెండు యూనివర్సిటీల్లో వందమందికి పైగా విద్యార్థులను అరెస్టు చేశారు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా (యుఎస్‌సి) లాస్‌ఏంజెల్స్ కేంపస్‌లో కూడా నిరసనలు పెద్దఎత్తున సాగాయి. నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు 93మంది అరెస్టు చేశారు. అలాగే ఆస్టిన్‌లోని టెక్సాస్ యూనివర్సిటీలో 34మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అధికారుల స్థాయిలో అదుపు చేయలేని చోట్ల పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అమెరికా వ్యాప్తంగా పలు కాలేజీల్లో ప్రదర్శనలు జరుగుతుండడంతో బరిలోకి దిగిన పోలీసులు విద్యార్థులతో ఘర్షణలు పడడం, డజన్ల సంఖ్యలో అరెస్టులు చేయడంతో సహా అణచివేత చర్యలకు పాల్పడడంతో పలు యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులకు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు మధ్య పలుచోట్ల ఘర్షణలు జరిగాయి. నిరసన శిబిరాల్లోనే అరెస్టులు జరిగిన దృష్ట్యా ఆందోళనకారులతో చర్చలు జరుపుతున్నామని కొలంబియా యూనివర్శిటీ ప్రకటించింది. నిరసనలను నిలిపివేసి, తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు క్యాంపస్‌ను మూసివేస్తున్నామని కాలిఫోర్నియా వర్సిటీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. విద్యార్థులు, ఫ్యాకల్టీ, సిబ్బంది, క్యాంపస్‌ల్లో వ్యవహారాల కోసం వచ్చే వ్యక్తులు అందరూ కూడా సరైన గుర్తింపు కార్డులతో రావాల్సి వుంటుందని యూనివర్సిటీ ప్రకటించింది. లాస్‌ఏంజెల్స్ క్యాంపస్‌లో ఆందోళనకారులు అక్కడ నుండి వెళ్ళడానికి తిరస్కరించడంతో పోలీసులను పిలిపించి, బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఎక్కడా ఎవరూ గాయపడలేదని, ఆ ప్రాంతమంతా గురువారం గస్తీ బృందాల అదుపులో వుందని పోలీసు అధికారులు ప్రకటించారు.

భారత సంతతికి చెందిన విద్యార్థి అరెస్టు

ప్రతిష్టాత్మకమైన ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో చదువుతున్న భారత సంతతికి చెందిన విద్యార్థిని అరెస్టు చేసి, క్యాంపస్ నుండి బహిష్కరించారు. క్యాంపస్‌ల్లో పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొనడమే వారు చేసిన నేరం. కోయంబత్తూరులో పుట్టిన అచింత్యా శివలింగన్ ఇక్కడ చదువుతున్నారు. ఆమెపై క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొనాల్సి వుంటుందని వర్సిటీ ప్రతినిధి తెలిపారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు విద్యార్థులు నిరసన శిబిరం ఏర్పాటు చేసుకుని ఆందోళనలు చేస్తూ పాలస్తీనాకు మద్దతుగా నినాదాలు చేశారు. మొదటి శిబిరం ఏర్పాటు చేసిన ఆరు నిముషాల వ్యవధిలోనే వర్సిటీ అధికారులు వచ్చి హెచ్చరికలు చేసి, ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేయడంతో మిగిలిన వారందరూ ధర్నా చేశారు.

ఆస్టిన్ ఫ్యాకల్టీ ఖండన

పాలస్తీనియన్లకు మద్దతుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తుంటే వారిని అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను క్యాంపస్‌కు రప్పించడాన్ని యుటి ఆస్టిన్ ఫ్యాకల్టీ తీవ్రంగా ఖండించింది. గుర్రాలు, మోటార్‌సైకిళ్ళపై సాయుధులైన సిబ్బంది, పెప్పర్ స్ప్రే, భాష్పవాయు గోళాలు, తుపాకులతో వచ్చి మొత్తంగా క్యాంపస్‌లో యుద్ధ వాతావరణం సృష్టించారని, శాంతియుతంగా తమ నిరసన తెలియచేస్తున్న విద్యార్థులపై ఈ రీతిలో అణచివేత చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొంది. యుటి ఆస్టిన్ ప్రధాన ఆవరణలో పబ్లిక్ యూనివర్సిటీ ఫర్ గాజా పేరుతో ఒక విద్యాకార్యక్రమాన్ని నిర్వహించాలని పాలస్తీనా సంఘీభావ కమిటీ నిర్ణయించింది. ఇందులో టీచింగ్, స్టడీ సెషన్లు, ఆర్ట్ వర్క్ షాప్‌లు వున్నాయి. అంతేగానీ ఎలాంటి హింసకు పాల్పడతామన్న బెదిరింపులు గానీ తరగతులను అడ్డుకోవడం గానీ లేవని ఫ్యాకల్టీ పేర్కొంది.

హైదరాబాద్‌లో బీసీల్లేరా? వారు కార్పొరేటర్లు కావొద్దా?

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేయాలని సవాల్ విసిరారు. సిగ్గులేకుండా ఓట్ల కోసం దగాకోరు రాజకీయాలు చేస్తున్నారనీ, దేశంలో కనుచూపుమేరల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ్ల కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని ముంచడం ఖాయమన్నారు. తమది పక్కా లోకల్ పార్టీ అనీ, ఐఎన్‌సీ అంటేనే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బ్రిటీష్ ప్రతినిధిగా ఇటలీకి చెందిన సోనియాగాంధీని దేశంపై రుద్దే ప్రయత్నం చేస్తే బీజేపీ అడ్డుకున్నదని చెప్పారు. దేశంలో సమస్యలన్నింటికీ కాంగ్రెస్సే కారణమనీ, ఆ పార్టీ దేశానికి పట్టిన దరిద్రం అని విమర్శించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు గండికొట్టి ముస్లిం రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన తీసుకొచ్చారని ప్రశ్నించారు. తాము ఈబీసీ రిజర్వేషన్లను తెచ్చామనీ, రిజర్వేషన్లను ఎందుకు తొలగిస్తామని నిలదీశారు. ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ కాలరాసిందనీ, ఇప్పుడు ఆ పార్టీ వాళ్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బతికున్న సమయంలో, చనిపోయాక అంబేద్కర్, పీవీ నర్సింహారావులను కాంగ్రెస్‌పార్టీ అవమానించిందని వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పంచ తీర్థాల పేరుతో అంబేద్కర్‌ను మోడీ ప్రభుత్వం గౌరవించిందన్నారు. తెలంగాణను పదేండ్లలో సర్వనాశనం చేసింది కేసీఆర్ అని విమర్శించారు. రాహుల్‌గాంధీ వయస్సు అయిపోయిందనీ, టీషర్టు, జీన్స్ వేసుకున్నంత మాత్రాన ఆయన వెంట యువత రాదని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలే ఆ పార్టీకి భస్మాసుర అస్త్రాలుగా మారుతాయన్నారు. ఒట్టు పెట్టుకుంటూ పోతే ఓట్లు పడవని సీఎం రేవంత్‌రెడ్డికి చురకలు అంటించారు. ఎన్నికల తర్వాత తన కుర్చీ ఎక్కడ పోతుందో అన్న భయంతో ఆయన నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీ రామ్‌గోపాల్‌రెడ్డి తనయుడు ముదుగంటి వెంకట శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు జిట్టా రాజేందర్‌రెడ్డి, కళ్లెం మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఫాసిస్టు బీజేపీని
ఓడించండి

- అవినీతికర, నిరంకుశ బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించండి
- ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించండి: సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య

నవతెలంగాణ - ముషీరాబాద్

"ఫాసిస్టు బీజేపీని ఓడించండి.. అవినీతికర, నిరంకుశ బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించండి.. ఇండియా కూటమి బలమైన అభ్యర్థులకు ఓటువేసి గెలిపించండి" అని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ.. కార్మికులు, రైతాంగం, మహిళలు, దళితులు, ట్రైబల్స్, ప్రత్యేకంగా ముస్లింల హక్కులపైనా, రాష్ట్రాల హక్కులపైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాడులు చేస్తోందన్నారు. ఫాసిస్టు రాజ్యాన్ని ఏర్పరచే ప్రమాదం ముంచుకొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ చరిత్రను వక్రీకరిస్తూ, ఒకే జాతి, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నికలు, ఒకే నాయకుడు, ఒకే పార్టీ దేశంగా హిందూత్వ పేరిట, దేశ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రచారం సాగిస్తోందని చెప్పారు. మీడియాను గుప్పిట్లో పెట్టుకొని మోడీ గ్యారంటీ పేరిట మరోసారి ప్రజా ద్రోహానికి పూనుకుంటోందన్నారు. ఇక తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలతో, త్యాగాలు చేసి, సాధించుకున్న తెలంగాణా 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో అప్పులకుప్పగా మారిందన్నారు. అవినీతి, నిరంకుశ పాలన పరాకాష్టకు చేరి ఇంటిదారి పట్టారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయి అవినీతి కుంభకోణంగా మారిందన్నారు. కుటుంబ పాలన రాజ్యమేలిందన్నారు. మరోవైపు మోడీ ప్రభుత్వంతో అంటకాగిందని, ఇప్పటికీ లోపాయికారీ కుమ్మక్కు కొనసాగుతూనే ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ నిజరూపాన్ని అర్థంచేసుకొని ఆ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లోనూ తిరస్కరించాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో ట్రైబల్స్ హక్కులపై ఉద్యమిస్తున్న ఉపాధ్యాయురాలు, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు టి.శ్రీనివాస్, నాయకులు జె.వి.చలపతిరావు, ఆవునూరి మధు ఉన్నారు.

కృత్రిమంగా మామిడిని
మాగబెడుతున్నారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) మార్గదర్శకాలకు, నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్ కొత్తపేట పండ్ల మార్కెట్లో కొంత మంది అమ్మకందార్లు పండ్లను మాగ పెడుతున్నట్టు టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించింది. నిషేధిత పద్ధతిలో మాగ పెడుతున్న 550 కిలోల పండ్ల నిల్వలను వారు సీజ్ చేశారు. అమ్మకందార్లు ఖచ్చితంగా నిబంధనలు పాటించా లనీ, లేదంటే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడుతున్నట్టు అనుమానం వస్తే 91001 05795కు వాట్సప్ మెసేజ్ చేయాలని ప్రజలకు సూచించారు.

ఎస్ఎస్ఏలో ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగుల టెర్మినేషన్

- ఎన్నికల విధుల్లో పాల్గొనాలని ఆదేశాలు

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. సమగ్ర శిక్షలో పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న సుమారు 2300 మంది ఒప్పంద ఉపాధ్యాయులను ఈనెల 23 పాఠశాల చివరి పని దినం రోజున విధుల నుంచి తొలగిస్తున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వీరికి ఎన్నికల్లో డ్యూటీ చేయాలని తిరిగి జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన తెలంగాణ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్ స్ట్రగుల్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగులకు పూర్తిస్థాయిలో 12 నెలలకు నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మాత్రం కేవలం 10 నెలల వేతనాలు ఇచ్చి రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగంలో నుంచి టర్మినేషన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రాజు మాట్లాడుతూ.. 12 ఏండ్లుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలని, లేకుంటే ఎన్నికల విధులకు హాజరు కామని తేల్చిచెప్పారు. జిల్లా నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ.. ఉద్యోగంలో నుంచి టర్మినేషన్ చేసి ఎన్నికల విధులకు హాజరుకావాలని ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 12 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల టర్మినేషన్‌ను ఎత్తివేసి రీ ఎంగేజ్‌మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని, లేని పక్షంలో ఎన్నికల విధులు బహిష్కరిస్తామని స్పష్టం చేశారు.

ఈవీఎంలకే సుప్రీం ఓటు

(మొదటిపేజీ తరువాయి)

వెలువరించింది. స్వల్ప మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలెట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. "ఈవీఎంలతో వీవీ ప్యాట్ స్లిప్‌లు పోల్చి చూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే ఫలితాల ప్రకటన తరువాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమొరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక ఏడు రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే అభ్యర్థుల ఖర్చులు తిరిగివ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుంది" అని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు.

బిజినెస్

ఏఐతో బీపీఓ ఉద్యోగాలకు ముప్పు

- టీసీఎస్ సీఈఓ హెచ్చరిక



న్యూఢిల్లీ : కృత్రిమ మేథ (ఏఐ) వల్ల కాల్ సెంటర్ పరిశ్రమలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సీఈఓ కృతివాసన్ అన్నారు. ఎఐతో సంప్రదాయ బీపీఓ సెంటర్ల అవసరం భారీగా తగ్గనుందన్నారు. నూతన టెక్నాలజీతో ఆసియా సహా పలు చోట్ల కస్టమర్ సర్వీస్ కార్యకలాపాల్లో పెను మార్పులకు దారి తీయనుందన్నారు. భవిష్యత్‌లో కాల్ సెంటర్స్ కనిపించకపోవచ్చన్నారు.

వినూత్న విధానాలతోనే స్థిరమైన అభివృద్ధి

- అసోచామ్ స్టేట్ హెడ్ దినేష్ బాబు

హైదరాబాద్ : ప్రపంచ ఐపి దినోత్సవం సందర్భంగా టీ హబ్, రెసొల్యూట్4 ఐపీతో కలిసి అసోచామ్ ఓ ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా అసోచామ్ ఏపీ, తెలంగాణ హెడ్ మచ్చా దినేష్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు, స్థిరమైన అభివద్ధిని ప్రోత్సహించడానికి మేధో సంపత్తిని ప్రభావితం చేసే వినూత్న విధానాలు అవసరమన్నారు. ఈ సదస్సులో ప్రణవ గ్రూప్ సీటీఓ రాంబాబు బూరుగు, ఓయు సీనియర్ ప్రొఫెసర్ జీబి రెడ్డి, టిహబ్ సీఈఓ శ్రీనివాస్ మహంకాళి తదితరులు పాల్గొని మాట్లాడారు.

రుణాలు అందుకోవడంలో సవాళ్లు

- 47 శాతం మంది మహిళా పారిశ్రామికవేత్తల వెల్లడి

న్యూఢిల్లీ : తమ కుటుంబమే అతిపెద్ద ప్రేరణ అని 78 శాతం మహిళ పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడినట్టు ట్రైడ్ అధ్యయనంలో తేలింది. భారత్ ఉమెన్ యాస్పిరేషన్ ఇండెక్స్ నివేదిక పేరుతో 18-55 ఏండ్ల వయస్సు గల 1200 మంది యాజమానులను సర్వే చేసింది. ఈ రిపోర్ట్ ప్రకారం.. ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాల్లోని 80 శాతం మంది మహిళలు వ్యాపారానికి డిజిటల్ అక్షరాస్యత తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. రుణాలను అందుకోవడంలో 47 శాతం మంది సవాళ్లను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. మహిళ పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇవ్వడానికి తాము ట్రైడ్ ఉమెన్ ఇన్ బిజినెస్ ఎంసెంబుల్ (టీడబ్ల్యూబీఈ)ని ఏర్పాటు చేశామని ట్రైడ్ గ్లోబల్ సీఈఓ ఆలివర్ ప్రిల్ తెలిపారు. 2027 నాటికి ఏడు లక్షల మంది మహిళ చిన్న వ్యాపార యాజమానులకు మద్దతును ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు.

టొయోటా నుంచి (టి గ్లోస్)

బెంగళూరు : టొయోటా కొత్తగా కార్ కేర్ బ్రాండ్ 'టి గ్లోస్'ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ బ్రాండ్ క్రింద వాహనం రూపాన్ని లోపల, వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను అందిస్తుందని తెలిపింది. దేశంలోని వినియోగదారులలో అధిక నాణ్యత, విశ్వసనీయమైన కార్ డిటైలింగ్ సేవలకు వేగంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో మే ఒక్కటో తేది నుంచి దీన్ని అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొంది. కస్టమర్‌లు తమ కారుకు ఇంటీరియర్ ఎన్‌రిచ్‌మెంట్, ఎక్స్‌టీరియర్ బ్యూటిఫికేషన్‌సమగ్ర సేవలను పొందవచ్చని తెలిపింది.

అపోలో హెల్త్‌కోకు రూ.2,475 కోట్ల నిధులు

హైదరాబాద్ : అపోలో హాస్పిటల్‌కు చెందిన అపోలో హెల్త్‌కో రూ.2,475 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపింది. ఈ మొత్తాన్ని అడ్వెంట్ ఇంటర్నేషనల్ నుంచి పొందినట్టు శుక్రవారం పేర్కొంది. దీంతో అడ్వెంట్ తమ సంస్థలో 12.1 శాతం వాటాను పొందనున్నట్టు వెల్లడించింది.

వెల్స్పన్ లివింగ్ రూ.2,576 కోట్ల అమ్మకాలు

బెంగళూరు : దేశీయ టెక్స్‌లైట్ కంపెనీ వెల్స్పన్ లివింగ్ 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 16 శాతం వృద్ధితో రూ.146 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.125 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.2,153.90 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన క్యూ4లో 19.56 శాతం పెరిగి రూ.2,575 కోట్లకు చేరాయి. 2023-24లో కంపెనీ నికర లాభాలు 242.55 శాతం పెరిగి రూ.681 కోట్లుగా.. అమ్మకాలు 19.59 శాతం పెరిగి రూ.9,679 కోట్లుగా నమోదయ్యాయి.

ఐపీఓకు స్విగ్గీ..!

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుంది. ఇందుకోసం తాజాగా సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించిందని సమాచారం. ఇందుకోసం కాన్ఫిడెన్షియల్ మార్గాన్ని స్విగ్గీ ఎంచుకోవడం ద్వారా ఆ సంస్థ ఐపీఓకు సంబంధించిన వివరాలేవీ బయటికి రావు. దీనికి సెబీ అనుమతిస్తే 18 నెలల్లో ఎప్పుడైనా ఐపిఒకు రావడానికి వీలుంది. ఈ ఇష్యూ ద్వారా రూ.10,400 కోట్ల వరకు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోందని సమాచారం.

నేటినుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు


- మే 26న రాతపరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ రాతపరీక్ష వచ్చేనెల 26న జరగనుంది. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన 2.50 లక్షల మంది అభ్యర్థులు అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. శనివారం నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ మవుతుంది. వాటి సమర్పణకు వచ్చేనెల ఏడో తేదీ వరకు గడు వున్నది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తున్నది. వచ్చేనెల 17 నుంచి 26 వరకు అడ్మిట్ కార్డులు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. అదేనెల 26న ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలను నిర్వహిస్తారు. జూన్ తొమ్మిదిన జేఈఈ అడ్వాన్స్‌డ్ రాత పరీక్షల ఫలితాలను విడుదల చేస్తారు. అదే తేదీ నుంచి ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఏటీ) కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభ మవుతుంది. జూన్ 12న ఏఏటీ రాతపరీక్ష జరుగుతుంది. అదేనెల 15న ఏఏటీ ఫలితాలు విడుదలవతాయి. ఐఐటీల్లో సీట్ల ప్రవేశాల ప్రక్రియ జూన్ 10 నుంచి ప్రారంభమవుతుంది.

ఇసుక క్వారీల్లో వసూళ్లను అరికట్టాలి

- టీఎస్ఎమ్‌డీసీ ఇన్‌చార్జి ఎమ్‌డీ మహేశ్‌దత్ ఎక్కాకు తెలంగాణ స్టేట్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో టీఎస్ఎమ్‌డీసీ నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో ప్రతి లారీ నుంచి రూ.3,500 వసూలు చేస్తున్నారనీ, దీనిని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ స్టేట్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. శుక్రవారం ఈ మేరకు టీఎస్ఎమ్‌డీసీ ఇన్‌చార్జి ఎమ్‌డీ, ప్రభుత్వ కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కాకు అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా ఇసుక క్వారీల్లో దొడ్డు ఇసుక, సన్న ఇసుక పేరిట రూ.5000 నుంచి 7000 తీసుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వేసవి కాలం దృష్ట్యా క్వారీల దగ్గర డ్రైవర్ల కోసం తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలనీ, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని కోరారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ముందు జాగ్రత్తగా డంపింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఇన్‌చార్జి ఎమ్‌డీ హామీనిచ్చారని యాదయ్యగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గుండు లింగన్నగౌడ్, లింగస్వామి గౌడ్ కూడా పాల్గొన్నారు

వడగాడ్పులు తీవ్రం





- ఉపాధి పనుల్లో కానరాని వసతులు
- గతంలో పంపిణీ చేసిన టెంట్లు మాయం!
- తాగునీటి వసతి లేక కూలీల అవస్థలు

నవతెలంగాణ-గూడూరు/మల్హర్‌రావు

భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎండలు మండుతుండటంతో బయట అడుగు పెట్టలేక పోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే మాడిపోతున్నారు. రాష్ట్రంలో ఏప్రిల్ మాసంలోనే ఎండ తీవ్రత 45 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మరోవైపు వడగాల్పులు, ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఉపాధి పని ప్రదేశాల్లో కనీస వసతుల్లేక కూలీలు బేజారవుతున్నారు. వడదెబ్బకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండంలోని ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో ఎండకు తట్టుకోలేక ఉదయం ఐదు గంటలకే ఏమైనా పనులు ఉంటే చేసుకుని వస్తున్నారు. 11 గంటల వరకు ఇండ్లకు చేరుతున్నారు. మళ్లీ సాయంకాలం తర్వాత బయటకు వెళ్తున్నారు. ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిని తట్టుకోలేక ఇండ్లల్లో ఉక్కపోతకు ఉండలేక.. గ్రామాల్లో చెట్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించింది. తీగలవేణి, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు ఎండదెబ్బ నివారణకు పలు సూచనలు అందిస్తోంది.

ఉపాధి ప్రదేశాల్లో కనిపించని వసతులు

భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా, 8,736 జాబ్ కార్డులు.. 20,701 నమోదు చేసుకోగా.. 2,982 మంది పనులకు హాజరవుతున్నారు. ఉపాధి హామీలో పనిచేసే కూలీలు ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరేందుకు, భోజన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం గతంలో టెంట్‌లను సరఫరా చేసింది. వాటిని ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేసే ప్రాంతాల్లో నీడ కోసం వేసేవారు. అయితే గత ప్రభుత్వం 2020 మార్చి 20న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి 2021 ఆగస్టులో మళ్లీ విధుల్లోకి తీసుకుంది. కానీ, గతంలో వారికి అందజేసిన టెంట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. సంబంధించిన అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడంతో ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలు నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, పనిచేసే చోట కూలీలు గాయపడితే వారికి ప్రథమ చికిత్స సంధించేలా మెడికల్ కిట్లు సైతం అందించారు. 2016 వరకు వీటిని అందించిన ప్రభుత్వం ఆ తరువాత విస్మరించింది. తాగునీటి సదుపాయం కూడా లేక కూలీలే ఇండ్ల నుంచి తీసుకెళ్తున్నారు.

ఉపాధి ప్రదేశాల్లో కనిపించని వసతులు

భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా, 8,736 జాబ్ కార్డులు.. 20,701 నమోదు చేసుకోగా.. 2,982 మంది పనులకు హాజరవుతున్నారు. ఉపాధి హామీలో పనిచేసే కూలీలు ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరేందుకు, భోజన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం గతంలో టెంట్‌లను సరఫరా చేసింది. వాటిని ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేసే ప్రాంతాల్లో నీడ కోసం వేసేవారు. అయితే గత ప్రభుత్వం 2020 మార్చి 20న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి 2021 ఆగస్టులో మళ్లీ విధుల్లోకి తీసుకుంది. కానీ, గతంలో వారికి అందజేసిన టెంట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. సంబంధించిన అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడంతో ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలు నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, పనిచేసే చోట కూలీలు గాయపడితే వారికి ప్రథమ చికిత్స సంధించేలా మెడికల్ కిట్లు సైతం అందించారు. 2016 వరకు వీటిని అందించిన ప్రభుత్వం ఆ తరువాత విస్మరించింది. తాగునీటి సదుపాయం కూడా లేక కూలీలే ఇండ్ల నుంచి తీసుకెళ్తున్నారు.

పత్తాలేని పరికరాలు..

ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలకు అవసరమైన పరికరాలను గతంలో ప్రభుత్వమే సరఫరా చేసేది. గడ్డపారలు, పారలు, ఇనుప తట్టలు, చెట్లను నరికివేసేందుకు గొడ్డళ్లు, కొడవళ్లు అందించేది. క్రమంగా వాటి సరఫరా సైతం నిలిపివేసింది. దీంతో కూలీలు వాటిని సొంతగా కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన దుస్థితి. తాగునీటి కోసం కూలీలకు గతంలో రూ.5 చెల్లించేవారు. అలాగే ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20 శాతం అదనపు వేసవి భత్యం చెల్లించేవారు. కేంద్రం కూలీలకు అందాల్సిన ఈ రెండు ప్రయోజనాలను నిలిపివేసింది. పరికరాల మాట అటుంచితే కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో పనులకు హాజరయ్యేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.

ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నా

భూసాని శంకర్, పండ్ల వ్యాపారి, మహబూబాబాద్

ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నాం. పొట్టకూటికోసం ఎండను కూడా లెక్క చేయకుండా పండ్ల వ్యాపారం చేస్తున్నాం. పండ్లు సాయంకాలానికే పాడవుతున్నాయి. వేడి తీవ్రత వల్ల ప్రజలు సాయంకాలమే సంతకు వస్తున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతలో ఉండాలంటే వడగాల్పులకు తట్టుకోలేకపోతున్నాం.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

యమున, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, అయోధ్యపురం, మహబూబాబాద్

ఏప్రిల్, మేలో తీవ్ర ఎండలు ఉంటాయి. ప్రజలు జాగ్రత్తలు వహించాలి. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. ఉదయం నుంచి 10 గంటలలోపే బయట పనులు చూసుకుని రావాలి. మళ్లీ ఏమైనా పనులుంటే సాయంకాలం చేసుకోవాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తలపాగ ధరించాలి. వీలైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట తీసుకెళ్లాలి. ఎండ దెబ్బకు గురైనట్లయితే వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలి

కనీస సౌకర్యాలు లేవు

పోచంపల్లి ఐలక్క, ఉపాధి కూలీ (మల్హర్‌రావు మండలం)

పని ప్రదేశంలో నీళ్లు, నీడ, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు అధికారులు కల్పించడం లేదు. అసలే ఎండలు మండుతున్నాయి. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎండకు తట్టుకోలేకపోతున్నాం. చాలా మంది పనికి రావడానికి ముందుకు రావడం లేదు.

ఉపాధి హామీపై నిర్లక్ష్యం

అక్కల బాపుయాదవ్, ప్రజాసంఘాల నాయకుడు, మల్హర్‌రావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టం అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కూలీలకు వేసవి భత్యం, పరికరాలు అందించడం, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యాయి. నిబంధనల పేరిట కూలీలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు. రెండు మూడు వారాలుగా కూలీల వేతనాలు అందడం లేదు. రోజుకు కనీసం కూలి రూ.400 ఇవ్వాలి.

బీజేపీ ఓటమి ప్రజాస్వామికవాదుల బాధ్యత

- రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరూ బీజేపీ ఓటమికి కృషి చేయాలి
- కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి
- సామాజిక తరగతులకు అన్యాయం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- మద్దతు కోరిన వంశీచంద్‌రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భావ సారూప్యం కల్గిన పార్టీలు, వ్యక్తులు రాజ్యాంగం పట్ల గౌరవం కల్గిన ప్రతి ఒక్కరూ బీజేపీ ఓటమికి కృషి చేయాలని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో సామాజికంగా, ఆర్థికంగా పేదలకు సహాయ సహకారాలు అందలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ తెలిపారు. సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయానికి శుక్రవారం చల్లా వంశీచంద్‌రెడ్డి వచ్చారు. నాయకులతో మాట్లాడి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ మద్దతు కోరారు. వామపక్షాలు, దాని ప్రజాసంఘాలు క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. మతతత్వ బీజేపీని ఓడించడానికి సర్వశక్తులా ప్రయత్నం చేస్తామన్నారు. దేశంలో బీజేపీని నామరూపం లేకుండా చేయాలని, అప్పుడే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని అన్నారు. ఇండియా కూటమి ద్వారా దేశ లౌకిక విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం) బరిలో ఉన్న భువనగిరి తప్ప మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించడానికి తమ పార్టీ శ్రేణులు పనిచేస్తాయని చెప్పారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక న్యాయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు సమ్మె చేయకుండా చట్టాలు మార్చారన్నారు. కేంద్ర సంస్థల్లో పనిచేసే చిరుద్యోగులకు వేతనాల పెంపు లేకుండా చేయడమేగాక ఉపాధి హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రతి ఒకరూ ఐక్యతతో కృషి చేయాలని కోరారు. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. దేశంలో 24 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, వీటి కోసం 40 కోట్ల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. లౌకిక విధానాలకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ.రాములు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రామిరెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట్‌రాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కిల్లె గోపాల్, కురుమూర్తి, చంద్రకాంత్, ప్రశాంత్ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

సెల్‌ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగ్గురు నిందితులకు బెయిల్ నిరాకరణ

- ఈ కేసులో రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేయలేదు : నగర సీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో ముగ్గురు నిందితులకు నాంపల్లి కోర్టు శుక్ర వారం బెయిల్‌ను నిరాకరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ ఈ కేసులో నిందితులైన డీఎస్పీ ప్రణీత్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. కాగా, ఈ కేసులో నిందితులైన ఈ ముగ్గురు అధికారులకు బెయిల్ లభిస్తే వారు సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశమున్నదనీ, అందుకే వీరికి బెయిలివ్వరాదంటూ ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు వాదించారు.

ఈ వాదనలను విన్న న్యాయమూర్తి.. ఈ ముగ్గురు నిందితులకు బెయిల్‌ను నిరాకరిస్తున్నట్టు ఆదేశాలిచ్చారు. కాగా, ఈ కేసులో మరో నిందితుడు నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై ఈనెల 29న కోర్టు వాదనలను విననున్నది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో తాము ఇప్పటి వరకు దొరకకుండా ఉన్న నిందితుల కోసం రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసినట్టు కొన్ని పత్రికలు(నవతెలంగాణ కాదు) ఇచ్చిన వార్తల్లో నిజం లేదనీ, తాము ఇప్పటి వరకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు అంశాలు, అరెస్టయినవారి వివరాలను ఎప్పటికప్పుడు తాము పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామనీ, కేసు దర్యాప్తును పారదర్శకంగా సాగిస్తున్నామని ఆయన వివరించారు. ఇకముందు ఈ కేసులో తేలే దర్యాప్తు అంశాలను బట్టి సంబంధిత నిందితులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమయంలో ఏవేవో ఊహాగానాలు చేస్తూ వార్త రాయటం సరికాదని ఆయన విలేకరులకు సూచించారు.

విద్యార్థులు సమాజ హితం కోసం చదవాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- నల్లకుంట నానో కాలేజీలో ఈఏపీసీఈటీ మోడల్ పేపర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - ముషీరాబాద్

విద్యార్థులు సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేయాలని, ప్యాకేజీల కోసం కాకుండా సమాజ హితం కోసం చదవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. హైదరాబాద్ నల్లకుంటలోని నానో కాలేజీలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం EAPCET & NEET ప్రశ్న పత్రాల మోడల్ పేపర్‌ను ఆవిష్కరించారు. నానో కాలేజ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ హాజరై EAPCET మోడల్ పేపర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. చుక్కారామయ్య సారథ్యంలో 20 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఎంసెట్ మోడల్ పేపర్, నీట్ వచ్చినప్పటి నుంచి ఆ మోడల్ పరీక్ష పేపర్‌ను కూడా పెడుతోందని తెలిపారు. విద్యార్థుల్లో భయం పోగొట్టడానికి, అనుభవం రావడానికి ఈ మోడల్ పరీక్షలు నిర్వహించడం మంచి కార్యక్రమం అని అభినందించారు. ప్రతి విద్యార్థీ మంచి ర్యాంకు రావాలని, ఉన్నత కళాశాలలో సీటు సంపాదించాలని పోటీపడి పరిగెత్తుతారని తెలిపారు. ఎక్కడ సీటు వచ్చిందన్నది ముఖ్యం కాదని, మనం చదివే ప్రతి విషయంలోనూ సమాజంలో జరిగే మంచీ చెడులపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి విషయాన్నీ విశ్లేషించడం.. దాన్ని అర్థం చేసుకోవడంతో కొత్త విషయా లను నేర్చుకోవచ్చన్నారు. బట్టీ చదువులు మానుకోవాలని చెప్పారు. ఉత్పత్తులు, వాటి వాడకం, సమాజంలో వాటికున్న లింకులపై ప్రత్యేకంగా చదవాలని, అవి తెలుసుకున్నప్పుడు దేనినైనా సాధించగలరని సూచించారు. కన్న కలలను సాకారం చేసుకోవడానికి శ్రద్ధ పెట్టాలన్నారు. డబ్బుల కోసం కాకుండా సమాజ హితం, అభివృద్ధి కోసం పని చేసినప్పుడే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు.నానో కాలేజ్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ పోరాటాల్లోనే కాదు విద్యార్థులను చైతన్యవంతులను చేయడంలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యద ర్శులు ఆర్ ఎల్ మూర్తి, నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర్ల కిరణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ గువేరా, అశోక్ రెడ్డి, నాయకులు విగ్నేష్, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో పారదర్శకంగా విచారణ

- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పారదర్శకంగా కొనసాగుతోందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని తెలిపారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్‌రావును పట్టుకోవడంలేదనే వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ రావు దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని, సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఆలెన్ ఫార్మాలో అగ్ని ప్రమాదం

- వెల్డింగ్ పనులు చేస్తుండగా అంటుకున్న మంటలు
- తాడు సహాయంతో పలువురిని కాపాడిన యువకుడు
- పలువురికి స్వల్ప గాయాలు
- యువకుడు సాయిచరణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే
- రంగారెడ్డి జిల్లా నందిగామలో ఘటన



నవతెలంగాణ-కొత్తూరు

ఆలెన్ ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగింది. పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఓ యువకుడు తాడు సహాయంతో కార్మికులను కాపాడాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ మండల కేంద్రంలో గల ఆలెన్ ఫార్మా పరిశ్రమలో కార్మికులు వెల్డింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న థర్మకోల్‌పై నిప్పురవ్వలు పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో పరిశ్రమలో సుమారు 150 మంది విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులు బయటకు పరిగెత్తుకొచ్చారు. ఐదుగురు కార్మికులు పరిశ్రమ లోపల చిక్కుకుపోవడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే నందిగామ గ్రామానికి చెందిన యువకుడు సాయిచరణ్ తాడు సహాయంతో పరిశ్రమ కిటికీ నుంచి లోపలికి వెళ్లి వారిని కిందకి తీసుకొచ్చాడు. వారికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైర్ ఇంజిన్లతోపాటు స్థానిక వాటర్ ట్యాంకుల సహాయంతో మంటలను ఆర్పుతున్నారు.

అగ్నిమాపక సిబ్బంది రెండు గంటలుగా శ్రమిస్తున్నా మంటలు ఇంకా పూర్తిగా చల్లారలేదు. ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.సాయిచరణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ నారాయణరెడ్డి అగ్ని ప్రమాదం సమయంలో ధైర్య సాహసాలతో పరిశ్రమ భవనంపైకి వెళ్లి తాడు సాయంతో పలువురు కార్మికుల ప్రాణం కాపాడిన యువకుడు సాయిచరణ్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ నారాయణరెడ్డి, అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, ఆర్డీఓ, తహసీల్దార్ రాజేశ్వర్, పోలీస్ అధికారులు, స్థానికులు అభినందించారు. పోలీసులు ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. విచారణ చేపట్టిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

సౌత్‌జోన్ డీసీపీగా స్నేహా మెహ్రా



నవతెలంగాణ - సంతోష్ నగర్
హైదరాబాద్‌లోని దక్షిణ మండలం డీసీపీగా స్నేహామెహ్రాను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆమె రాత్రి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా పని చేశారు. సౌత్‌జోన్ డీసీపీగా ఉన్న సాయి చైతన్యను ఈసీ సూచన మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బదిలీ చేశారు. ఆయనకు ఎన్నికలకు సంబంధించి ఎలాంటి విధులు అప్పగించొద్దని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ సౌత్‌జోన్ అధికారులు, సిబ్బంది కలిసి ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్
ముఖ్య నాయకుల సమావేశం

బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి
ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం 10.00 గంటలకు ఖిల్లా మైసమ్మ ఆలయం దగ్గర లోని సురభి హెూటల్‌లో నిర్వహించనున్నట్టు మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. ఆర్కే పురం డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.



సైబర్ సెక్యూరిటీ, ప్రైవసీ కాన్ఫరెన్స్

నవతెలంగాణ - సిటీబ్యూరో
డీఎస్‌సీఐ సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, తెలంగాణ, హైదరాబాద్‌లో సైబర్ సెక్యూరిటీ, ప్రైవసీ కాన్ఫరెన్స్‌ను నిర్వహించింది. సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, తెలంగాణ సీఈఓ డాక్టర్ శ్రీరామ్ బిరుదవోలు చేసిన ఈ మార్గదర్శక ప్రయత్నం ప్రభుత్వ శాఖలకు సైబర్-దాడులను గురించి అవగాహన కల్పించడం, వాటిని ఎదుర్కోవడానికి వ్యూహాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీఈ అండ్ సీ, పరిశ్రమలు అండ్ వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయేష్ రంజన్ సహా తెలంగాణ ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి విశిష్ట అతిథులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

గౌరవ అతిథిగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమాదేవి లంక, వేణు ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ (ఇన్‌ఫ్రా అండ్ కమ్యూనికేషన్స్) కాన్ఫరెన్స్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. డీఎస్‌సీఐ సీఈఓ వినాయక్ గాడ్సే, నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శ్రీనివాసన్ వంటి పరిశ్రమ ప్రముఖులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 30కు పైగా శాఖలకు చెందిన 200 మంది ప్రభుత్వ ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- కార్మిక చట్టాలను కాపాడుకుందాం
- బీజేపీని ఓడిద్దాం : ఏఐటీయూసీ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం..లౌకిక పార్టీలకు ఓటేద్దాం అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపల్, రావి నారాయణరెడ్డి కాలనీలో మే డే 138వ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరై మాట్లాడారు.

కార్మికుల హక్కుల సాధన కోసం భారతదేశ స్వాతంత్ర్యానికి పూర్వమే ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, బాలగంగాధర్ తిలక్, జవహర్ లాల్ నెహ్రూ మొదలగు గొప్ప నాయకులతో ఏఐటీయూసీ సంఘం ముందుకు సాగిందని గుర్తుచేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతోమంది కార్మికులు తమ రక్తం బొట్టును చిందిస్తూ ప్రాణ త్యాగాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని వివరించారు.

నాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన నిరంతరాయంగా ఉద్యమ బాట పడుతూ కార్మికుల సమస్యలపై గొంతెత్తి ప్రజా ఉద్యమాలను ఏఐటీయూసీ చేపడుతుందన్నారు. పారిశ్రామిక రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ ప్రజా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. దేశంలో మతోన్మాదం పెచ్చు మీరుతుందని, బీజేపీ ప్రభుత్వం మతం ముసుగులో మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందుకే కార్మికులు, కర్షకులు సంఘటిత, అసంఘటిత కార్మికులు, ప్రజలు ఒకే గొంతుకై బీజేపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలంతా సంఘటితమై లౌకిక పార్టీలకు ఓటేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అమనగంటి వెంకన్న, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడు దాసరి ప్రసాద్, రాములు, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వరయ్య, నాయకులు నారాయణరెడ్డి, చిలుకూరి పుల్లయ్య, ధూపం నిరంజన్, బట్టల అనసూయ, బిక్షం నాయక్, వీరన్న, వినోద్ నాయక్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ - సంతోష్‌నగర్
చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ప్రజలను కోరారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు సలహాదారులు వేంనరేందర్ రెడ్డి ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కేఎల్‌ఆర్ కార్యాలయం నందు ఆదివాసి కాంగ్రెస్ చేవెళ్ల ఇంచార్జి, రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తేజావత్ బెల్లయ్య నాయక్‌తో పాటు మాజీ శాసనసభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తీగల అనిత రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా రఘు నాయక్ రూడావత్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలోని లంబాడి, గిరిజనులు ఒకే తాటిపైకి వచ్చి, కాంగ్రెస్‌కు ఓటేసి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని ఎన్నుకోవాలని కోరారు.

బీజేపీకి ఓటు వేస్తే అన్ని రిజర్వేషన్లను రద్దు చేస్తారని, అంతేకాదు రాజ్యాంగాన్ని కూడా మార్చేస్తారని, మణిపూర్‌లో జరిగిన దహన కాండను దేశవ్యాప్తంగా చేస్తారని ఆరోపించారు. ఇప్పటివరకు లంబాడీలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జి నేరళ్ల శారద, మహమ్మద్ నిజాముద్దీన్ పాండు నాయక్, రాజు నాయక్, దశరథ్ నాయక్, కృష్ణా నాయక్, గణేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విధులకు
ఆటంకం కలిగించిన వ్యక్తికి జైలు

నవతెలంగాణ - సంతోష్ నగర్
పోలీస్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దురుసుగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి నాంపల్లిలోని 7వ స్పెషల్ మెట్రోపాలిటన్ కోర్టు మెజిస్ట్రేట్ సత్యనారాయణ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఎస్‌ఐ లింగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ వెంకటప్ప ఈ నెల 13న డీఎంఆర్ఎస్ రోడ్డు సాయిబాబా దేవాలయం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మీర్ పేట్ అల్మాస్‌గూడ ప్రాంతానికి చెందిన ప్రేమ్ సింగ్ బాటి.. హెల్మెట్ ధరించకుండా వచ్చాడు. చలాన్ విధించేందుకు వివరాలను అడుగగా గొడవ పడ్డాడు. అంతేకాదు పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ తప్పుడు ఆరోపణలు చేశాడు. దీంతో పోలీసులు కంచన్ బాగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీ సులు ప్రేమ్ సింగ్ బాటిని అరెస్ట్ చేశారు. గురువారం నాంపల్లిలోని 7వ స్పెషల్ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరచగా.. మెజిస్ట్రేట్ సత్యనారాయణ ఆ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

హెయిర్ కేర్
ఎసెన్షియల్స్ కోసం గో-టు గైడ్

నవతెలంగాణ - సిటీబ్యూరో
పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ హెయిర్ ఆయిల్, కొబ్బరి మంచితనంతో సమృద్ధిగా 10 ఎక్స్ లోతు వరకు వెళ్లి జుట్టుకు అవసరమైన మేలైన పోషణను అందించగల ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంది. లోపలి నుంచి పోషణ పొందిన జుట్టు దాని స్వంత జీవశక్తిని కలిగి ఉంటుంది. పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ హెయిర్ ఆయిల్ ఇప్పుడు ప్రముఖ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లలో, అమెజాన్, న్యాకా, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో 90 ఎంఎల్, 190 ఎంఎల్, 400 ఎంఎల్ బాటిళ్లలో అందుబాటులో ఉంది.

'మేయర్ల ఫోరం'కు
పారిజాత నర్సింహారెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ - బడంగ్ పేట్
యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ తరపున ఇండోనేషియాలోని జకర్తలో జూలై 2 నుండి 4వ తేదీ వరకు జరిగే ఇంటర్నేషనల్ మేయర్స్ ఫోరమ్ 2024 సమ్మిట్ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ టెక్నీకల్ డైరెక్టర్ పాశం తివారీ, రీజినల్ డైరెక్టర్ వి.చలపతి రావు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాహి దర్శినిని అభినందించిన గవర్నర్



నవతెలంగాణ- సిటీబ్యూరో
యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల్లో మొదటి ర్యాంకులు సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ C. P. రాధాకృష్ణన్ రాజ్‌భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గాడిపర్తి సాహి దర్శిని ఆలిండియా రాంక్ 112 సాధించడం హర్షనీయమన్నారు. అనంతరం సాహి దర్శిని తల్లీదండ్రులు గాడిపర్తి గిరిధర్, మణిదీపికలను అభినందించారు.

ఎర్లీబర్డ్‌కు మిగిలింది నాలుగు రోజులే

- ఆస్తిపన్ను చెల్లించండి - 5 శాతం రాయితి పొందండి

నవతెలంగాణ-సిటీబ్యూరో
జీహెచ్ఎంసీ కల్పించిన ఎర్లీబర్డ్ పథకానికి మిగిలింది మరో నాలుగు రోజులే. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 30 లోపు ఆస్తిపన్నును చెల్లించి, ఎర్లీబర్డ్ పథకం కింద 5 శాతం పన్ను రాయితి పొందవచ్చు. ఆస్తిపన్నును ఆన్‌లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ-సేవా కేంద్రాలతోపాటు సర్కిల్, హెడ్ ఆఫీస్‌లో ఉన్న సిటిజెన్ సర్వీస్ సెంటర్లలో ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు చెల్లించవచ్చు. అంతేకాకుండా ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి, రాయితీతో కూడిన రశీదులను తీసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా ఆన్‌లైన్ పై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించే వెసులు బాటు ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఐటీ కంపెనీలు, మల్టీలేవల్ మాల్స్, స్టార్ హెూటల్స్, వ్యాపారులు వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

వాసవి డెంటల్ క్లినిక్‌ను
ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త





నవతెలంగాణ - నాగోల్
కొత్తపేటలోని వాసవి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి డెంటల్ క్లినిక్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా, చిగుళ్ల వ్యాధి తదితర వాటిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వివిధ దంత రోగాలతో బాధపడుతూ వైద్యం కోసం మీ వద్దకు వచ్చిన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించి, వారి దంత సమస్యలను తీర్చాలని దంత వైద్యశాల నిర్వాహకులను కోరారు. ఈ ప్రారంభోత్సవంలో కుమార్, పరమేష్, వాసవి డెంటల్ కేర్ డాక్టర్ చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

కళకు వయసు అడ్డంకి కాదని
నిరూపించిన వర ప్రసాద్ గానం



నవతెలంగాణ-కల్చరల్
ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి.. ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి సోలో పాటను హృద్యంగా ఆలపించి.. నన్ను దోచుకొందువటే యుగళ గీతాన్ని అమెరికాలో స్థిరపడిన పద్మిని తో కలసి రస రమ్యంగా పాడి శ్రోతల ప్రశంసలు పొందారు వర ప్రసాద్. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై శరత్ చంద్ర సంగీత దర్శకత్వంలో సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది జీ.వీ.ఎన్.ఆర్.ఏస్.ఏస్.ఏస్.వర ప్రసాద్ ఘంటసాల స్వరామృత ధార పేరిట పలు పాటలను భాష స్పష్టత తో గానం చేశారు. పూర్వ న్యాయమూర్తి జస్టిస్ మాధవ రావు సుందర కాండ శ్రీనివాస్ స్వామి ఉమ్మడి తెలుగు రాష్ట్ర పూర్వ సలహాదారు నాగ రఘు నటుడు కుమారన్(రమణా లోడ్ ఎత్తలిరా ఫేమ్) నటి సౌమ్య, తెలంగాణ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మెన్ రామకృష్ణ గౌడ్, సినీ రచయిత రాజేంద్ర ప్రసాద్, జీ వీ అర్ చౌదరి నటుడు జెమినీ సురేష్ జ్వాల కోటి తదితరులు పాల్గొని మాట్లాడారు. కేవలం వారం రోజుల పాటు ప్రాక్టీసు చేసి వేదిక పై పాటలు పాడి వర ప్రసాద్.. కళ నేర్చుకోవటానికి వయస్సు అడ్డం కాదని నిరూపించారని ప్రశంసించారు. మంచి గురువు శరత్ చంద్ర ఉత్తమ శిష్యుడు వర ప్రసాద్ అని అభినందించారు. వర ప్రసాద్ న్యాయవాది గానే కాక అధ్యాత్మిక వేత్త గానూ దేశంలో పేరు తెచ్చుకున్నారని రాబోయే రోజుల్లో గాయకుడు గానూ పేరు పొందుతారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- పార్టీ డివిజన్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి
కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే శశిధర్ రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్ బూత్ ఇంచార్జిల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించడం కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలని కోరారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తిపలికి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌గా మార్చాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ చారి, విజయ్, కౌశిక్, భాస్కర్, వినోద్ కుమార్, జితేందర్, రామ్ రెడ్డి, యాదయ్య, శంకర్, చరణ్, వెంకన్న, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



రేపు స్వాతి తిరునాళ్ కీర్తనలకు కూచిపూడి నాట్య శైలిలో ప్రదర్శన



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ నాట్య సంస్థ సిద్ధ నాట్య కళా సమితి నిర్వహణలో స్వాతి తిరునాళ్ విరచిత కీర్తనలను కూచిపూడి నాట్యశైలిలో నాదం శీర్షిక న ఉప్పల్ లోని శిల్పారామంలో ఈ నెల 28వ తేదీన ప్రదర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సంస్థ కార్యాలయం లో అధ్యక్ష కార్యదర్శులు వాణీ రమణ ,చంద్ర శేఖర్ వెల్లడించారు. ఏడుగురు నాట్య గురువులు శిష్యులు 84 మందితో ఈ నాట్య ప్రదర్శన ఉంటుందని వివరించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ నాట్య గురువు డాక్టర్ మద్దాలి ఉషా గాయత్రి, సంగీత విద్యాంసురాలు డి వర్ధని పాల్గొంటారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను నాట్య గురువులు రేణుక ప్రభాకర్, మధవీమాల, సుధా మాల భరణి సాత్విక పెన్నా తదితరులుతో కలసి వాణీ రమణ చంద్ర శేఖర్ విడుదల చేశారు

ఐపీఎల్ టికెట్లు బ్లాకులో విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 101 ఐపీఎల్ టిక్కెట్లు, రెండు సెల్ ఫోన్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు రమణ (బెంగళూరు), శామ్యూల్ (హైదరాబాద్)లు హైదరాబాద్-బెంగళూరు మ్యాచ్ టిక్కెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సర్కారు బడిలోనే చేర్చాలి

- నార్సింగి అంగన్‌వాడీ టీచర్లు
- చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-గండిపేట్

ఐదేండ్లు నిండిన చిన్నారులందరూ ప్రమోట్ కావడంతో వారిని సర్కారు బడిలోనే చేర్చాలని అంగన్‌వాడీ టీచర్లు, రాణి, అన్న పూర్ణ, పత్తి సుకన్య అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపా లిటీలోని 1వ, 4వ, 5వ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేండ్ల నుంచి ఐదేండ్ల వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకున్న చిన్నారులను ప్రభుత్వ బడిలో చే ర్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రమోటెడ్ సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు పత్తి సుకన్య, రాణి, అ న్నపూర్ణ, ఆయాలు, చిన్నారుల తల్లులు, చి న్నారులు పాల్గొన్నారు.

అక్రమాలకు చెక్..!

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐరిష్ నమోదు
- గతేడాదే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు
- విజయవంతం కావడంతో రాష్ట్రమంతా అమలు
- దళారీ వ్యవస్థ కట్టడికి సరికొత్త విధానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఐరిష్ విధానం తీసుకొచ్చింది. 2023-25 వర్షాకాలంలోనే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఐరిష్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేశారు. ఇక్కడ విజయవంతం కావడంతో ఈ ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్లకు పౌరసరఫరాలశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో ఆధార్ నమోదు, ఓటీపీ ద్వారా రైతుల నుంచి ధాన్యం సేకరించగా.. ప్రస్తుతం ఓటీపీతో పాటు ఐరిష్ విధానం అమలు చేస్తున్నారు. ఈ సరికొత్త విధానంతో దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

దళారులకు తావివ్వొద్దని..

గతంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే వారి ఆధార్ నెంబర్, బ్యాంక్ ఖాతాను ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే.. సదరు రైతు సెల్‌ఫోన్‌కు ఓటీపీ వచ్చేది. దీన్ని నమోదు చేసి, ధాన్యం కొనుగోలు చేసేవారు. ఈ క్రమంలో రైతుల పేరుతో వ్యాపారులు, దళారులు కూడా ధాన్యం విక్రయిస్తున్నట్టు గుర్తించిన అధికారులు, ఈ ఐరిష్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ధాన్యం విక్రయించే రైతులు ఖచ్చితంగా కొనుగోలు కేంద్రానికి రావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ధాన్యం తూకం చేసిన తర్వాత కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతుల ఐరిష్ తీసుకుంటున్నారు. అందుకు అవసరమైన ఐరిష్ యంత్రాలను అధికారులు అందుబాటులో ఉంచారు. ఇక కౌలురైతు విషయానికి వస్తే.. ఎవరి భూమిని కౌలుకు తీసుకున్నారనే వివరాలను ఏఈఓకు తెలియజేస్తే, ఏపీఎంఎఎస్‌లో నమోదు చేస్తారు. అనంతరం కౌలు రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించే అవకాశం కల్పిస్తారు.

పకడ్బందీ ఏర్పాట్లు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 25వేల టన్నుల ధాన్యం సేకరించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ మేరకు 12 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. దీంతో పాటు రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులను కూడా సిద్ధంగా ఉంచారు. జిల్లా వ్యాప్తంగా 6 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా.. అదనంగా మరికొన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



ఫైల్ ఫోటో

రూ.500 బోనస్‌పై స్పష్టత కరువు..

రైతులు ధాన్యాన్ని విక్రయించే సమయంలో క్వింటాకు రూ.500 అదనంగా బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీనిచ్చింది. ఇప్పుడిప్పుడే వంట చేతికి రావడం.. కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో రూ.500 బోనస్‌పై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువైంది. ధాన్యాన్ని విక్రయించాలా..? వద్దా అనే సంశయంలో రైతులు ఉన్నట్టు సమాచారం.

మేడ్చల్ జిల్లాలోనే పైలెట్ ప్రాజెక్టు

ఐరిష్ విధానం పైలెట్ ప్రాజెక్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనే మొదలైంది. ఇక్కడ విజయవంతం కావడంతో రాష్ట్రమంతా అమలు చేశారు. గతంలో ఆధార్, బ్యాంక్ ఖాతా, ఓటీపీ విధానంలో ధాన్యం సేకరణ జరిగింది. ఇక నుంచి ఐరిష్ విధానం అమలుల్లోకి వచ్చింది. ధాన్యాన్ని విక్రయించే రైతులు ఖచ్చితంగా కొనుగోలు కేంద్రానికి రావాలి. ఈ విధానంతో కొనుగోలు కేంద్రాల వద్ద దళారీ వ్యవస్థను నిర్మూలించవచ్చు.

– రాజేందర్, పౌరసరఫరాల అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

రాగిడి గెలుపు మల్కాజిగిరి అభివృద్ధికి మలుపు

- కార్పొరేటర్ బన్నాల గీతా
- రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



చిల్కానగర్ డివిజన్‌లో..

నవతెలంగాణ-ఉప్పల్

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు మల్కాజిగిరి అభివృద్ధికి మలుపు అని కార్పొరేటర్ బన్నాల గీతా అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లో బీరప్ప గడ్డ, బ్యాంకు కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ , కార్పొరేటర్ బన్నాల గీతా ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసగించిందన్నారు. అమలుకాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్నారుని, ఆరు గ్యారంటీలో ఏ ఒక్క పథకం తమ ఇంటికి చేరలేదని అంటున్నారన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ప్రతి ఒక్కరూ బాపు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ గంధం జోష్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం రామంతాపూర్ లోని గాంధీ నగర్, రాజేంద్రనగర్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోష్న మాట్లాడుతూ అందరివాడు, అందరికీ సుపరిచితుడు స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే మనందరికీ అందుబాటులో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తాక్, కుమారస్వామి, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, పురం శంకర్, పవన్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



రామంతపూర్‌లో..

నాచారం డివిజన్‌లో..

కాప్రా : మల్కాజిగిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీలలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో అభివద్ధి చెందిందని చెబుతున్నారని, ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారని తెలిపారు. ఎలాగైనా గెలవాలని ఆలోచనతో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసపుచ్చారని అన్నారు. నాచారం డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమా రు రూ. 100 కోట్లతో చాలావరకు అభివద్ధి కార్యక్రమాలు చేసిన ట్టు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల బాధలు అర్థం చేసుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. ఎన్నికల ముందు పటేల్ గుడ్డ చెరువులో గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడం జరిగిందని..కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత దోమల నుంచి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా హెచ్ఎంటి నగర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నాచారం డివిజన్‌లో..



మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలో..

మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలో..

మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీ చౌరస్తాలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని కరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు కోసం అహర్నిశలు కషి చేస్తూ, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాలరెడ్డి, సాయి కుమార్, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్, కత్తుల రాజ్ కుమార్, భూపతి అశోక్, ఎల్లయ్య చారి, బాలయ్య, రామకృష్ణ, జ్యోతి, లావణ్య, శారద, బస్తీవాసులు, బీఆర్ఎస్ డివిజన్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

డా.ఎ.ఎస్ రావు నగర్ డివిజన్‌లో టీఎస్ఐఐసీ కాలనీ రౌండ్ బిల్డింగ్ లయన్స్ క్లబ్ నుంచి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కసాం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ శ్రావణ్, రాములు, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



డా.ఎ.ఎస్ రావు నగర్ డివిజన్‌లో..

విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

ప్రతీ విద్యార్థి శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలని తద్వారానే ముస్ముందు అభివృద్ధి పథంలో దూసుకెళ్లగలరని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ శివకుమార్ అన్నారు. ఈసీఐఎల్‌లోని శ్రీ మేధా విద్యా మందిర్ హై స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం 2వ రోజు శిక్షణలో భాగంగా శాస్త్రీయ అవగాహనపై విద్యార్థులకు ఆయన బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వేళల రుజువుకు నిలబడే దాన్ని శాస్త్రీయ ఆలోచన అంటామన్నారు. ఒక్క విషయం ఏ ప్రదేశంలోనైనా, ఏ సమయంలోనైనా, ఒకేవిధమైన ఫలితాన్ని పొందగలిగే దాన్ని రుజువుకు నిలబడింది అనగలమని.. దానిని శాస్త్రీయ ఆలోచన అంటామన్నారు. మూఢనమ్మకాల వ్యతిరేకతే శాస్త్రీయ ఆలోచన అని చెప్పారు. మనకు వర్షాలు ఎలా పడతాయి అనే విషయం ప్రతీ విద్యార్థికి తమ పాఠ్యాంశాల ద్వారా తెలుసు కానీ నేటికీ వర్షాలు సరిగ్గా పడకపోతే కప్పలకు పెండ్లీలు చేయడం, గాడిదలను ఊరేగించడం వంటి మూఢనమ్మకాలను నమ్ముతున్నారన్నారు. మనం పర్యావరణాన్ని నాశనం చేస్తూ అడవులను నాశనం చేస్తూ వాతావరణంలో అనేక మార్పులను మనమే కల్పిస్తూ వర్షాలు రాకుండా బాధ్యులం అవుతున్నామన్నారు. కానీ వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనకు నేర్పినా చెప్పకుండా ఈ మూఢనమ్మకాలను ఇంకా నమ్మడం అవివేకం, అశాస్త్రీయం అన్నారు. వీటిని అరికట్టాల్సిన అవసరముందని చెప్పారు అలానే వర్షాల కోసం అడవులను పెంచడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం తెలిపేది శాస్త్రీయ విజ్ఞానం అన్నారు. మూఢనమ్మకాలను ప్రజల్లో విద్యార్థుల్లో తొలగించేందుకే జనవిజ్ఞాన వేదిక గత 34 సంవత్సరాలుగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో చైతన్యాన్ని పెంచుతోందన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోశాధికారులు టి శ్రీనివాస్, జెన్నీ, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, కాప్రా మండల ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో రామానుజం వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాసన్ రామానుజం 104వ వర్ధంతి కార్యక్రమం ఈసీఐఎల్ కమలానగర్ ఆఫీసులో గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా శ్రీ రామానుజన్ చిత్రపటానికి ప్రముఖ కళాకారులు బొమ్మగాని రుక్కయ్య , సామాజిక ఉద్యమ నేత జి శివరామకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 19వ శతాబ్దంలో గణిత శాస్త్ర రంగంలో ఎన్నో ఆవిష్కరణలకు కారణభూతమైన శ్రీ శ్రీనివాసన్ రామానుజం చేసిన కృషి ప్రపంచానికి కొన్ని వందల సమస్యలకు పరిష్కారాన్ని చూపిందని అధ్యక్షుడు యాదగిరిరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేకే ప్రసాద్ మాట్లాడుతూ రామానుజం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు అని అన్నారు.. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడని చెప్పారు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడని... రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి, అప్పటి దాకా ఎవరూ పరిచయం చేయనివి, దానికితోడు వాటిని రామానుజన్ సమర్పించిన విధానం కూడా విభిన్నమైనదన్నారు. 1913లో ఆయన ఇంగ్లండ్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పనిచేసే జి. హెచ్. హార్డీ అనే గణిత శాస్త్రవేత్తను ఉత్తరాల ద్వారా సంప్రదించాడని తెలిపారు. అతని పనిని చూసి ముగ్ధుడైన హార్డీ రామానుజాన్ని కేంబ్రిడ్జికి ఆహ్వానించాడని... శ్రీనివాస రామానుజన్ జీవించింది 33 సంవత్సరాల అయినా గణిత శాస్త్రంలో ఎంతో కృషి చేయగలిగారని అన్నారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి జీవితానికి ఉన్న అనుబంధాలను శ్రీమన్నారాయణ, బొమ్మగాని రుక్కయ్య, గొడుగు యాదగిరిరావు, శారద తదితరులు వివరించారు. కార్యక్రమంలో జి శివరామకృష్ణ, లక్ష్మయ్య, లింగస్వామి, రుక్కయ్య,బంగారు నర్సింగరావు, శారద, శోభ, ఉన్ని కృష్ణన్, కోమటి రవి, పి బి చారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత బండాల సత్యనారాయణ మృతి

- నివాళ్లర్పించిన సీపీఐ జిల్లా నేతలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

సీపీఐ సీని యర్ నాయకుడు, ఏఐటీయూసీ కార్మిక నాయకుడు, ఆర్టీసీ మాజీ ఉద్యోగి బండాల సత్యనారాయణ (70) అనారోగ్యంతో శుక్రవారం యాప్రా ల్ లోని తన నివాసంలో కన్నుమూశారు. విషయం తెలిసిన వెంటనే సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.ఎచ్.దశరథ్, రొయ్యల కృష్ణమూర్తి, తోటపల్లి శంకర్, సీపీఐ అల్వాల్ మండల కార్యదర్శి కె.స హదేవ్, మల్కాజిగిరి మం డల కార్యదర్శి టి.యాద య్య గౌడ్, ఆల్వాల్ మండల సహాయ కార్యదర్శి పి.చంద్రయ్య తదితరులు.. మృతుని నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. పార్థివ దేహంపై సీపీఐ జెండాను కప్పి, జోహార్లు అర్పిం చారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశ రథ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ బండాల సత్య నారాయణ సీపీఐలో చేరి 40 సంవత్సరాలు అయిందని తెలిపారు. పార్టీ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన అహర్నిశలు పని చేశారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన శ్రమ జీవి అని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకు న్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేస్తూ వారికి మనోధైర్యం కల్పించాలని కోరుకున్నారు. సీపీఐ మండల నాయకులు నరేంద్ర చారి, బి.యాద గిరి, ఆర్. వెంక టేష్ గౌడ్, బాబు, వై.వెంకటేష్ తది తరులు ఉన్నారు.

సీఎంపై ఎనలేని అభిమానం



ఒక్కో వ్యక్తికి ఒక్కో నాయకుడంటే ఎనలేని ఆదర అభిమానాలు ఉంటాయి. కాగా మేడ్చల్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన జక్కుల సాయికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎనలేని అభిమానం. సీఎం పై ఉన్న అభిమానంతో తన బైక్ కు సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఉన్న స్టిక్కర్ ను అతికించుకొని ప్రతిరోజు ఉదయం ఆ స్టిక్కర్ ను శుభ్రం చేస్తూ తన అభిమానాన్ని చాటుకుం టున్నాడు. గ్రామస్తులు సైతం రేవంత్ రెడ్డి పై అంత అభిమానమా అంటున్నారు. నవతెలంగాణ-మేడ్చల్



కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ అయ్యప్ప కాలనీలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతుశ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు లభిస్తాయన్నారు. పేదోడి రొట్టె మీద పన్నువేసి ధనవంతులకు దోచిపెట్టే ప్రభుత్వం కాదు కావాల్సింది... పేదోడి ఆకలి తీర్చి వారి అభ్యున్నతికి కషి చేసే ప్రభుత్వం కావాలి అన్నారు.అందుకే ఈసారి దోపిడి ద్రోహం చేసే బీజేపీ పోతుంది ప్రజలు సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మల్కాజిగిరి అడ్డ కాంగ్రెస్ గడ్డగా నిరూపించాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో కాసుల పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి,బొడిగా ప్రభు గౌడ్ ,బత్తుల శ్రీకాంత్ యాదవ్, అయ్యప్ప కాలనీ, వెంకట్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు రాయగిరి నర్సింహ,మొగిల్లి పెంటేష్,రాజు గౌడ్, మహిళ నాయకురాళ్లు పుష్పలత, నవనీత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జేజే నగర్‌లో కాంగ్రెస్ నేతల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- నేరేడ్ మెట్

కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరు తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే, పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఇన్ ఛార్జ్ మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకు లు జేజేనగర్‌లో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. 'చేతి' గుర్తుకు ఓటు వేసి సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్కాజి గిరి గడ్డ, కాంగ్రెస్ అడ్డా అన్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వ రూ అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు నుంచి మంచి ఆద రణ వస్తున్నదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల ఆద రణతో ఈ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని వారు ధీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఊర్వశి బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ రద్దు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్‌లోని ఊర్వశి బార్ అండ్ రెస్టారెంట్ ను బేగంపేట ఎక్సైజ్ పోలీసులు మూసివేయించారు. ఇటీవల బార్‌లో అశ్లీల నృత్యాలు చేస్తుండగా 30 మంది అమ్మాయిలతో పాటు 60మంది కస్టమర్లని పోలీసులు పట్టుకున్నారు. తాజాగా, ఆ బార్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి లైసెన్సును రద్దు చేయించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ లోని శిల్పా నగర్ కాలనీ లో నిర్మించిన శ్రీ వేంకట మరకత చంద్రమౌళీశ్వర హనుమాన్ దేవస్థానం లో శ్రీ స్వామి వార్ల, అమ్మవార్ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపనా కార్యక్ర మాన్ని వేద పండితులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శివ కళ్యాణం వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణం లో ఆలయ ఛైర్మెన్ గూడూరు ఆంజనేయులు గౌడ్ దంపతులు , కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుచున్న వారిలో... శివాలయం ,శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహెూత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , నాగారం మున్సిపల్ ఛైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

స్టేట్ ర్యాంకర్ హన్సికను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఇంటర్ సీనియర్ ఫలితాల్లో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్‌కు చెందిన రామినేని హన్సికను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి నారాయణ గర్ల్స్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న హన్సిక (993/1000) మార్కులు సాధించింది. అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయిలో రావడం సంతోషమని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషాచారి, హన్సిక తండ్రి వెంకట్రామయ్య (వెంకట్) వేణు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం కూకట్ పల్లిలోని ప్రశాంత్ నగర్ కోర్టులో న్యాయవాదులను కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌లు, ఈ సందర్భంగా వారు న్యాయవాదులతో ఈ ఎన్నికల్లో తమకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అందుకు న్యాయవాదుల నుంచి మంచి స్పందన వచ్చిందని, బీజేపీ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని న్యాయవాదులు తెలిపినట్టుగా వెల్లడించారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం పోయింది



- కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో నాలుగు నెలల్లోనే ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పోతుందని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్, విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ డివిజన్ పరిధి గురుమూర్తి నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా రాజకీయాలకతీతంగా ప్రజాసేవలో నిమగ్నమై ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించిన నాయకుడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి అని అన్నారు. మరోపక్క ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి పదవుల కోసం పాకులాడే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక వర్గాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లే అధికంగా ఉన్నారని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకులు కావాలి కానీ, పదవుల కోసం పాకులాడే నాయకుడు అవసరమా అని ఇలాంటి నాయకులను మే 13న జరిగే ఎన్నికల్లో ఓడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్, పాల్గొన్నారు.

తవ్వేసిన సర్వీస్ రోడ్డు వినియోగంలోకి తెచ్చే దెప్పుడు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముంబాయి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వివేకానంద నగర్ కాలని ఉషా ముళ్ల పూడి కమాన్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి, వివేకానంద నగర్ కమాన్ వరకు ఉన్న సర్వీస్ రొడ్డును ప్రోక్లెయిన్‌తో పెకిలించి, తొలగించిన వ్యర్థాలను అక్కడే ఉంచి, రోడ్డు నిర్మాణం వైపు చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై వాహన దారులు, స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. షాపింగ్ మాల్ యజమాన్యాలు ఆక్రమించుకుని తమ అవసరాలకు వినియోగించు కోవడం వల్ల, ప్రజలకు ఉపయోగపడాల్సిన సర్వీస్ రోడ్డు ప్రజా వినియోగంలో లేదని, పలు పత్రికల్లో వార్తలు రావడం, పలువురు నాయకుల ఫిర్యాదుల మేరకు.. కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు, సర్వీస్ రోడ్డును పూర్తిగా పెకిలించి, వ్యర్థాలను సైతం అక్కడే వదిలేసి, రోడ్డు నిర్మాణం చేయడం మర్చిపోయిన అధికారులు. సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల, పెకిలించిన రోడ్డు వ్యర్థాలు, మట్టి కుప్పలు, రోడ్డుపై ఉండిపోవడంతో, అటుగా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు, షాపింగ్ మాల్‌ల ముందు యధావిధిగా కొనసాగుతున్న అక్రమ పార్కింగ్‌లతో మళ్ళీ మొదటికొచ్చిన సమస్య.. కావున తవ్వేసిన రోడ్డును వెంటనే నిర్మించి, సర్వీస్ రోడ్డుతో పాటు ఫుట్ పాత్‌ను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ గెలుపు అభివృద్ధికి మలుపు



- పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాంటిదని సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను ఉపేక్షించబోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్‌లో పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టవద సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లా డుతూ మల్కాజిగిరి పార్లమెంటు నియోజక వర్గంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. డివిజన్ నాయకులు ప్రతీ ఒక్క కార్యకర్తను కలుపుకుని పోవాలని, విభేదాలను విడిచి పెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందరిని కలుపు వెళ్లాలన్నారు. ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు. పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా శ్రేయస్సు కోరే మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని టి.అంజయ్య నగర్ నుంచి నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ పగుడాల శీరిష బాబురావులు పాల్గొని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, ఖాజా పాషా, ఫయాజ్, యాధుల్, ఖదీర్, గౌస్, సప్పిడి శ్రీనివాస్ రావు, రవీందర్, సమీర్, థౌఫిక్, అనితా శ్రీపాద, సావిత్రి, స్వప్న, అన్నపూర్ణ, పద్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

పరదా మాటున పొంచి ఉన్న ప్రమాదం



- నాలా పై రేలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికుల వినతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్, ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలో, జగద్గిరిగుట్ట నుంచి భాగ్యనగర్ కాలని వెళ్ళే రహదారిలో, ఎస్ఎస్‌డి స్కూల్ సమీపంలో ఉన్న నాలా వంతెన ఎడ్జ్‌లో, రేలింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉండటం దాని పై పరదాలు ఏర్పాటు చేయడం ఆ పరదాల మాటున అటుగా ప్రయాణించే వాహన దారులకు ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి నాలా పై రేలింగ్ నిర్మాణం చేపట్టి వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నాలా పై సన్నటి కంచే ఏర్పాటు చేయడంతో, అటుగా వెళ్ళే వాహన దారులు చెత్త వేస్తున్నారని, జీహెచ్ఎంసి సిబ్బంది, పరదా ఏర్పాటు చేశారు. అయితే ఆ వంతెన ప్రారంభంలో రేలింగ్ లేకుండా ఉండటం, అది పూర్తిగా ప్రమాదకరంగా మారింది, అటుగా వెళ్లే వాహన దారులు ఏ మాత్రం ఆదమరిచి ప్రయాణించినా కాలువలో పడిపోయే ప్రమాదముంది. కావున జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి, వంతెన పై రైలింగ్ నిర్మాణం పూర్తి చేసి వాహనదారులను ప్రమాదాల బారి నుంచి రక్షించాలని స్థానిక ప్రజలు కోరారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం



- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకై వివేకానంద నగర్ డివిజన్, రిక్షా పుల్లర్స్ కమ్యూనిటీ హాల్ దగ్గర, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి కరపత్రం అందజేసి, కారు గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని, ఆర్‌పి కాలనీ వాసులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలను మరవద్దు..



- విద్యతోనే పిల్లల్లో జ్ఞాన జ్యోతి వెలిగించవచ్చు
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ (రాజీవ్ గృహకల్ప) వద్ద దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అక్షర జ్యోతిని వెలిగించడం ద్వారానే జ్ఞాన జ్యోతి వెలుగుతుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల త్యాగాల ఫలితమే నేటి మన జీవన గమనమన్నారు. అటువంటి మహనీయులను ఎన్నటికీ మర వద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, నిర్వాహకులు గౌనీ శంకర్, తారా సింగ్, కరాటే శీను, కుమార్, జేమ్స్, గట్టు అశోక్, వీరేశం, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు సైనికుల్లా పని చేద్దాం



- కార్పొరేటర్ కోలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేద్దామని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధి పలు బస్తీల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందజేస్తూ గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ హయంలోనే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీఆర్ఎస్ నాయకులు వేణు యాదవ్, ఇందిరా గౌడ్, మనోజ్, విట్టల్,పాపులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 25,50,000 పట్టుకున్న పోలీసులు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ రూ. 25,50,000 డబ్బును రవాణా చేస్తున్న ఓ వాహనాన్ని సైబరాబాద్ ఎస్ఓటీ బాలానగర్ టీమ్, కేపీహెచ్‌బీ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ ధృవీకరణ క్యూర్ కోడ్ గానీ, ఏ ఇతర అనుమ తులు లేకుండా డబ్బును వైటర్ పీవీసీ క్యాష్ లాజిస్టిక్స్ వాహనం (టీఎస్ 09యుడి 2154) లో రవాణా చేస్తుండ డంతో శుక్రవారం సైబరాబాద్ ఎస్ఓటీ బాలానగర్ టీమ్, కేపీహెచ్‌బీ పోలీసులు జేఎన్‌టీయూ ప్రధాన రహదారి వద్ద వాహనాలను తనిఖీలలో పట్టుకుని రూ.25,50,000ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేపీహెచ్‌బీ పోలీసులు విచారిస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలి: కార్పొరేటర్లు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ డివిజన్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

129 - సూరారం కాలనీ డివిజన్‌లో...

129 - సూరారం డివిజన్ పరిధిలో హేమలత సురేష్ రెడ్డి, పలు కాలనీలలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, గడిచిన నాలుగు నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని బాగు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

131- కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో...

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాతం, ఎన్నికల ప్రచారం నిర్వహించి కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాన్ని గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ఎన్ని ప్రజలకు వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని సూచించారు.

127 - రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో...

127 - రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనిలలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ నాయకులతో కలిసి ముమ్మర ప్రకారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి సంక్షేమ పథకాలు అన్ని బంద్ అయ్యాయని, సంక్షేమ పథకాలను తిరిగి పునః ప్రారంభించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడే నాయకుడిని గెలిపించాలి. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టా భూమిలో కబ్జాకు పాల్పడడంతో భూ వివాదం

- కుటుంబీకులు లేని సమయంలో కిరాయి మనుషులను రప్పించి దౌర్జన్యం చేస్తున్నారంటూ కబ్జాదారులను అడ్డుకున్న మహిళలు.
- ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం
- కబ్జాదారులు, పోలీస్‌లు కుమ్మక్కై కావాలనే వేధిస్తున్నారంటూ బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన..
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం



నవతెలంగాణ-దుండిగల్

ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలం పరిధిలో కానరాని భూ వివాదాలు ఔటర్ రింగ్ రోడ్డు పుణ్యమా భూముల రేట్లు కోట్ల రూపాయలు పలకడంతో గతంలోని గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌గా మారడంతో సుమారు 8 సంవత్సరాల కాలంగా ముఖ్యంగా దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో భూ వివాదాల పంచాయతీలకు కేరాఫ్ అడ్రస్‌గా నిత్యకృత్యంగా మారింది అనడంలో సందేహం లేదు. తాజాగా మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లపూర్‌లో మరో సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాగిల్లపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్.235 లోని 4 ఎకరాల స్థలాన్ని గాగిల్లపూర్ గ్రామానికి చెందిన మోర భూమి సాయిలు 1989 లో అదే గ్రామానికి చెందిన మహమ్మద్ కరీముద్ది నుంచి కొనుగోలు చేసాడు. నంబర్ ఏ/2029/89 ప్రకారం 725 రూపాయల స్టాంపు డ్యూటీతో అప్పటి కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేశారు. అప్పటి నుంచి ఆయన తదనంతరం కుమారులు మోర మల్లేష్, మోర అశోక్, మోర యాదయ్య, మోర గోపాల్‌లు పేరిట డాక్యుమెంట్స్ ఉన్నాయి. అదే సర్వే నంబర్‌లో ఉన్న మిగతా 2 ఎకరాల 15 గుంటల స్థలాన్ని నగరానికి చెందిన అల్వాల్ రెడ్డి 2023లో కొనుగోలు చేసాడని ఈ స్థలం వివాదంపై సర్వేయర్ సైతం సర్వే చేయడం2024 లో జరిగింది. గాగిల్లపూర్‌లో ఎకరా పొలం 20 కోట్లకు పైగా పలుకుతుండడం, కొన్న స్థలంలో రోడ్డు వెడల్పు రూపంలో కొంత వెళ్లడంతోనే ఇరువురి మధ్య వివాదం చోటు చేసుకుంది.ఈసర్వే అనంతర స్థలం తగ్గడంతోనే అల్వాల్ రెడ్డి మా పొలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మోర భూమి సాయిలు కుమారులు బొందల గడ్డ ను వేరే వ్యక్తులు కబ్జా నివారించడం విషయంలో తగాదాతో జైలుకు వెళ్లడంతో ఇదే అదనుగా బావించన సదరు వ్యక్తులు స్థానిక పోలీస్‌ల సహకారంతో 30 మంది గుండాలతో గ్రామంలో హల్చల్ చేస్తూ షెడ్లను తొలగించి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. జైలు నుంచి వచ్చాక సమస్యను పరిష్కరించుకుందామని మహిళలు అడ్డుకున్న వినకపోవడంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. చివరకు పెట్రోలింగ్ పోలీస్‌లు వచ్చి సర్దిచెప్పడంతో కొంతమేరకు గొడవ సద్దుమనిగింది.

బాధిత కుటుంబ సభ్యుల మహిళల ఆరోపణ

ఇంటి మగవాళ్లు ఒక్కరోజు ముందే తగాదాతో జైలుకు వెళ్లడం పోలీసులకు సైతం తెలిసిందేనని, ఈ సమయంలో అల్వాల్ రెడ్డి అనుచరులతో మరి కొంతమంది కూలీలను సైతం తెచ్చుకొని కబ్జాకు ప్రయత్నించడం పోలీసులు సైతం ఈ వివాదంతో ఇక్కడికి పెద్ద ఎత్తున తరలి రావడం న్యాయం చేయవలసిన పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు కనబడుతుందని బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు.

ఆదర్శంగా నిలిచిన శ్రీ ఆదర్శ్ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచిన ,కూకట్ పల్లి శ్రీ ఆదర్శ్ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులందరూ కూడా మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సంతోషం వ్యక్తం చేసిన కళాశాల డైరెక్టర్ విష్ణు వర్ధన్ రావు, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జె హర్శిక్ 470 కి 467,చంద్ర బిందు 467, బి. ఐశ్వర్య 465, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 1000 మార్కులకు గాను, కే.అక్షయ 990 ,మౌనిక 961, ఫణీంద్ర 960 సాధించారు. ఈ సందర్భంగా కాలేజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రుల, సమక్షంలో పుష్ప గుచ్ఛం అందించి, అభినందించిన కాలేజ్ యాజమాన్యం, మా కళాశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని ఉన్నత స్థానాల్లో చూడాలనే లక్ష్యంతో, సమాజంలో విద్యార్థులు మంచి గుర్తింపు పొందాలని, విద్యార్థులకు విద్యనందించడంలో నిష్ణాతులైన అధ్యాపకులను ఏర్పాటు చేసుకుని మా కళాశాల ముందుకు సాగుతుందని తెలిపారు. అలాగే కూకట్‌పల్లి బ్రాంచ్‌తో పాటుగా, ఎస్ ఆర్ నగర్, అల్వాల్,నారాయణ గూడ, సికింద్రాబాద్‌లలో ఉన్న తమ విద్యాసంస్థలు సైతం ఉత్తమ ఫలితాలు సాదించాయని, ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సారించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నట్టుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విష్ణు వర్ధన్‌తో పాటు, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో నివేదిత పాదయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో అధ్యక్షతన శుక్రవారం కంటోన్మెంట్ టిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి నివేదిత బోయినపల్లిలో ప్రచారం చేశారు. సెవెల్ టెంపు ల్, చిట్టిరెడ్డి కాలనీ, చిన్న తోకట్ట, నక్కలపల్లి బస్తీల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్య ర్థించారు. ఈ సందర్భంగా జై బీఆర్ఎస్ అంటూ నినదించారు. అప్పటికీ, ఇప్పటికీ..ఎప్పటికీ సాయన్న కుటుంబానికే సంపూర్ణ మద్దతు ఉంటుందని బస్తీల లోని ఓటర్లు ప్రకటించారన్నారు. మాజీ ఉపాధ్యక్షుడ జక్కుల మహేశ్వర్‌రెడ్డి అభ్యర్థిని ఇంటింటికీ తిరిగి పరిచయం చేశారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-బంజారాహిల్స్

తాగుడు విషయంలో భార్యతో జరిగిన గొడవతో మనస్థాపానికి గురయిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎన్‌బీటీనగర్‌లో నివాసం ఉంటున్న దేరంగుల చిరంజీవి(35)కి భార్య వసంతతో పాటు ఇద్దరు పిల్లలున్నారు. గత కొంతకాలంగా చిరంజీవికి, భార్య వసంతకు మధ్యన తరచూ గొడవలు జరుగుతున్నాయి. రోజూ తాగివస్తున్న భర్తను మందలిస్తుండడంతో గొడవలు పెద్దవయ్యాయి.నాలుగురోజుల క్రితం పిల్లలను బాబాయి రంగస్వామి సొంతూరైన అనంతపురం తీసుకువెళ్లాడు. కాగా రాత్రి 8గంటలకు మరోసారి మద్యం సేవించి ఇంటికి వచ్చిన చిరంజీవితో భార్య వసంత గొడవకు దిగింది. మాటామాటా పెరగడంతో ఆగ్రహంతో వసంత ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయింది. రెండు గంటల తర్వాత ఇంటికి వచ్చి చూడగా భర్త చిరంజీవి చీరతో ఉరేసుకుని కనిపించాడు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'సికింద్రాబాద్' అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి
- తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోతెశోభన్ ్డి



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తార్నాక, మాణికేశ్వర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే.. అక్కడ కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనుకూలం అవుతుందని తద్వారా ఈ ప్రాంతం కేంద్ర నిధులతో అభివృద్ధిలో దూసుకెళ్తుందని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి ఓటర్లనుఅభ్యర్థించినకోరారు. ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టాలని ఓటర్లను కోరుకుంటున్నట్లు చెప్పారు. అధికా రంతో పాటుగా అటు కేంద్రంలో కాంగ్రెస్‌కు అధికారం దక్కితే దేశఅభివృద్ధి, ప్రగతిలో దూసుకెళ్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మె ల్యే అభ్యర్థి ఆడేం సంతోష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్‌నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంకేనగర్‌లో రూ.50 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం చేపడతాం



- వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి
- దానం నాగేందర్

నవతెలంగాణ-ఓయూ

మాణికేశ్వరినగర్ వాసుల అభ్యర్థన, ఆరోగ్య సంరక్షణ కోసం త్వరలోనే ఇక్కడ రూ.50 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం చేస్తామని, బస్తీ కార్మికులతోనే నిర్మాణం చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం ఆయన తార్నాక డివిజన్ మనికేశ్వరినగర్ శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ నూతన భవనాన్ని సొసైటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నేను మాట ఇస్తే తప్పనని అందుకే నగరంలో 6సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని, ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంపై పూర్తిస్థాయిలో నాకు అవగాహన ఉందని, ఆరోగ్య మంత్రిగా అనేక సేవాలు అందించా"న్నారు. ఇక ఖైరతాబాద్‌లో గల్లి కొక బస్తీడవాఖాన ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. వడ్డెరలు ఆత్మగౌరవం తో పాటుగా శ్రమకు మారుపేరు అన్నారు. ఎంపీ నిధులు కనీసం ఖర్చు చేయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఓడించాలని సూచించారు. త్వరలోనే వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని, సీఎం సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొంత నిధులతో సొసైటీ ఏర్పాటు చేసుకున్న శ్రీరామ గండికోట సొసైటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కంటెస్టెడ్‌మ్మెల్యే అదం సంతోష్ కుమార్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, కార్మికనేత మోతె శోభన్‌రెడ్డి, అమర్నాథ్‌గౌడ్, ఎస్.బ్రహ్మాజీ, సందీప్‌రాజ్, కొండల్ వేకటేశ్వర్లు , అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

10 ఏండ్లలో 30శాతం దేశ స్థూల జాతీయోత్పత్తి



- ఎంచుకున్న రంగాల్లో నిత్యం నూతన అన్వేషణ ఉండాలి
- నీతి ఆయోగ్ సభ్యులు, డీఆర్డీఓ మాజీ డీజీ పద్మభూషణ్ డాక్టర్ విజయ్‌కుమార్ సారస్వత్



నవతెలంగాణ-ఓయూ

పదేండ్లలో దేశస్థూల జాతీయోత్పత్తి 30 శాతం పెరిగిందని నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీఓ విశ్రాంత డీజీ, పద్మ భూషణ్ డాక్టర్ విజయ్ కుమార్ సారస్వత్ అ న్నారు. సమాజాభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రాలు చోదకశక్తిగా ఉంటాయని అదే సందర్భంలో ఎదురయ్యే సవాళ్లకు పరి ష్కారం చూపాల్సిన బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ 107వ, ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం ఠాగూర్ ఆడిటోరియంలో ప్రసంగించిన వీకే సారస్వత్ ఉస్మానియా విద్యార్థిగా గర్వపడుతున్నానని అన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, విజ్ఞానాభివృద్ధి తీరుతెన్నులను ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాతీయ భద్రత అత్యంత ప్రధానమైన విషయమని, రక్షణరం గంలో 1974 నుంచి నేటి వరకు సాధించిన విజయాలను పంచుకున్నారు.కళాశాలల్లో కేవలం విద్యా ప్రయాణం మాత్రమే ఉంటుందని, ఎంచుకున్న రంగంలో లోతైన పరిశోధనలు, నిత్యం కొత్తవిషయాల అణ్వేషణ దిశగా సాగాలని విద్యార్థులకు సూచించారు. దేశ సమగ్ర అభివృద్ధి, సవాళ్లను అధిగమించేందుకు విద్యాసంస్థలతో కలిసి పరిశ్రమలు, లాబొరేటరీలు పరిశోధనలను మరింత పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అభివృద్ధితో పాటు సమాజ అవసరాలు, ఉద్యోగ కల్పన దిశగా ప్రణాళికలు ఉండాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే దిశగా నూతన జాతీయ విద్యావిధానం 2020 అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా రంగానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం భీష్మపితామ హుడి లాంటిదని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి, ఓయూ పూర్వ విద్యార్థి బుర్రా వెంకటేశం అభివర్ణించారు. విద్యారంగాని ఓయూ చేస్తున్న కృషిని కొనియాడిన ఆయన మరింత బాధ్యతతో అన్ని రంగాల్లోనూ ఓయూ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. స్వతహాగ ఉండే అభిరుచులకు సానపెట్టడం ద్వారా ఎంచుకున్న రంగంలో రాణించవచ్చని అమెరికాలోని ఇమాజియా కార్పొరేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ, ఓయూ పూర్వ విద్యా ర్థి వీణ గుండవల్లి అన్నారు. ఓయు వీసీ రవిందర్ మా ట్లాడుతూ ఓయూ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. మూడేండ్లలో ఓయూలో చేపట్టిన సంస్కరణలను వివరించారు. మరో 20ఏండ్లకు సరిపడా మౌళిక వసతులు కల్పించామని పరి శోధనలు, నైపుణ్యాల పెంపుకోసం చేపట్టిన చర్యలను వెల్లడించారు. యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అన్ని రంగాల్లోనూ సమాజానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. ఓయూ 107వ ఆవిర్భావ వేడుకలను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని కల్చరల్ కమిటీ చైర్మన్ ప్రొ. సూర్య ధనుంజయ్, ప్రొ. కృష్ణ చైతన్య, ప్రొ. మాధవి సమన్వయం చేశారు. ఈ కార్య క్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, విభాగా ధిపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థు లు,ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సర్వే

నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎం.పీ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. సీనియర్ నాయకులు మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా, మరోసారి కేంద్ర మంత్రిగా ఒక పర్యాయం ఎమ్మెల్యేగా పనిచేశారు. ఈసారి కూడా ఎంపీ టికెట్ కానీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పార్టీని కోరినప్పటికీ పార్టీ తన అభ్యర్థనను తోసుపుచ్చారని, అందుచేతే తాను మల్కాజగిరి ఎంపీ అభ్య ర్థిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్థానానికి రెబెల్ అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు సర్వే సత్యనారాయణ ఈ సంధ్బంగా తెలియజేశారు.

మెట్టుగూడలో జోరుగా పద్మారావు ప్రచారం

- అసెంబ్లీ ఎన్నికల్లో వలే భారీ మెజారిటీతో గెలిపించాలి : పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడా డివిజన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జి కిషోర్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీతతో కలిసి డీబీఆర్, ఎస్‌వీఎస్‌గల్లీ, పాండవుల బస్తీ, దూదిబావి, పార్థివాడ, చింతబావి, పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ మెట్టుగూడా డివిజన్‌లోని ప్రతి గడపలో ఓటర్ల నుండి విశేష స్పందన వస్తుంది.మీరు ప్రచారానికి రాకపోయినా మా ఓటు మీకే వేస్తామని ఓటర్లు నాకు తెలు పుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో మెట్టుగూడా డివిజన్‌ని ఎంతో అభివృద్ధి చేసానన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఏ విధంగా అయితే భారీ మెజారిటీతో గెలిపించింద్రో అదే ఉత్సాహం తో పార్లమెంట్ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్‌కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర్ గౌడ్, కిరణ్ గౌడ్ , కార్పొరేటర్లు లింగాని లక్ష్మీ ప్రసన్న , సామల హేమ,కంది శైలజ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ ప్రాక్టీసెస్‌పై సెమినార్

- కామర్స్ సెమినార్‌లో పాల్గొన్న నగర సీపీ



నవతెలంగాణ-ఓయూ

ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్, డైమెన్షన్ అండ్ డైరెక్షన్స్ ఫర్ ఎక్స్‌పోర్ న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య శాఖ, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచ్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీసు కమిషనర్ కె. శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.ఆర్. లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్, రిజిస్టార్ ప్రో. పి. లక్ష్మీ నారాయణ, చైర్మెన్ ఐఏఏ హైదరాబాద్ బ్రాంచ్ డి.ఓబుల్ రెడ్డి , సిఏడి. ప్రేవమ్‌నాథ్, సీనియర్ ప్రొఫెసర్ కామర్స్ హెడ్ ప్రొ.డి. చెన్నప్ప, డైరెక్టర్, ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, సెమినార్ కన్వీనర్, జనరల్ సెక్రటరీ, తదితరులు సెమినార్‌లో పాల్గొన్నారు. వాణిజ్య శాఖ నిర్వహించిన సెమినార్కు వాణిజ్య శాఖకు చెందిన ఇతర అధ్యాపకులు, పరిశోధనా పండితులు, పరిశోధనా పర్యవేక్షకులు హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో అకౌంటింగ్, మారుతున్న ప్రకృతి దృశ్యంపై వాణిజ్య విభాగం అధిపతి సీనియర్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప నొక్కి చెప్పారు. సీపీ కె.శ్రీనివాస్‌రెడ్డి, మాట్లాడుతూ ఐపీఎస్ ప్రభుత్వ సంస్థలు, సైబర్ నేరాలలో సాంకేతిక సమైక్యత స్థితి గురించి అవగాహన కల్పించారు.సెమినార్ కన్వీనర్ ప్రొ. జి.నరేష్‌రెడ్డి తన సందేశంలో ఆర్థిక నివేదికల నాణ్యతను ఆటోమేట్ చేయడం, క్రమబద్ధీకరించడం, మెరుగుపరచడంలో సాం కేతికత పాత్ర యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. టీఎస్సీహెచ్ఇ చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, అకౌంటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ యొక్క అనువర్తనం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి ఉపయోగం కోసం ఉపయోగించాలని విద్యార్థులను కోరారు. మార్కెట్ యొక్క ప్రస్తుత అవసరాలను తీర్చడానికి వివిధ విద్యా నేపథ్యాల విద్యార్థులను కామర్స్ కోర్సులో చేరడానికి అనుమతించడంలో విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలు గురించి ఓయూ వీసీ ప్రో.డి.రవీందర్ తెలి యజేశారు. రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ పి. పురుషోత్తంరావు సర్ అభినందించారు. సాంకే తిక సెషన్-1 ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ కరికులం తరువాత సెషన్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇంద్రకాంతి శేఖర్ ప్రసంగించారు. వక్తలను పరిచయం చేశారు. సీనియర్ ప్రొ.ఎం.యాదగిరి, విజయ్ తోటపల్లి వాణిజ్య పాఠ్యాంశాల్లో అభివృద్ధి అవసరం గురించి మాట్లాడారు. సెషన్ యొక్క పేపర్ ప్రెజెంటేషన్లు, సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ జి. నరేష్‌రెడ్డి ముగింపు ఉపన్యాసముతో ముగిసింది.

బోరబండ నాటుకో ప్రభుత్వ కళాశాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థినులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బోరబండలోని నాటుకో జూనియర్ కళాశాలలో కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఇంటర్-2024 ద్వితీయ సం.చదువులో ప్రతిభ కనబరచినసైట్-త్రీ, బోరబండ నివాసి బేబీ,ముస్కాన్ ఉన్నీసా (సీఈసీ) గ్రూంలో 948 మార్కులతో కాలేజీ మొ దటి స్థానంలో, రహ్మత్‌నగర్, శ్రీరామ్‌నగర్ నివాసి బేబీ.మోహమ్మదీ బేగం ఎంఈసీ గ్రూపులో 943 మా ర్కులతో 2వ స్థానంలో నిలిచారు. బోరబండ రాజ్ నగర్ నివాసి నారాయణ కాలేజీ విద్యార్థిని శ్రీహర్షిత ఇంటర్ ఫస్ట్‌ఇయర్‌లో 438 మార్కులు సాధించడంతో, బోరబండ కార్పొ రేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ వారికి అభినందనలు తెలుపుతు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింహా రసాల, మహెష్ కాసుల, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలోని శ్రీ పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్ బస్తీలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యక్తిగత నిధులతో పునర్నిరించిన శ్రీ పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎంతో చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం కోసం సహకరించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి. మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, డివిజన్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, అశోక్, అబ్బాస్, వహీద్, సాజిద్, ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ సైట్ -1 వద్ద ఫ్రైడే నమాజ్ తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ పథకాల కరపత్రాలను బాబా పంపిణీ చేస్తూ, త్వరలోనే ప్రజా ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తుందని వ్యక్తం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

కిషన్‌రెడ్డి గెలుపు కోసం మాజీ మేయర్ ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె సీతాఫల్ మండి ప్రాంతంలోని పలు అపార్టు మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసోసియేషన్ నాయకులు అపార్టుమెంట్ వాసులను కలిసి జాతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి కిషన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో స్టాలిన్. శ్రీరమేష్. ఎం.హరీష్ బాబు. ఎం.రామ్ మోహన్ రావు ఎం.భాస్కర్‌రావు శ్రీశరత్ , రత్నకుమారి, రుక్మిణి, సుమన, జ్యోతిబాల, మేరీ రత్నం, ఎస్.వసంత్, గోపాల్‌నాయుడు, రాహుల్, నరహరి పాల్గొన్నారు.

లంబాడీల మద్దతు బీజేపీకే

గిరిజన సంఘాల జేఏసి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో గిరిజన సంఘాల మద్దతు బీజేపీకేననీ గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వారు ఆ సంఘ ప్రచారకర్త మాణిక్ బాబాతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేసిన లంబాడి సామాజిక వర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష ప్రదర్శిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రివర్గంలో ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోగా అన్ని రకాలుగా తమ పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఎస్టీల పట్ల వ్యవహరిస్తున్న తీరును తమను ఆకట్టుకుందన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన మహిళను రాష్ట్రపతిగా నియమించడంతో పాటు రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఇతర సౌకర్యాలు కల్పించడంతో తాము ఈ పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి మద్దతుగా నిలవాలని తీర్మానం చేసి నట్టు తెలిపారు. రాష్ట్ర సంఘం వారిలో ఉన్న బిజెపి అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా అధికారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్పతి, ప్రభాస్,రవి,లాలు,ఎస్ పి మైల్, బలు నాయక్కూ, రాథోడ్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీసీలో సత్తా చాటిన ఐఎస్ఓ కళాశాల విద్యార్థులు



- ఇంటర్ ఫలితాల్లో అత్యధిక ర్యాంకులు సాధించిన ఐఎస్ఓ కళాశాల విద్యార్థులు
- విద్యార్థులకు ఆస్తులు ఇవ్వక పోయిన పర్వాలేదు.. విద్యా ఇవ్వాలి
- డైరెక్టర్ డా.టి.వినోద వెంకట్ స్వామి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఐఎస్ఓ కళాశాల ఎంపీసీ, ఎఈసీ విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఐఎస్ఓ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాం కులు సాధించడంతో మేనేజిమెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తార్నాకలోని ఐఎస్ఓ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ టి. వినోద వెంకటస్వామి ఘనంగా సత్కరించి అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. డా. వినోద వెంకటస్వామి మాట్లాడుతూ. ఎం పీసీ, ఎంఈసీ గ్రూప్ లకు చెందిన సన 950, అంజలి 937, శాలిని 915, నందిని 914, నవదీప్ 893, పిజ్జా సదాఫ్ 462, మా నస 457 తోపాటు ఇతర విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. మా కళాశాల రక్షణ, క్రమ శిక్షణ, చదువుతోపాటు మంచి ఫ్యాకల్టీ ఉండడంతోనే విద్యార్థులు రాణిస్తున్న మెరుగ్గా చురుగ్గా తయారవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ఫ్యాకల్టీ అందించిన స్టడీ మెటీరి యల్‌తో విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారని కొనియాడారు. కాలేజీలో చదువు పూర్తి అయిన తర్వాత వివిధ సంస్థలు, పలు రంగాల్లో ప్లేస్‌మెంట్స్ ఉంటుందన్నారు. పిల్లలకు ఆస్తులు అంత స్తులు ఇవ్వలేకపోయినా విద్యను అందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రమాదేవి, డిన్ మనోహర్, ప్రిన్సిపల్ ప్రదీప, వైస్‌ప్రిన్సిపల్ రాజేశ్వరితో పాటు అధ్యాపకులు, ఉద్యోగులు ,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బెరియాట్రిక్ సర్జరీతో హై-బీఎమ్ఐ మధుమేహం దూరం

కేర్ ఆస్పత్రి వైద్యుల బృందం



నవతెలంగాణ-బంజారాహిల్స్

జీవనశైలి కారణంగా చాలామంది ప్రజలు మధు మేహం బారినపడుతున్నారని ఇది ఒకసారి వచ్చిందంటే దీని నుంచి బయటపడటం దాదాపు అసాధ్యమనే విషయం తెలిసిందే. ఈ వ్యాధి వచ్చినవారు మందులు తీసుకుంటూ, జీవనశైలి మార్పులు చేసుకోవాల్సి ఉంటుందనీ కేర్ ఆసుపత్రి వైద్యుల బృందం తెలిపారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బెరియాట్రిక్ సర్జరీతో హై-బిఎమ్ఐ పేషెం ట్స్‌లో మధుమేహం దూరం చేయవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దశాబ్ద కాలంగా పోరాడుతున్న తరుణంలో వారు బం జారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రి ట్రాన్స్‌ఫర్‌మేటివ్ సర్జరీతో ఉపశమనం పొందగలిగారని తెలిపారు. ట్రాన్స్‌ఫర్‌మేటివ్ సర్జరీ తరువాత వారు డయాబెటిస్ మందులు వాడాల్సిన అవసరం లేకుండా పోయిందనీ, ఇప్పుడు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతున్నట్లు డయాబెటిస్ లేదా మెటబాలిక్ సర్జరీ అని పిలిచే ఈ సర్జరీని లాపరోస్కోపికల్‌గా పర్ఫార్మ్ చేస్తారన్నారు. ఈసర్జరీలో భాగంగా హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించడానికి కడుపు, పేగులను తిరిగి మారు స్తారని కేర్ ఆసుపత్రి వైద్యులు డా.వేణు గోపాల్ పరీక్, సీనియర్ కన్సల్టెంట్, లాపరోస్కోపిక్ అండ్ రోబోటిక్ బారియాట్రిక్ సర్జన్, ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. బెరియాట్రిక్ సర్జరీతో మధుమేహం దూరం అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నపుడు కొంతమంది పొట్టను తగ్గించుకోవడానికి సిద్ధమవుతున్నారని, వ్యాయామం చేయడం, బెరియాట్రిక్ సర్జరీకి తయారీ చేయడం, అలా వెళ్లిన వారికి మధుమేహం కూడా పూర్తిగా తగ్గిపోతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారని మందులు ఏ మాత్రం వాడాల్సిన అవసరం ఉండదని వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్ర వాసులు వినిత్ కుమార్ బన్సాల్ (35),వినయ్ కుమార్ బన్సాల్ (35),మదన్ చందర్ బారిక్ (45) లకు ట్రాన్స్ ఫర్‌మేటివ్ సర్జరీ చేయించుకుని వారితగిన ఆరోగ్య సమస్యలు నుండి ప్రాణాలు కాపాడుకోగలిగారని ఆయన తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా



నవతెలంగాణ-హయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో సానియా 1000మార్కులకు గాను 956 మార్కులు,తన్మయి 903 మార్కులు.ఎం పీ సీ లో 1000 మార్కులకు గాను 916,భూమిక కు 906మార్కులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి వెల్లడించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసినట్టు చెప్పారు. ఎల్‌బీనగర్ లో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు 84.6శాతం, టాపర్‌గా 500 మార్కులుకు గాను 483 మార్కులతో సభా, హెచ్ ఈ సీ 73.7 శాతం, టాపర్ గా 453 మార్కులతో నహిదా అప్షా.మొదటి సంవత్సరం మొత్తం 81శాతం పాస్ పర్సంటేజ్, ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో 100 శాతం పాస్ పెర్సన్టేజ్‌తో టాపర్ గా హారిక 960మార్కులు, హెచ్‌ఈసీ లో 80శాతం పాస్ పర్సంటేజ్‌తో టాపర్ గా పూజ 934 మార్కులు, మొత్తం ద్వితీయ సంవత్సరం లో 92.3శాతం గా పాస్ పర్సెంటేజ్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వినీల శుభాకాంక్షలు తెలిపారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి



- 19 మంది నామినేషన్ల తిరస్కరణ
- 38 మంది నామినేషన్లు ఆమోదం
- సాధారణ పరిశీలకుల పర్యవేక్షణలో కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తయింది. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో అభ్యర్థులు, వారి తరఫున హాజరైన ప్రతినిధుల సమక్షంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నామినేషన్ పత్రాలను క్షణంగా పరిశీలించారు. ఈ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు పీఐ శ్రీవిద్య ఐఏఎస్ పర్యవేక్షించారు. హైదరాబాద్ పార్లమెంటు స్థానానికి మొత్తం 57 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. క్రమ పద్ధతిలో వాటిని పరిశీలించి వివరాలు, పత్రాలు సక్రమంగా ఉన్న నామినేషన్లను అధికారులు ఆమోదించారు. లోపాలున్నా, సరిగ్గా వివరాలు సమర్పించని 19 మంది నామినేషన్లను తిరస్కరించారు. ఒక్కొక్క నామినేషన్ పత్రానికి సంబంధించి వివరాలు, పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. 57మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వివరాలు సరిగ్గా లేని 19 మంది నామినేషన్లను తిరస్కరించినట్టు కలెక్టర్ వెల్లడించారు. 38 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్టు పేర్కొన్నారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ అమౌంట్‌ను తిరిగి చెల్లిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎందుకు నామినేషన్ తిరస్కరణకు గురైందో అందుకు సంబంధించిన వివరాలనూ అభ్యర్థులకు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఏఆర్వోలు, అధికారులు, అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



లోక్ సభ ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

- ఎన్నికల వేళ రౌడీ షీటర్లపై నిఘా
- రాచకొండ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-హయత్‌నగర్

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న భద్రత ఏర్పాట్లను, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ డా... తరుణ్ జోషి రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసీపీ,ఇతర అధికారులతో నాగోల్ లోని ఓ కాలేజీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే లోక్ సభ నియోజకవర్గాలలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని స్థాయిల రాచకొండ సిబ్బంది సమాయత్తమై ఉన్నారని చెప్పారు. మల్కాజిగిరి, హైదరాబాద్, చేవెళ్ల, భువనగిరి, నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గాల నుంచి రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. రాచకొండ పరిధిలో పలు జిల్లా సరిహద్దులు ఇతర ప్రధాన రహదారి మార్గాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ఇప్పటికే పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని చెక్ పోస్టుల వద్ద బారికేడ్లు, టెంట్లు, కుర్చీలు, లైటింగ్ వ్యవస్థ, సమాచార సాధనాలు, సీసీ కెమెరాల వంటి వాటిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాచకొండ పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ రక్షణ బృందాలు కూడా చెక్ పోస్టుల వద్ద తగిన సంఖ్యలో బందోబస్తు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. అధికారులు క్రమం తప్పకుండా చెక్ పోస్టుల వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను, సిబ్బందిని తనిఖీ చేస్తున్నట్టు, ఆయా జోన్లు డివిజన్ల వారీగా ఉన్నతాదికారులు ఆకస్మాత్తు తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్టు, తనిఖీల్లో పాటించ వలసిన విధానాలను, చట్టపరమైన నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు.



పరిమితికి మించిన నగదు ఇతర వస్తువుల వంటి వాటిని సీజ్ చేసే క్రమంలో డీసీపీ,అదనపు డీసీపీ స్థాయి అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చెక్ పోస్టుల తనిఖీ సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతీ అంశంపై అధికారులు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైనా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఎస్బీ డీసీపీ కరుణాకర్, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, షీ టీం డీసీపీ ఉష విశ్వనాథ్, డిసిపి ఎస్ ఓ టీ మురళీధర్, అదనపు డీసీపీలు నరసింహారెడ్డి, శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



అబిడ్స్‌లో రూ. 49 లక్షలు సీజ్..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎన్నికల కోడ్ లో భాగంగా అబిడ్స్ పోలీసుల తనిఖీల్లో భాగంగా హనుమాన్ టెకడి లో టూ వీలర్ లో వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ. 49 లక్షల 75 వేలు పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడం తో సీజ్ చేసి.. తదుపరి విచారణ నిమిత్తం ఐటి అధికారులకు అబిడ్స్ పోలీసులు అప్పగించారు.

లోక్‌సభ స్థానాల్లో ఆమోదం- తిరస్కరణ నామినేషన్లు ఇలా...

లోక్‌సభ స్థానం	మొత్తం అభ్యర్థులు	నామినేషన్ల తిరస్కరణ	ఆమోదం
హైదరాబాద్	57	19	38
సికింద్రాబాద్	57	11	46
చేవెళ్ల	64	17	47
మల్కాజిగిరి	114	77	37

రఘు బాబు స్మారక నాటకాల పోటీలు..



నవతెలంగాణ-కల్చరల్

రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జరుగుతున్న పరుచూరి రఘు బాబు స్మారక 34 వ జాతీయ స్థాయి నాటక నాటిక పోటీలలో భాగంగా రెండవ రోజు డాక్టర్ రామన్ ఫౌండేషన్ సాయిబాబా నాట్య మండలి విజయవాడ వారు "విజ్ఞాన భారతం" నాటకం ప్రదర్శించారు. అమెరికాలో సైంటిస్ట్ గా ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడిన నాస్తికుడైన లక్ష్మీపతి, స్వదేశంలో పౌరోహిత్యం చేస్తూ భారత సంప్రదాయాలను కాపాడాలని తపిస్తూ తన మేనల్లుడిని కూడా అదే వృత్తిలో పెట్టిన రామ శాస్త్రి అన్నదమ్ములు. దూరవిద్యలో సంస్కృతం ఎంఏ చేసిన ఆ మేనల్లుడు ప్రపంచ స్థాయి మేధావుల పోటీలో భారత దేశం నుండి ఎన్నికైతాడు. అలాగే అమెరికా లో స్థిరపడిన చినమామతో ఫైనల్లో తలపడి భారతదేశం పది వేల సంవత్సరాల క్రితమే విజ్ఞానం పొంది ఉందని సైంటిఫిక్ గా శాస్త్ర ప్రమాణంగా నిరూపించి మిలియన్ డాలర్ల క్యాష్ ప్రైజ్ పొందుతాడు.

తర్వాత అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారు "అమృత హస్తం" నాటిక ప్రదర్శించారు. అనారోగ్య సమస్యలతో, భర్త పెడుతున్న కష్టాలను భరించ లేక తన అన్న ఇల్లు చేరిన చెల్లెలిని అక్కున చేర్చుకోవా ల్సిన బాధ్యత ప్రతీ సోదరుడిదే అని ముందుకు వచ్చి చేయూత నివ్వాలని అది చెల్లెలికి అమృత హస్తం కావాలని అని సందేశం ఈ నాటిక

అనంతరం, పర్యావరణాన్ని కాపాడ వలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉందన్న ఇతివృత్తంతో అభ్యుదయ ఆర్ట్స్ విజయవాడ వారు "భూగోళం" నాటికను ప్రదర్శించారు. తరువాత సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారి "దారుణం" నాటిక ప్రదర్శన జరిగింది. రక రకాల యాప్ ల ద్వారా లోన్ తీసుకొన్న వారి బంధువులను నీచమైన వేదనలకు గురిచేయగా ప్రాణాలు కూడా కోల్పోతున్న సంఘటనలను చూపి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఈ నాటిక సందేశం.

తరువాత పందు క్రియేషన్స్, కొప్పోలు వారి "పక్కింటి మొగుడు" హాస్య నాటిక ప్రదర్శన జరిగింది.

అనంతరం చివరి ప్రదర్శనగా గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారు "మూల్యం" నాటికను ప్రదర్శించారు. రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న కన్న తండ్రికి తన కిడ్నీ దానం చేయడానికి ఆవిడ భర్త నో అబ్జెక్షన్ కోరిన ఆస్పత్రి వర్గాల పైన, అనుమతి నిరాకరించిన భర్త పైన న్యాయస్థానంలో ఛాలెంజ్ చేసి గెలుస్తుంది జయతి. కానీ, కోర్టు వ్యవహారంతో అప్పటికే ఆలస్యం అయిన కారణంగా తండ్రిని కోల్పోతుంది.





మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం తన రాజీనామా లేఖతో హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ ఆగస్టు 15 వరకు అమలు చేస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా పత్రంతో గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ శ్రేణులు అక్కడకు చేరుకుని హరీశ్‌రావుకు మద్దతు తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏసీబీకి చిక్కిన డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓ బిల్డర్ నుంచి లంచం తీసుకుంటూ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఏసీబీ అధికారులకు చిక్కారు. శుక్రవారం ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. సికింద్రాబాద్‌లోని బుద్ధభవన్‌లో (నార్త్ డివిజన్) ఇరిగేషన్ కార్యాలయంలో వై.పవన్ కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా రామంతాపూర్‌కు చెందిన జీ. రమణమూర్తి అనే బిల్డర్ ఉప్పల్ భగాయత్‌లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఇరిగేషన్ శాఖలో ఎన్‌ఓసీ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అందుకు పవన్ కుమార్ రూ.5లక్షలను డిమాండ్ చేయడంతో అంత మొత్తం డబ్బులు ఇచ్చుకోలేనని రూ.4లక్షలు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఒప్పందం ప్రకారం ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌కు రూ.4లక్షలు అందజేస్తున్న సమయంలో అక్కడే నిఘా వేసిన ఏసీబీ అధికారులు పవన్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పవన్‌కుమార్‌పై కేసు నమోదు చేసిన అధికారులు ఏసీబీ కోర్టులో అప్పగించారు.

కాసానిని గెలిపించాలి

- ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

కారు గుర్తుకు ఓటేసి కాసానిని గెలిపించాలని రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గ్రామాధ్యక్షుడిగా శేరి నర్సింలు, ఉపాధ్యక్షులుగా కావలి మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా తంగడపల్లి శ్రీని వాస్, కోశాధికారిగా కుమ్మరి శంకరయ్య, బీఆర్ఎస్ రావుల పల్లి గ్రామ సలహాదారులు పట్లోళ్ల పెంటరెడ్డి, బీఆర్ఎస్ రావులపల్లి యూత్ కమిటీ అధ్యక్షులుగా బూర్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బ్యాగరి సురేందర్, ప్రధాన కార్యదర్శిగా కేసారం కార్తీక్, కోశాధికారిగా కర్రే మధుసూదన్‌గౌడ్, మహిళా మండల జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల గీతారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్, గ్రామస్తులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పార్లమెంటరీ నియోజవర్గంలోని(09) అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్, డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలలోని ఏర్పాట్లను సాధారణ పరిశీ లకులు పీఐ శ్రీవిద్య పరిశీలించారు. శుక్రవారం హైదరా బాద్ పార్లమెంటరీ నియోజక వర్గానికి సం బంధించి మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నిజాం కళాశాల, కోటి ఉస్మాని యా మహిళా యూనివ ర్సిటీలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహెరా, ఏసీపి ఫయాజ్, హైదరాబాద్ ఆర్డీవో కె.మహిపాల్ రెడ్డి, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయండి

- ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ



నవతెలంగాణ-యాచారం

సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ పర్యటనను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నర సింహ శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మే 5వ తేదీన మండల పరిధిలోని మంతన్ గౌరెల్లిలో 7 గంటలకు సీపీఐ (ఎం) ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని తెలిపారు. మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, మాల్, నల్లవెల్లి, చింతపట్ల, కొత్తపల్లి, మేడిపల్లి, నానక్‌నగర్, నందివనపర్తి, యాచారం, చిన్నతుండ్ల, ధర్మన్నగూడ తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని చెప్పారు. సీపీఐ(ఎం) నాయకులు, కార్యక ర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపారు.

ఫిర్యాదులు, సూచనలకు సాధారణ పరిశీలకులను సంప్రదించండి

- జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం-09 పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని హైదరాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. హైదరాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకులుగా పీఐ శ్రీవిద్య ఐఏఎస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని చెప్పారు. ఈ పార్లమెంటు సెగ్మెంట్ పరిధి లోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్‌ను ఫోన్ నెంబర్ 91543 42023 ద్వారా సంప్రదించవచ్చున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, సిటీ మేనేజర్స్ ట్రెనింగ్ సెంటర్, 3వ ఫ్లోర్, ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్యన ప్రతిరోజూ నేరుగా కలిసి ఫిర్యా దులు, సూచనలు అందజేయవచ్చని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ఇతరులు తమ సమస్యలను రాతపూర్వకంగా ఇవ్వవచ్చని రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

ఇసుక రీచ్‌లలో లోడింగ్ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టీఎస్ఎండీసీ ఎండీ మహేష్ దత్ కు వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ఎం డీసీ ద్వారా నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లలో ఒక్కొక్క లారీ వద్ద కాంట్రాక్టర్లు అక్రమంగా రూ.3,500 వసూళ్లు చేస్తు న్నారని, వారిపై తగిన చర్యలు తీసుకో వాలని తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసిం ది. ఈ మేరకు శుక్రవారం అసోస యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ టీఎస్ఎండీసీ ఇన్‌చార్జ్ ఎండీ, ప్రిన్సిపాల్ సెక్రెటరీ మహేష్ దత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లోని పీఓలకు తగిన సూచనలు ఇవ్వాలని, లేకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేసవి కాలం దృష్ట్యా అన్ని ఇసుక రీచ్ లలో డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లోని ఇసుక రీచ్‌లలో ఉన్న సన్న ఇసుక పేరుతో రూ.5,000 నుంచి రూ.7,000 వరకు అక్రమ వసూళ్లు చేయడం వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. వర్షా కాలం దృష్ట్యా రాబోయే రోజుల్లో ఇసుక కొరత రాకుండా ఉండేందుకు తగిన డంపింగ్ విధానాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గుండు లింగన్న గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, శేఖర్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపా దాస్ మున్షి డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ ను లోక్‌సభ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం భూపాల పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మెన్ మం డల తిరుపతి గౌడ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపాదాస్‌మున్షి, సీఎం రేవంత్ రెడ్డికు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌ని నమ్ముకుని పనిచేసే వారికి పార్టీ గుర్తింపును ఇస్తుందని ఆయన తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళ్ హాట్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతానికి చెందిన ఎండీ యాసిన్ కుమార్తె మహెక్ ఉన్నిస(20) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువు తుంది. ఈ నెల 25న సాయంత్రం ఇంట్లో నుండి బయటికి వెళ్ళింది. ఎంతకీ తిరిగి రాకపో వడంతో కుటుంబీకులు స్థానికంగా, బంధుమిత్రు ల, రక్త సంబందులతో వాకాబు చేసిన పలితం లేకపోవటంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు దినేష్ అంబారే
నవతెలంగాణ-అంబర్‌పేట

'ఆర్టీఏ'లో నీళ్లకు కరువే..!

- ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీస్‌లో దుకాణాల బంద్‌తో వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు
- నీళ్లు, జిరాక్స్ కోసం కిలోమీటర్ నడవాల్సిన పరిస్థితి
- తీవ్రమైన ఎండలతో వృద్ధులు, మహిళలు, పిల్లలకు తప్పని ఇక్కట్లు
- రవాణాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురి విజ్ఞప్తి





నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో ఎండలు మండుతున్నాయి. రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు 38 నుంచి 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఉదయం 10గంటలు దాటితే చాలు.. దాహం దాహం అనాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆర్టీఏ కార్యాలయాలకు రిజిస్ట్రేషన్లు, లైసెన్స్, ఆర్సీ రెన్యూవల్ వంటి తదితర పనుల కోసం వచ్చే ప్రజలకు అక్కడ కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో తాగుదామంటే నీళ్లు దొరకని పరిస్థితి. పొరపాటున ఏమైనా ధ్రువపత్రాలు మర్చిపోతే.. ఎండలో జిరాక్స్ కోసం కనీసం కిలో మీటర్ నడవాల్సిందే. వీటిపై రవాణాశాఖ ఉన్నతాధికారులు దృష్టిపెట్టకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూర్చే శాఖలో రవాణా శాఖ ఒకటి. ప్రతి ఏడాదీ వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది. వాహన లైఫ్ ట్యాక్స్, ప్రత్యేక నెంబర్లు, పర్మిట్లు, డ్రైవింగ్ లెసెన్స్‌ల జారీ ద్వారా సంస్థకు పెద్దమొత్తంలో ఇన్‌కం వస్తోంది. ఇదంతా కూడా ఆర్టీఏ ఆఫీసుకు వచ్చే వాహనదారుల ద్వారానే రవాణాశాఖ సమకూర్చుకుంటున్న విషయం తెలిసిందే. అలాంటిది వారికి కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో రవాణా శాఖ విఫలమవుతోంది. ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయానికి ప్రతిరోజూ వేలాది మంది వినియోగదారులు వస్తుంటారు. ముఖ్యంగా ఎండల తీవ్రత నేపథ్యంలో తాగుదామంటే కనీసం నీళ్లు దొరకవు. కార్యాలయ ఆవరణలో వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ.. అపరిశుభ్రత, ఇతర కారణాలతో ఎక్కువ మంది ఉపయోగించని పరిస్థితి. దీంతో డబ్బులిచ్చి కొన్నుకుందామంటే ఇక్కడి దుకాణాలు బంద్ చేశారు. దాదాపు మూడేండ్ల కిందట కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కార్యాలయ ఆవరణలో ఉండే సుమారు షాపులను అధికారులు బంద్ పెట్టించారు. ప్రస్తుతం సాధారణ స్థితి కొనసాగుతున్నప్పటికీ.. తిరిగి దుకాణాలు లీజ్‌కు ఇచ్చే అంశాన్ని పట్టించుకోకపోవడంతో.. వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

గంటల తరబడి దప్పికతోనే గడపాల్సిందే..

నగరంలోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ ఆవరణలో కొన్నేండ్లుగా జిరాక్స్, స్టేషనరీ, ఇంటర్‌నెట్, బేకరి, కూల్‌డ్రింక్స్, విజయ డెయిరీ వంటి తదితర దుకాణాలు అందుబాటులో ఉండటంతో వాహనదారులతో పాటు అక్కడి వచ్చేవారికి ఎంతో ఊరటగా ఉండేది. ఏ చిన్న అవసరం ఉన్నా అక్కడే తమ పనులు పూర్తి చేసుకునే వెసులుబాటు ఉండేది. ప్రస్తుతం రవాణాశాఖ అన్ని రకాల సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తోంది. అయితే ఆన్‌లైన్‌పై అవగాహన లేనివారు ఇక్కడే ఉండే మీసేవ, నెట్ సెంటర్లకు వచ్చి ఆన్‌లైన్ సంబంధిత సేవలు పూర్తి చేసుకునేవారు. అదేవిధంగా ఏవైనా వాహన సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ కావాలన్నా ఇక్కడి జిరాక్స్ షాపులో తమకు సంబంధించిన పత్రాలను జిరాక్స్ తీసుకునే అవకాశముండేది. షాపులు మూసి ఉంచడంతో ఇప్పుడా పరిస్థితి లేదు.

మరోవైపు ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానియాలు సేవిస్తూ దాహార్తి తీర్చుకునే వారు.. అంతేగాక తినేందుకూ బేకరి ఐటెమ్స్ ఉండేవి. అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీఏ అధికారులు ఈ షాపులను మూసి వేయడంతో ఇప్పుడు అన్నింటికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.వాహన సంబంధిత సేవల కోసం వచ్చేవారి డబ్బు, సమయం వృథా అవుతోంది. కొన్ని సందర్భాల్లో బుక్ చేసుకున్న స్లాట్ సమయమూ ముగిసిపోవడం, మరో రోజు స్లాట్ బుక్ చేసుకుని రావాల్సి వస్తుందని అంటున్నారు. ఈ మధ్య కాలంలో కొంతమంది వినయోగదారులు ఎండదెబ్బకు గురైనట్టు సమాచారం. ఇప్పటికైనా రవాణాశాఖ ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఫలితంగా అటు వాహనదారులతో పాటు దుకాణాల నిర్వహణ ద్వారా పలువురికి ఉపాధి కూడా లభించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది.

అంకితభావతో పని చేశా.. ఆశీర్వదించండి



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రస్తుతం అంబర్‌పేట నియోజక వర్గంలో బీజేపీకే సానుకూల వాతావరణం ఉందని, తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు రావడం ఖాయమని కేంద్రమంత్రి, సికింద్రాబా ద్‌లో క్‌సభ ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీ, కేంద్ర మంత్రిగా దేశానికి సేవ చేసే అదృష్టం కలిగిందన్నారు. శుక్రవారం అంబర్ పేటలో నియోజకవర్గం మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి మాట్లాడారు. తాను 2019లో ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటి వరకు అంకిత భావంతో పనిచేశానని, కేంద్ర ప్రభుత్వ నిధులతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానని చెప్పారు. ఎంపీగా గెలిచిన తర్వాత హోంశాఖ సహాయమంత్రిగా ఉన్నప్పుడు కరోనా రావడం, తాను ఆల్ ఇండియా స్థాయిలో కరోనా కంట్రోల్ రూమ్‌కు ఇన్‌చార్జిగా వ్యవహరించడం జరిగింద న్నారు. రూ.729 కోట్లతో సికింద్రా బాద్ రైల్వే స్టేషన్, రూ.327 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్, రూ.375 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్, రూ. 248 కోట్లతో చెర్లపల్లిలో న్యూ శాటిలైట్ టెర్మి నల్ల అభివృద్ధి, 4 వందేభారత్ రైళ్లు, రూ.1165 కోట్లతో యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైళ్ల విస్తరణ, రూ.12,600 కోట్లతో ఔటర్ రింగ్ రేల్ ప్లానింగ్ వంటి పనులు చేయడం జరిగింద న్నారు. అవి ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని చెప్పారు. రూ.26వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ చేసి ఇస్తే పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు.

ఓట్లు, పదవుల కోసం బీసీ-ఏలో కలుపుతామనడం అన్యాయం

- ప్రొఫెసర్ డా.భాగయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో బీసీ-డీ గ్రూపులో ఉన్న ముదిరాజ్‌లను ఓట్లు, పదవుల కోసం బీసీ-ఏ గ్రూపులో కలుపుతామని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం అన్యా యమని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు, ప్రొఫెసర్ డా.భాగయ్య అన్నారు. నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ డా.భాగయ్య మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వెనుకబడిన 57 కులాలను జీవో నెంబర్.1793 ప్రకారం 1970 సంవత్సరంలో సామా జిక, ఆర్థిక, విద్య పరంగా సర్వే చేసి ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా విభజిం చారని, అందులో ఏ గ్రూపు వారు ఎస్సీల కంటే అధ్వానంగా జీవనం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. బీసీ-డీ గ్రూపులో ఉన్న ముదిరాజ్ లు ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, చైర్మన్లు, కాంట్రాక్టర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచులుగా రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని బీసీ-ఏ గ్రూపులో కలిపితే యాచ క 57 కులాల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే నాలుగు కులాలు దౌర్జన్యంగా బీసీ-ఏ కుల ధ్రువీక రణ పత్రాలు పొంది విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ పొందుతూ తమ కులాలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముదిరాజ్ లను యధావిధిగా బీసీ-డీ గ్రూపులోనే కొనసాగించాలని, బీసీ-ఏ గ్రూపులో కలుపుతామనే హామీని వెంటనే వెనక్కి తీసుకో వాలని, లేకపోతే మిగతా యాచక 57 కులాలు త్వరలో ఇందిరా పార్క్ నుంచి రవీంద్ర భారతి వరకు ప్రదర్శనలు నిర్వహిస్తామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, ఎంబీసీ కులాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.నరహరి, నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం వైస్-చైర్మన్ డా.రాపోలు సుదర్శన్, కె.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, దేవరకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్ గెలుపునకు కృషి చేయాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్



పార్లమెంట్ సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అభివృద్ధి చూసి ఓటు వేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అన్నారు. ముషీరాబాద్ నుంచి అత్యధిక మెజారిటీ పద్మారావు గౌడ్ అందుతుం దన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎన్నికల రాగానే మోసం చేసే నాయకులను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ప్రెసిడెంట్ కొండా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, మచ్చ కుర్తి ప్రభాకర్, నాయకులు సోమసుందరం, దీన్ దయాల్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

'మేడేను సెలవు దినంగా ప్రకటించాలి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలలో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు మే-1న రాష్ట్ర వ్యాపితంగా సెలవు ప్రకటించి తగిన ఆదేశాలను యజమాన్యాలకు పంపించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మేడే-1 నాడు 138వ అంతర్జాతీయ కార్మిక దినం తెలంగాణ రాష్ట్రంలోని పల్లె నుండి మహా పట్టణాల వరకు కార్మికులు జెండాలను ఎగుర వేసుకొని నాటి 8 గంటల పని దినం, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వినోదం కోసం జరిగిన పోరాటంలో అమరులైన అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ప్రాణతర్పణ వల్ల నేడు పొందుతున్న 8 గంటల పని దినం, విశ్రాంతి, వినోదం వారి త్యాగాల ఫలితమేనని వారు కొనియాడారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా కార్మికులు వారి యూనియన్ల జెండాలను ఎగుర వేసుకొని సభలు, సమావేశాలు జరుపుకొని మేడే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుట్టాలనే శపథం తీసుకునే దినమే మేడే.అనేక పోరా టాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను పూర్తిగా సవరించి పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరే విధంగా మోడీ ప్రభుత్వం కార్మికులపై కక్ష కట్టిందని వారు విమర్శిం చారు.ఈ మేడే సందర్భంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న అనేక మందికి కనీస వేతనాలు లభించక శ్రమ దోపిడికి గురవుతున్నారని వారంద రికి నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో 4 కోడ్లను రద్దు చేయటంలో నిర్లక్ష్యం వహిస్తే మేడే సందర్భంగా యావత్తు కార్మిక లోకం ప్రభుత్వాలపై, యజమాన్యాలపై పోరాటాలకు, ఉద్యమాలకు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.మే-1న ఏఐటీ యూసీ అనుబంధ కార్మిక సంఘాలు అన్ని దిమ్మెల వద్ద జెండాలు ఎగుర వేసుకొని, సభలు, సమావేశాలు జరుపుకొని అమరవీరుల స్ఫూర్తితో భవిష్య త్తు పోరాటాలకు కంకణ బద్దులు కావాలని వారు కోరారు.

జేఈఈ మెయిన్స్‌లో డీడీ కాలనీ శ్రీచైతన్యకు మంచి ర్యాంకులు



నవతెలంగాణ-అంబర్‌పేట:

జేఈఈ మెయిన్స్-24లో డీడీ కాలనీ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. ఈ కాలేజీకి చెందిన విద్యార్థి వేదాంత్ ఓపెన్ క్యాటగిరీలో 26వ ర్యాంకును సాధించాడు. ఆయూష్ 66వ ర్యాంకును, ధ్రువిన్ 129, కేషన్ 135వ ర్యాంకులను సాధించారు. వెయ్యిలోపు ర్యాంకులతో మొత్తం 336 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ సాధించి అడ్వాన్స్ పరీక్షకు అర్హతని పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీన్ శ్రీవనారెడ్డి ఫలితాల ను సాధించిన విద్యార్థులు, సహకరించిన అధ్యాపకులు, టెక్నికల్, నాన్ టెక్నికల్ బృందానికి, చక్కటి తోడ్పాటును అందించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ విషయంలో కీలక పాత్రను పోషించిన ఏజీఎం లు సతీష్, అంకిరెడ్డి, అసోసియేట్ డీన్ ఉదయకిరణ్, ప్రిన్సిపాల్స్ సుజాత, తిరుపతి, వెంకట రమణ, వల్లి మాధవి, శ్రీధర్ రెడ్డి, భానుప్రకాష్, రవికిరణ్, నరసింహస్వామి, రంజిత్‌కు శుభాభినందనలు తెలియజేశారు.

నిజాం కళాశాలలో 'డు యు నో' బోర్డుల ఏర్పాటు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న 'తక్షు' కార్యక్ర మంలో భాగంగా నిజాం కళా శాలలో గత మూడు రోజులుగా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.భీమా ఆదేశాల మేరకు వివిధ డిపార్ట్‌మెంట్‌లలో వివిధ కార్యక్ర మాలను నిర్వహించారు. కాగా నిజాం కళాశాలలో చదువు కున్న ప్రముఖ పూర్వ విద్యార్థుల ఫ్లెక్సీలతో "డు యు నో" (మీకు తెలుసా) బోర్డులను శుక్రవారం ప్రిన్సి పాల్ బి.భీమా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖుల చిత్రాల వద్ద విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఫోటో దిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 137 సంవత్సరాల చరిత్ర కలిగిన నిజాం కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగారని చెప్పారు. ఇందులో ప్రముఖులైన వారు ఉన్నారని వారి గురించి ప్రిన్సిపాల్ వివరించారు. ఇలాంటి చిత్రాల ప్రదర్శనతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఎంతో స్ఫూర్తి కలుగుతుందని చెప్పారు. ఈ బోర్డులు పర్మినెంట్ గా ఉండే విధంగా ఏర్పాటు చేశామని, ప్రముఖుల చిత్రాలతో పాటు వారి గురించి క్లుప్తంగా వివరించమని, నిజాం కళాశాల మొదటి ప్రిన్సిపాల్ అఘోరనాథ్ చటోపాధ్యాయ, అంతరిక్ష భారత మొదటి వ్యోమగామి రాకేష్ శర్మ, ప్రముఖ సినీ దర్శకులు శ్యామ్ బెనగల్, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, సైంటిస్ట్ ప్రొఫెసర్ తాకిఖాన్, ఇండియన్ మిలిటరీ లెఫ్టినెంట్ జనరల్ విక్రమ్ అప్పలస్వామి, కల్నల్ డాక్టర్ వి.ఆర్.కె ప్రసాద్, తెలంగాణ ఉద్యమ జేఏసీ ఫౌండర్ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం, సినీ నటుడు బాలకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ మంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారులు శైలజ రామయ్యర్ శర్మ, ఐపీఎస్ అధికారులు సీ.వీ.ఆనంద్, అబ్రహం, స్టీఫెన్ రవీంద్ర, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ వైస్-చాన్సులర్ ప్రొఫెసర్ బిజె.రావు, ఓయూ మాజీ వీసీ, ప్రొఫెసర్ ఎస్.సత్యనారాయణ తదితరుల చిత్రాలతో బోర్డులను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఉపేందర్ రెడ్డి, అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రేణుక, స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ, ఈఓసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.తిరుపతి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. పరంధాములు, ఐక్యూ ఏసీ మెంబర్ డాక్టర్ పి.మాలతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులందరూ ఏకం కావాలి

- 138వ మేడేను విజయవంతం చేయండి
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్


138వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కార్మికులందరూ కలిసి రావాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శుక్ర వారం మైలార్దేవ్పల్లి చౌరస్తాలో మేడే వాల్‌పోస్టర్‌ను ఆయ న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై రైతులపై దాడి చేయడం మొదలుపెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ 4 కోడ్‌లుగా చేసి కార్మికులకు తీవ్ర మైన అన్యాయం చేశాడని ఆయన ఆందోళన వ్యక్తం చేశా రు. గతంలో బీజేపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశించింది. కానీ అది ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులందరూ కలిసి బీజేపీకి తగిన గుణపా ఠం చెప్పాలన్నారు. ఈసారి రంగారెడ్డి జిల్లాలో మేడే వేడు కలు ఘనంగా నిర్వహిస్తున్నామని కార్మికులు విధిగా ప్రతి ఒక్కరూ మేడే వేడుకల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి వై సాయి లు, శ్రీను, నరసింహులు, అశోక్, మురళి, శంకరమ్మ, శ్యా మలమ్మ, అండాలు, పోచమ్మ తది పాల్గొన్నారు.

ఇట్ల చేద్దాం

పెరుగు పుల్లగా అవ్వకుండా ఉండాలంటే.. అందులో కొబ్బరి ముక్కను వేసి చూడండి.



భార్యా భర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. మనసులో ఉన్న విషయాలు పంచుకుంటే ఆ భారం తగ్గిపోతుంది. అలా కాదు అని భార్యతో ఇలాగే మాట్లాడాలి, భర్తతో ఇలాగే మాట్లాడాలి. ప్రేమికులతో ఇలా మాట్లాడాలి అంటూ నియమాలు పెట్టుకుని సరిగ్గా మాట్లాడుకోకపోతే సమస్యలు మరింత పెరగుతాయి. భార్యా భర్తలు ప్రేమికుల్లా అన్నీ చెప్పకుంటారా అని కొందరు అనుకుంటారు. మరికొందరైతే అసలు మాట్లాడుకోవడమే తప్పనుకుంటారు. ఇద్దరి మధ్య దూరం పెరగకుండా చూసుకోవడం ముఖ్యమని అస్సలు అనుకోరు. దీని వల్ల కూడా చాలా జంటల మధ్య సమస్యలు ఎక్కువైపోతున్నాయి. అలాంటి కథనే ఈ వారం ఐద్వా అదాలత్‌లో.. మీరూ చదవండీ...



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ప్రేమకు పరిమితులెందుకు?

నవీన్‌కు దాదాపు 38 ఏండ్లు ఉంటాయి. పదేండ్ల కిందట నీలిమతో వివాహయింది. నీలిమ, నవీన్‌కి అక్క కూతురు. పెద్దలు కుదిర్చిన వివాహం. నవీన్ ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగి. నీలిమ ఆ కోర్సు, ఈ కోర్సు అంటూ ఎప్పుడూ ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటుంది. కానీ ఏదీ సరిగా పూర్తి చేయదు. మొత్తానికి ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒకటి చేస్తూనే ఉంటుంది.

అలాంటి నీలిమ ఎవరితో చెప్పుకోలేని ఓ సమస్యతో చాలా రోజుల నుండి సతమతమవుతుంది. తెలిసిన వారి ద్వారా ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చి 'మాకు పెండ్లి జరిగి పదేండ్లు అవుతుంది. ఇప్పటి వరకు పిల్లలు లేరు. దీని గురించి నవీన్ అస్సలు పట్టించుకోడు. నాతో అసలు ప్రేమగానే ఉండడు. ఏదో తనకు నచ్చినప్పుడు వస్తాడు అంతే. నాకు అలా నచ్చడం లేదు. నన్ను తనకు నచ్చినట్టు ఉపయోగించుకుంటాడు. తనతో ఈ విషయం మాట్లాడదామంటే అస్సలు వినిపించుకోడు. వాళ్ళమ్మతో చెబుదామంటే నాకు అమ్మమ్మ అవుతుంది. తనతో ఈ విషయం ఎలా చెప్పాలి? మా అమ్మకు చెబుదామంటే బాధపడుతుందేమో అని భయం. మీరే ఎలాగైనా నా భర్తతో మాట్లాడి నాకో పరిష్కారం చూపండి' అంది.

> ప్రేమికులు భార్యాభర్తలైతే కొంత కమిట్‌మెంట్ పెరుగుతుంది. అదే తల్లిదండ్రులైతే బాధ్యతలు మరింత పెరుగుతాయి. మీ ఇద్దరి మధ్య ఆ బాధ్యత లేకనే ఈ సమస్యలన్నీ, తల్లిదండ్రులైతే మీ మధ్య ఉన్న సమస్యలు చాలా వరకు పరిష్కార మవుతాయి. అంతే కానీ ఎవరి కోరికలకు తగ్గట్టు వాళ్ళు నడుచుకోవాలని కొత్త సమస్యలు తెచ్చుకోవద్దు.

మేము నవీన్‌కు ఫోన్ చేసి పిలిపించి నీలిమ బాధ గురించి అర్థమయ్యేలా చెప్పేందుకు ప్రయత్నించాము. కానీ అతను మేము చెప్పింది మొత్తం విని 'తను నాకు భార్య అనుకుంటున్నారా ప్రేమికురాలు అనుకుంటున్నారా? తనకు చెప్పాల్సింది పోయి మీరు నన్నే పిలిచి మాట్లాడుతున్నారు. మేము భార్యా భర్తలం కదా ప్రేమికుల్లా ముద్దులు పెట్టడం, పెట్టించుకోవడం ఇలాంటివి నాకు నచ్చవు. తనేమో ఇద్దరం కలిసి లవ్ స్టోరీలు చూద్దామంటది. ఇదంతా నాకు ఇష్టం లేదు. భార్యా భర్తలంటే ఎలా ఉండాలి? ఆడదానికి ఆ మాత్రం తెలియదా? మా కుటుంబంలో ఇలా ఆలోచించే వారు ఎవరూ లేరు. నీలిమనే ఇలా తయారయింది. మా అమ్మ, నాన్న, అక్క, బావ, అన్నయ్య, వదిన ఎవరూ ఇలా వంకరటింకరగా ఆలోచించరు. నీలిమ మాటల్లో ఎప్పుడూ నాకు అదే ధ్యాస కనిపిస్తుంది' అన్నాడు.

నీలిమ మాట్లాడుతూ 'ఆయనకు నచ్చినప్పుడు నా దగ్గరకు వస్తాడు. అప్పుడు నాకు నచ్చకపోయినా నేను ఎప్పుడూ ఆయన్ని కాదనలేదు. కానీ ఆయన మాత్రం నా గురించి అస్సలు పట్టించుకోడు. నా ఇష్టాల గురించి ఆలోచించడు. ఆయన సుఖం ఆయన చూసుకుంటాడు' అంది.

> ప్రేమ విషయంలో భార్యతో ఇలా ఉండాలి, ప్రేమికురాలితో అలా ఉండాలి అనే నియమాలు ఏమీ లేవు. భార్యపైన ప్రేమ చూపించడంలో తప్పేమీ లేదు. ముందు మీరిద్దరూ ప్రశాంతంగా ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకోండి. ప్రస్తుతం ఉన్నది మీరిద్దరే. కనుక ఒకరికి నచ్చినట్టు ఒకరు నడుచుకోవడానికి ప్రయత్నించండి. అప్పుడు మీ సమస్యలు పరిష్కారమవుతాయి'

ఇద్దరి మాటలు విన్న తర్వాత మేము 'భార్యాభర్తలు ఇద్దరూ సంతోషంగా, అన్యోన్యంగా ఉండడం చాలా అవసరం. ఇద్దరి మధ్య అన్యోన్యత ఉండాలంటే దానికి శారీరక సంబంధం కూడా చాలా అవసరం. ఇందులో ఎక్కువ, తక్కువ అని ఉండదు. అయితే అది జీవితంలో ఒక భాగంగానే ఉండాలి. అదే జీవితంగా మారిపోకూడదు. భార్యంటే కేవలం మీ కోరికలు తీర్చుకోడానికే ఉంది అన్నట్టు మీ ప్రవర్తన ఉండకూడదు. గతంలో కంటే పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఆమే మనిషే కదా ఆమెకూ కొన్ని కోరికలు, ఆలోచనలు ఉంటాయి. వాటికి మీరూ విలువివ్వాలి. భార్యతో ప్రేమికురాలిగా ఎలా ఉంటాను అంటున్నారు. అందులో తప్పేముంది. ప్రేమ విషయంలో భార్యతో ఇలా ఉండాలి, ప్రేమికురాలితో అలా ఉండాలి అనే నియమాలు ఏమీ లేవు. భార్యపైన ప్రేమ చూపించడంలో తప్పేమీ లేదు. ముందు మీరిద్దరూ ప్రశాంతంగా ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకోండి. ప్రస్తుతం ఉన్నది మీరిద్దరే. కనుక ఒకరికి నచ్చినట్టు ఒకరు నడుచుకోవడానికి ప్రయత్నించండి. అప్పుడు మీ సమస్యలు పరిష్కారమవుతాయి' అని నవీన్‌కి చెప్పాము.

కాస్త అర్థం చేసుకున్న నవీన్ 'ఇన్ని రోజులు నా భార్య నా ఇష్టం అనుకున్నాను. నా ప్రవర్తన వల్ల తను ఇంత బాధపడుతుందని అనుకోలేదు. ఇప్పటి నుండి తన మనసుకు నచ్చినట్టు నడుచుకుంటాను. తనకు నచ్చినట్టు ఉంటాను' అని చెప్పాడు.

నీలిమతో 'నవీన్ మారతానని చెప్పాడు. నువ్వు కూడా కాస్త బాధ్యతగా ఉండటం నేర్చుకోవాలి. నేర్చుకుంటున్న కోర్సుల్లో ఏదో ఒకటి పూర్తి చేసి మంచి ఉద్యోగం చూసుకో. నీకూ బాధ్యతలు తెలిసి వస్తాయి. ఇంట్లో నీకేదైనా ఇబ్బంది వస్తే అమ్మమ్మతోనో, అమ్మతోనే చెప్పుకోడానికి ఇబ్బంది పడకు. ఒక వేళ వాళ్ళకు చెప్పుకోలేకపోతే మా దగ్గరకు వచ్చి చెప్పు. అంతే కానీ నీలో నువ్వు కుమిలిపోవద్దు. ఏది ఏమైనా ఇద్దరూ సంతోషంగా ఉండండి' అని చెప్పాము.

ఇద్దరినీ కూర్చోబెట్టి 'ముందు ఇద్దరూ పిల్లలకు ప్లాన్ చేసుకోండి. ఏదైనా సమస్య ఉంటే డాక్టర్‌ని కలిసి మందులు వాడండి. ప్రేమికులు భార్యాభర్తలైతే కొంత కమిట్‌మెంట్ పెరుగుతుంది. అదే తల్లిదండ్రులైతే బాధ్యతలు మరింత పెరుగుతాయి. మీ ఇద్దరి మధ్య ఆ బాధ్యత లేకనే ఈ సమస్యలన్నీ. తల్లిదండ్రులైతే మీ మధ్య ఉన్న సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి. అంతే కానీ ఎవరి కోరికలకు తగ్గట్టు వాళ్ళు నడుచుకోవాలని కొత్త సమస్యలు తెచ్చుకోవద్దు. నేటి కాలంలో పిల్లలు పుట్టకుండా ఎంత ఆలస్యం చేస్తే సమస్య అంత ఎక్కువగా ఉంటుందని గుర్తు పెట్టుకోండి' అని చెప్పి పంపించాము.

- వై వరలక్ష్మి
9948794051

హెల్తీగా, ఫిట్‌గా...



హెల్తీగా, ఫిట్‌గా ఉండాలని అందరూ అనుకుంటారు. దానికోసం తెగ కష్టపడిపోవాలేమో అనుకుంటారు. కానీ రెగ్యూలర్‌గా మనం కొన్ని ఫాలో అయితే... హెల్తీగా ఉండడమే కాకుండా.. బరువును కూడా అదుపులో ఉంచుకోవచ్చు అంటున్నారు నిపుణులు. వ్యాయామం మానసిక పరిస్థితిని మెరుగుపరుస్తుంది. యాక్టివ్‌గా ఉండడంలో సహాయపడుతుంది. ఎముకలను, కండరాలను ధృడంగా చేస్తుంది. మెరుగైన నిద్రను అందిస్తుంది. గుండె జబ్బులు, షుగర్ వంటి సమస్యలు రాకుండా తోడ్పడుతుంది.

హైడ్రేటెడ్‌గా ఉండండి..

సమ్మర్ అయినా కాకున్నా.. నిరంతరం హైడ్రైటేడ్‌గా ఉంటే మంచిది. ఇది కేవలం దాహం తీర్చడమే కాదు.. శరీరం, మెదడును కూడా ఉత్తేజపరుస్తుంది. మీరు యాక్టివ్‌గా ఉండేలా చేస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరచడం, కీళ్లనొప్పులు దూరం చేయడం, శరీరాన్ని డిటాక్స్ చేయడం వంటి ఫలితాలు ఇస్తుంది. కాబట్టి వీలైనంత ఎక్కువ నీటిని తీసుకోండి.

బయటకు వెళ్లండి

వర్క్ ఫ్రమ్ హెూమ్ చేసేవారిలో చాలామంది రూమ్‌లకే పరిమితమైపోతున్నారు. అలాంటివారు కూరగాయల కోసమో.. పెట్స్ కోసమో.. లేదంటే ఈవినింగ్ వాక్ కోసమో బయటకు వెళ్తూ ఉండాలి. ఇది మిమ్మల్ని మానసికంగా ఉత్తేజ పరుస్తుంది. స్వచ్ఛమైన గాలి మీరు ఉల్లాసంగా ఉండేలా చేస్తుంది. ఉదయాన్నే విటమిన్ డి కోసం ఎండలో కూర్చొన్నా మంచిదే. విటమిన్ డి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది.

పోషకాలతో నిండిన ఆహారం

హెల్తీగా ఉండడంలో మొదలుకుని.. బరువును అదుపులో ఉంచడంలో బరువు ముఖ్యపాత్ర పోషిస్తుంది. సమతుల్యమైన ఆహారం మీకు ఆరోగ్య ప్రయోజనాలు అందించడమే కాకుండా.. బరువును తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. పండ్లు, కూరగాయలు, బీన్స్, నట్స్, ప్రోటీన్ కలిగిన ఫుడ్స్ మీ డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

ప్రాసెస్ చేసిన ఫుడ్ వద్దు

పోషకాలు కలిగిన ఫుడ్స్ తీసుకోవడం మంచిదే కానీ.. ప్రాసెస్ చేసిన వాటితో పోషకాలు పొందాలి అనుకోకూడదు. ప్రాసెస్ చేసిన ఫుడ్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో ఉప్పు, చక్కెర మోతాదుకు మించి ఉంటాయి. ఇలాంటి వాటికి వీలైనంత దూరంగా ఉంటే మంచిది.

నిద్రలేకుంటే ఏమి చేసినా వేస్ట్

మంచి నిద్ర అనేది మంచి ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని, బరువును, మానసిక ప్రయోజనాలు అందిస్తుంది. నిద్రపోయేప్పుడు శరీరం అనేక ముఖ్యమైన పనులను పూర్తి చేస్తుంది. శారీరక విధులు చేయడం, కండర కణజాలాన్ని సరిచేయడం, మెదడును ప్రాసెస్ చేయడం, శక్తిని అందించడం వంటి పనులు చేస్తుంది.

మేం నిత్యం ప్రజల మధ్యనే

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలను, విలువల్లేని అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. ఓటు విలువ చాలా ముఖ్యమైనదని, ధనవంతునికైనా ..పేదవానికైనా ఒకే ఒకటి ఉంటుందని చెప్పారు. ప్రజలందరూ ఆలోచన చేసి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా ప్రజా వ్యతిరేక తప్పుడు పనులు చేస్తోందని తెలిపారు. ప్రజల మధ్య తగాదాలు సృష్టించి పబ్బం గడుపుతున్న చరిత్ర బీజేపీదని విమర్శించారు. గ్యాస్ ధర, పెట్రోల్ ధరలు పెరగడానికి ఆ పార్టీనే కారణమన్నారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఎన్నికలు జరిగితే రెండుసార్లు కాంగ్రెస్, ఒక్కసారి బీఆర్ఎస్ గెలిచిందన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ గెలిస్తే ఇద్దరు అన్నదమ్ములే పరిపాలన చేశారన్నారు. వారి పరిపాలనలో భువనగిరి ఏం అభివృద్ధి చెందిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒకసారి ఎంపీగా పనిచేసిన బూర నర్సయ్యగౌడ్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ఎన్నికలంటే డబ్బు, మద్యం కాదన్నారు. అందుకే డబ్బు రాజకీయాలను ఓడించాలన్నారు. సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడింది ఎర్రజెండా అని, అందుకే ఆ జెండా పట్టుకుని పోటీ చేస్తున్న తనను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మంగ నర్సింహులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, నాయకులు షేక్ ఉస్మాన్ షరీఫ్, పెద్దకందుకూరు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్షంలో అణ్వాయుధాలపై రగడ

న్యూయార్క్: అంతరిక్షంలో అణ్వాయుధాల మోహరింపును నిషేధిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, జపాన్ బుధవారం రాత్రి ప్రవేశపెట్టిన వివాదాస్పద తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఓటింగ్‌కు చైనా దూరంగా ఉంది. ఈ తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలోని 15 సభ్య దేశాలకు గాను 13 దేశాలు ఓటు వేశాయి. ఒక్క అణ్వాయుధాలనే ఎందుకు, అన్ని రకాల ఆయుధాలపైన నిషేధం ఎందుకు విధించకూడదని రష్యా ప్రశ్నిస్తే అటు నుంచి సమాధానం లేదు. ఇందుకు సంబంధించి రష్యా ప్రతిపాదించిన సవరణను భద్రతా మండలిలో అమెరికాతో సహా ఏడు దేశాలు వ్యతిరేకించాయి. ఒక దేశం గైర్హాజరైంది. దీంతో ఆ సవరణ వీగిపోయింది. మామూలుగా ఏదైనా సవరణ ఆమోదం పొందాలంటే భద్రతా మండలిలో తొమ్మిది దేశాలు ఆమోదం అవసరం. ఈ స్థితిలో రష్యా ఆ తీర్మానాన్ని వీటో చేసింది. అమెరికా, దాని మిత్ర దేశాలు ముందుకు తెచ్చిన ఈ తీర్మానం ' అణ్వాయుధాలు తయారు చేయడం గానీ, అంతరిక్షంలో వాటిని మోహరించడం గానీ ఏ దేశమూ చేయరాదు." అని పేర్కొంటోంది.

అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్ ఫీల్డు ఈ సందర్భంగా 1967 అంతర్జాతీయ ఒప్పందాన్ని గుర్తు చేశారు. ఈ ఒప్పందంలో అమెరికా, రష్యా రెండూ భాగస్వాములుగా ఉన్నాయని అన్నారు. అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించే ఉద్దేశమేదీ తన ప్రభుత్వానికి లేదని వీటో అనంతరం రష్యా అధ్యక్షుడు పుతిన్ చేసిన ప్రకటనను ఆమె ఉదహరిస్తూ, మీరు రూల్స్ పాటించేవారే అయితే ఈ తీర్మానాన్ని ఎందుకు సమర్థించరు? మీరు ఏదో దాస్తున్నారు. అయోమయం సృష్టిస్తున్నారు. ఇది సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పుతిన్ యాంటీ శాటిలైట్ ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్ కలిగి ఉన్నాడని, అయితే అది ఇంతవరకు ఆపరేట్ చేయలేదని ఫిబ్రవరిలో వైట్ హౌస్ పేర్కొన్న విషయాన్ని లిండా థామస్ గుర్తు చేశారు. ఐరాసలో రష్యా రాయబారి వాసిలీ నెబంజియన్ స్పందిస్తూ అమెరికా తీసుకొచ్చిన తీర్మానం మురికి ఉద్దేశంతోను, రాజకీయంతోనూ కూడినదని విమర్శించారు. అంతరిక్షంలో అన్ని రకాల అయుధాలను నిషేధించాలని అమెరికా ఎందుకు కోరడం లేదు అని ఆయన ప్రశ్నించారు. మీరు అడిగిన ప్రశ్నే మీకు తిరిగి వేస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ తీర్మానం తేవడం వెనుక అమెరికా, బ్రిటన్, జపాన్ ఉద్దేశాలేమిటో స్పష్టమవుతూనే ఉ,న్నాయని రష్యా ప్రతినిధి అన్నారు. అంతరిక్షంలో ఏ రకమైన ఆయుధాలు మోహరించకుండా చూసేలా ఒక ఒప్పందం తేవడం కోసం రష్యా, చైనా చేస్తున్న యత్నాలను 2008 నుంచి అమెరికా అడ్డుకుంటూ వస్తోందని నెబంజియన్ ఆరోపించారు.

బలవంతం చేస్తే వాట్సాప్ సేవలు బంద్..!

- భారత్ నుంచి వెళ్లిపోతాం
- వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించలేం
- 4(2) సెక్షన్ రాజ్యాంగ విరుద్ధం
- ఢిల్లీ హైకోర్టుకు మెటా వెల్లడి

న్యూఢిల్లీ : వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించలేమని వాట్సాప్ యాప్ మాతృసంస్థ మెటా స్పష్టం చేసింది. మోడీ సర్కార్ 2021లో తీసుకువచ్చిన ఐటి నిబంధనలను సవాల్ చేస్తూ వాట్సాప్, మెటా కంపెనీలు గతంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఆయా పిటిషన్లపై గురువారం ఢిల్లీ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మెటా ధీటుగా సమాధానం చెప్పింది. మెసేజ్‌ల ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విషయంలో బలవంతం చేస్తే భారత్‌ను వీడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. వినియోగదారుల సమాచారానికి గోప్యత లేకుండా కేంద్ర ఐటి శాఖ ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ పేరిట మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపింది.

కొత్త ఐటి నిబంధనలు-2021లోని 4(2) సెక్షన్ ప్రకారం.. సోషల్ మీడియాలో ఏదైనా మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు ఎవరికి పంపారనే వివరాలు ప్రభుత్వం అడిగిన సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది. భారత ప్రభుత్వ వైఖరిని వాట్సాప్ కంపెనీ సవాలు చేస్తోంది. ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ కుదరదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఏ సమాచారం కోరుతుందో ముందుగానే తెలియదని.. కోరిన సమయంలో డీక్రిప్ట్ చేయడానికి కోట్లాది సందేశాలను ఏళ్ల తరబడిగా భద్రపర్చాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపింది. "ఈ 4(2) సెక్షన్ నిబంధన వ్యక్తుల గోప్యతకు వ్యతిరేకం. రాజ్యాంగ విరుద్ధం. సామాజిక మాధ్యమ సంస్థలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే దీన్ని ప్రవేశపెట్టారు. దీని వల్ల మేం కోట్లాది మెసేజ్‌లను కొన్నేళ్ల పాటు భద్రపర్చాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధన ప్రపంచంలో ఎక్కడా లేదు" అని వాట్సాప్ తరపు న్యాయవాదులు వాదించారు.

ప్రస్తుతం ఇలాంటి చట్టం మరే దేశంలోనైనా అమలులో ఉందా? అన్న ప్రశ్నకు బ్రెజిల్ లాంటి దేశాల్లో సైతం ఈ రూల్స్ లేవని మెటా తరపున న్యాయవాదులు తెలిపారు. ఎన్‌క్రిప్షన్ ఫీచర్ విషయంలో రాజీ పడితే భారత రాజ్యాంగం ప్రకారం వినియోగదారుల గోప్యతా హక్కులను ఉల్లంఘించినట్లు అవుతుందని వాదించింది. గోప్యత అనేది ప్రాథమిక హక్కు అని వాట్సాప్ నమ్ముతుందని, బలమైన ఎన్‌క్రిప్షన్ స్టాండర్స్‌తో ఆ హక్కులను కాపాడటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. వాట్సాప్ ఇతర దేశాలలో కూడా ఇలాంటి డిమాండ్లను ఎదుర్కొంది. కానీ ఎన్క్రిప్షన్ పట్ల కంపెనీ వైఖరిపై స్థిరంగా ఉంది. వినియోగదారుల నమ్మకాన్ని కాపాడుకోవడానికి, అనధికారిక యాక్సెస్ నుంచి సెన్సిటివ్ ఇన్ఫర్మేషన్‌ను రక్షించడానికి ఎన్‌క్రిప్షన్ స్టాండర్డ్స్ కీలకమని భావిస్తోంది. వాస్తవానికి వాట్సాప్ బాగా గుర్తింపు పొందడానికి సెక్యూరిటీనే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలోనే తమ వేదికలో మెసేజ్‌లకు ఉన్న ఎన్‌క్రిప్షన్ విధానాన్ని తొలగించాలని చెబితే తాము భారత్ నుంచి తాము వెళ్లిపోతామని.. సేవలను నిలిపివేస్తామని వెల్లడించింది. దీనిపై వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది.

ముగిసిన రెండో దశ

న్యూఢిల్లీ : భారత్‌లో రెండో దఫా లోక్‌సభ ఎన్నికలు శుక్రవారం పూర్తయ్యాయి. 12 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం(యూటీలు)లోని 88 లోక్‌సభ స్థానాలకు ఈ ఎన్నికలు జరిగాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 64 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. త్రిపురలో గరిష్టంగా 76.23 శాతం పోలింగ్ నమోదైంది. అయితే తుది ఫలితాలు స్వల్పంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. యూపీలో ఓటింగ్ శాతం తగ్గగా..త్రిపురలో మళ్లీ పోలింగ్ శాతం పెరిగింది. కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో కనిష్టంగా 52.64 శాతం నమోదైంది. ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం, అసోంలో 70.66 శాతం పోలింగ్ నమోదు కాగా, బీహార్‌లో 53.05 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 72.13 శాతం, జమ్మూకాశ్మీర్‌లో 67.22 శాతం, కర్నాటకలో 63.90 శాతం, కేరళలో 63.97 శాతం, మధ్యప్రదేశ్‌లో 54.42 శాతం, మహారాష్ట్రలో 53.51, మణిపూర్‌లో 76.06 శాతం, పశ్చిమబెంగాల్‌లో 71.84 శాతం పోలింగ్ నమోదైంది.

త్రిపురలోని ఓ గ్రామస్తులు రోడ్ల నిర్మాణం చేయకపోవటంతో..పోలింగ్‌ను బహిష్కరించారు. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, కర్నాటకలో ఎండ దెబ్బకు ఓటర్లు అవస్థలు పడ్డారు. కేరళలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి.. నలుగురు ఓటర్లు కన్నుమూశారు. ఓటింగ్ సరళిపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈవీఎంలలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు కీలక నాయకుల భవితవ్యం నిక్షిప్తమైంది. తుది ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి.



ఎన్నికల అధికారులు ఈవీఎంలు, వీవీప్యాట్ మిషన్‌లను భద్రపరిచారు. 88 స్థానాల్లో దాదాపు 1202 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వీరిలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, శశి థరూర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, బీజేపీ నాయకురాలు హేమ మాలిని వంటి నేతలు ఉన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి తేజస్వీ సూర్యపై కేసు

రెండో దశ ఎన్నికలు చక్కగా ముగిశాయనీ, ఎన్డీయేకు వస్తున్న మద్దతు ప్రతిపక్షాన్ని మరింతగా నిరాశకు గురి చేస్తుందని మోడీ అన్నారు. ఓటర్లు ఎన్డీయే గుడ్ గవర్నెన్స్‌ను కోరుకుంటున్నారని ఆయన ట్వీట్ చేశారు. యువత, మహిళలు బలమైన ఎన్డీయేకు శక్తినిస్తున్నారని వివరించారు. మతం ఆధారంగా ఓట్లు అడిగాడన్న ఆరోపణలపై బీజేపీ బెంగళూరు సౌత్ అభ్యర్థి, ఆ పార్టీ బీజేవైఎం జాతీయాధ్యక్షుడు తేజస్వీ సూర్యపై కేసు నమోదైంది. ఓటర్లను అభ్యర్థిస్తూ సోషల్ మీడియాలో ఆయన ఒక వీడియోను పోస్ట్ చేశాడని ఈసీ వెల్లడించింది.

రాష్ట్రంలో ముగిసిన నామినేషన్ల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తయింది. అయితే ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, పరిశీలన అనంతరం ఎంత మంది మిగిలారనే వివరాలను అనే వివరాలు ఈసీ ఇంకా ప్రకటించ లేదు. రాష్ట్రంలోని17 పార్లమెంట్ నియోజక వర్గాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నుంచి వివరాలు అందిన తర్వాత ప్రకటించనున్నట్టు ఈసీ వెల్లడించింది. నాగర్ కర్నూలు లోక్‌సభకు బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ ఎంపీ మంద జగన్నాదం నామినేషన్‌ను ఎన్నికల అధికారి తిరస్కరించారు. ఆయన ఆ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసినప్పటికి బీ ఫాం అందించక పోవడంతో అది తిరస్కరణకు గురైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులతో పాటు ఇతర ప్రముఖుల నామినేషన్లు తిరస్కరణకు గురయినట్టు సమాచారం. కాగా ఉపసంహరణ గడువైన ఈ నెల 29 ముగిసిన తర్వాత పోటీలో నిలవబోయే తుది అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించనుంది.

పథకాలను సీఎం నిర్వీర్యం చేస్తున్నారు


(మొదటిపేజీ తరువాయి)

భరోసా ఇచ్చి ఓట్లు దండుకొని గద్దెనెక్కి... ఇప్పుడు జోగులాంబ సాక్షిగా, దేవుడు సాక్షిగా అంటూ ప్రమాణం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. యాసంగికి బోనస్ కాకుండా ఖరీఫ్‌కు ఇస్తామనడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మీటర్లు పెడితే రాష్ట్ర ప్రభుత్వం దానికి వత్తాసు పలికే అవకాశాలు ఉన్నాయన్నారు. కల్యాణ లక్ష్మి, పింఛన్ల పెంపుదల వంటి పథకాల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో మన గొంతును వినిపించే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లక్ష్మారెడ్డి, నాయకులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుర్రుమంటున్న సూరీడు

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్నా వశం కాని పరిస్థితి. ఎండ, వడగాల్పులతో డీహైడ్రేషన్‌కు గురై వడదెబ్బకు గురయ్యే అవకాశమున్న నేపథ్యంలో వీలైనంత మేర అరగంటకోసారి దాహం వేయకున్నా నీళ్లు తాగాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఐదు లీటర్ల నీటినైనా తాగాల్సిందే. దీనికి తోడు ఎండదెబ్బ నుంచి ఉపశమనం కలిగించే మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్ల లాంటివి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండలో తిరిగేవారైతే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ప్రతి ఒక్కరూ విధిగా తమ వెంట వాటర్ బాటిల్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలి.



మోడీ ఓ కాలనాగు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్ గుర్తుచేశారు. రూ.60 లక్షల కోట్లు విలువచేసే పబ్లిక్ రంగ సంస్థలను కార్పొరేట్ దోస్తులకు కట్టబెట్టి ఉపాధి లేకుండా చేశారని అన్నారు. రిజర్వేషన్స్‌ను కాపాడుకోవడంతో పాటు బీసీ జనగణన చేసి వాళ్లకు రిజర్వేషన్ ఇప్పించేందుకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీల్లో భరోసా ఇచ్చారని తెలిపారు. పదేండ్లు మోసం చేసిన బీజేపీకి ఓట్లు వేస్తారో...? లేక వంద రోజుల్లో ఇచ్చిన మాట మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారో ప్రజలు ఆలోచించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. కేసీఆర్ ఆరోగ్య శ్రీని ఆగం పట్టించి ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేస్తే కాంగ్రెస్ ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచింద న్నారు. కట్టెల పొయ్యి కష్టాలకు స్వస్తి పలికేందుకే రూ..500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను ఓడించాలని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి గుడుపుఠానీ నడుపుతున్నా యన్నారు. బిడ్డ బెయిల్ కోసం జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను బీజేపీలోకి తోలిందే కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌ను కేసీఆర్ గాలికి వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శెట్కార్‌ను గెలిపిస్తే జహీరాబాద్, నారాయణ ఖేడ్ ప్రాంతంలో 2 వేల ఎకరాల్లో ఫార్మా క్లస్టర్‌ను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎన్నికల తర్వాత మహిళా ఐటీఐ కాలేజీ ఇస్తామన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. బీజేపీని గెలిపిస్తే సమాజానికే పెను ప్రమాదం అన్నా రు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపిం చాలని కోరారు. ఈ సభలో అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సంజీవ రెడ్డి, మదన్ మోహన్, లక్ష్మి కాంతారావు, రోహిత్ చౌదరి పాల్గొన్నారు.



రాజీనామా లేఖతో హరీశ్‌రావు

అమరవీరుల స్థూపం వద్ద నివాళి

- రేవంత్ రాజీనామాకు ముందుకు రాలేదంటే మోసగించినట్టే
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-అంబర్‌పేట్

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అమలు చేస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా పత్రంతో హైదరాబాద్ గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని సవాల్ విసిరారు. శుక్రవారం హరీశ్‌రావు తన రాజీనామా లేఖతో అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో వచ్చానని తెలిపారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రేవంత్ రాలేని పక్షంలో తన సిబ్బందితోనైనా రాజీనామా పత్రాన్ని పంపించాలని సూచించారు. అందరి ముందు ఇద్దరి రాజీనామా పత్రాలను పెడదామన్నారు. రేవంత్‌రెడ్డి రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్టేనన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసం చేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ఇప్పటికే మోసం చేసిందని ఆరోపించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాటిచ్చి తప్పిందని.. సోనియమ్మ మాట అంటూ రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారని అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన తమకు రాజీనామాలు లెక్క కాదన్నారు. రైతుల రుణమాఫీ కోసం రాజీనామా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని.. రేవంత్ రెడ్డి సిద్ధమా కాదా అనేది తేల్చుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమన్నారు. తన రాజీనామాను జర్నలిస్టుల చేతికి ఇచ్చి వెళ్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, కేపీ వివేకానంద, గోపాల్, బండారి లక్ష్మారెడ్డి అక్కడకు చేరుకుని హరీశ్‌రావుకు మద్దతు తెలిపారు.

అమరవీరుల స్థూపానికి శుద్ధి

స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అమరవీరుల స్థూపాన్ని హరీశ్‌రావు వాడుకుంటున్నారంటూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో స్థూపాన్ని పసుపునీళ్లతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో నిరుద్యోగులు, యువతను హరీశ్‌రావు పొట్టనపెట్టుకున్నారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి అమరవీరుల స్థూపం వద్దకు రావడం వల్ల ఈ ప్రాంతం మైల పడిందని, అందుకే పసుపు నీళ్లతో శుద్ధి చేశామని తెలిపారు. పదేండ్లు బీఆర్ఎస్ నాయకులకు అమరవీరులు గుర్తుకు రాలేదని.. ఇప్పుడు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ స్థూపాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు.

సెమీ ఫైనల్‌లో కేసీఆర్‌ను ఓడించాం... ఫైనల్‌లో మోడీని ఓడించాలి

మీరే నాయకులకు, ప్రజలకు అనుసంధాన కర్తలు : సోషల్ మీడియా వారియర్స్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సెమీ ఫైనల్‌గా భావించిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించామనీ, ప్రస్తుతం ఫైనల్ మ్యాచ్ అయిన లోక్‌సభ ఎన్నికల యుద్ధంలో మోడీని ఓడించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. నాయకులకు, ప్రజలకు అనుసంధాన కర్తగా నిలవాలని వారిని కోరారు. నాయకులు ఎన్ని ఉపన్యాసాలిచ్చినా, ఆ విషయాలు ప్రజలకు చేరవేయడమే ముఖ్యమన్నారు. భగవంతుడికి, భక్తుడికి అనుసంధానంగా ఊదిబత్తీ ఉన్నట్టు నాయకులకు, ప్రజలకు సోషల్ మీడియా వారియర్స్ అనుసంధాన కర్తలుగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యంపైన, రిజర్వేషన్లపై బీజేపీ దాడులు చేస్తోందన్నారు. ఎన్నికల కోసం మతాన్ని ఏజెన్సీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు. దాన్ని సోషల్ మీడియా ఎదుర్కోవాలని కోరారు. ఇలాంటి విషయాలను సమయస్ఫూర్తితో తిప్పి కొట్టాలని చెప్పారు. 'భగవంతుడు గుడిలో ఉండాలి.భక్తి గుండెల్లో ఉండాలి. కానీ మతాన్ని బహిరంగంగా రెచ్చగొట్టి బీజేపీ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తోంది' అని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.

ప్రజలకు చేర్చేదే సోషల్ మీడియా

ఎంత పెద్ద విషయమైనా ప్రజలకు చేర్చేదే సోషల్ మీడియా అన్నారు. క్రికెట్ ఫార్మెట్ గతంలో మాదిరిగా లేదనీ, ఎంతో మారిపోయిందన్నారు. ఇప్పుడున్న ఫార్మెట్‌లో సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్ కూడా ఆడలేరన్నారు.అదే మాదిరిగా సోషల్ మీడియా వచ్చిన తర్వాత వార్తల్లో వేగం పెరిగిందన్నారు. 'వార్తలను మరుసటి రోజు న్యూస్ పేపర్‌లో చదువుకునే వాళ్లం. న్యూస్ ఛానల్స్ వచ్చినా...ఉదయం నుంచి రెండు మూడు సార్లు మాత్రమే వార్తలు ప్రసారం అయ్యేవి. ఇప్పుడు అవి ప్రతి గంటకు వార్తలు ప్రసారం చేస్తున్నాయి. సామాజిక మాధ్యమం వచ్చాక ప్రతి సెకన్‌కు వార్తలు బయటకు వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి...సమాచారం అందరికీ చేరవేయాలి. దీన్ని వారియర్లు గుర్తించాలి' అని సూచించారు. దాని వల్లనే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. బీజేపీ భావజాలమంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చినదేనన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే వారి విధానాన్ని ఈస్టిండియా కంపెనీ మొదట ప్రవేశ పెట్టి, ఆ తర్వాత క్రమంగా దేశం మొత్తాన్ని ఆక్రమించిందని గుర్తు చేశారు. ప్రధాని మోడీ కూడా బ్రిటీష్ విధానాన్ని పాటించి దేశాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీజేపీ అంటే...బ్రిటిష్ జనతా పార్టీ. బ్రిటిష్ వారి నుంచి స్ఫూర్తిగా తీసుకున్నారు.పైసల కోసం పని చేసే వాళ్ల బీజేపీ, బీఆర్ఎస్‌లో ఉంటారు. ప్రాణానికి ప్రాణంగా పార్టీ కోసం పని చేసే వాడు కాంగ్రెస్‌లో ఉన్నారు. నాయకుడికి వెన్నంటి నిలబడేవాడే సామాజిక వారియర్ అని కొనియాడారు.

కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు

కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేవంత్ ఉంటే తమ ఆటలు సాగబోవనీ, ఆయన లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి బీఆర్ఎస్ నేతలు వచ్చారని తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారనీ, అదెలా సాధ్యం? అని ప్రశ్నించారు. ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని బీజేపీ చేస్తోందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోందని తెలిపారు.

హరీశ్‌రావ్.. నీ రాజీనామా స్పీకర్ ఫార్మెట్‌లో లేకుంటే చెల్లుతుందా?

- రుణమాఫీ చేసి తీరుతాం
- ఆగస్టు 15న సిద్దిపేటకు శని వదిలిపోతుంది

స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా చెల్లుతుందా? అంటూ హరీశ్‌రావును సీఎం రేవంత్ ప్రశ్నించారు. తన మామ చెప్పిన సీస పద్యమంతా రాజీనామా లేఖలో రాసుకొచ్చారని ఎద్దేవా చేశారు. మళ్లీ చెప్తున్నా... ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామన్నారు. స్పీకర్ ఫార్మెట్‌లో హరీశ్‌రావు రాజీనామా లేఖను సిద్ధం చేసుకోవాలని సవాల్ విసిరారు. ఆ రోజు సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందని చెప్పారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? అని ప్రశ్నించారు. దానికి రూ.30-40వేల కోట్లు అవుతుందన్నారు. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా? అని ప్రశ్నించారు. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు అమరవీరుల స్థూపం గుర్తుకొస్తుందన్నారు.



హరీశ్‌రావు ఓ జోకర్

స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా లేఖ ఇవ్వాలి

- ఆయనదంతా ఓ డ్రామా
- రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ముంచింది
- బీజేపీకి తెలంగాణ రావడం ఇష్టం లేదు : మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర రాజకీయాల్లో హరీశ్‌రావు ఓ జోకర్‌గా మారారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎద్దేవా చేశారు. స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా చేయకుండా, రెండు పేజీల లేఖతో అమరవీరుల స్థూపం వద్ద ఆయన డ్రామాలాడారని ఎద్దేవా చేశారు. పదేండ్లపాటు అధికారంలోకి ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని ముంచిందన్నారు. అసలు తెలంగాణ రావడం బీజేపీకి ఇష్టం లేదని ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామంటూ సీఎం రేవంత్ ప్రకటిస్తే.. ఆ ఒక్క హామీ కాదు.. మొత్తం 13 హామీలు నెరవేర్చాలనీ, లేదంటే రాజీనామకు సిద్ధం కావాలని సవాల్ చేస్తూ.. ఓ డూప్లికేట్ రాజీనామాతో ఆయన కొత్త నాటకానికి తెరదీశారని విమర్శించారు. గతంలో పెట్రోల్ పోసుకుని అగ్గి పెట్టె దొరక లేదంటూ ఆనాడు ఎలాగైతే డ్రామాలాడి వందలమంది అమాయకపు బిడ్డలను పొట్టన పెట్టుకున్నడో.. ఇప్పుడూ ఆయన మళ్లీ అదే డ్రామాను ఆరంభించారని ఎద్దేవా చేశారు. ఆయన డ్రామాలు చిన్నపిల్లలకు కూడా తెలిసిపోయాయని ఎద్దేవా చేశారు.

ఆర్థిక మంత్రిగా ఉండి ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇవ్వడం చేతకాని దద్దమ్మ అని విమర్శించారు. మామ, అల్లుళ్లు చేసిన లక్షల కోట్ల అప్పులకు ప్రతీనెల రూ. 26వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా మూతపడుతుందని తెలిపారు. ఆ పార్టీలో హరీశ్ ఓ సర్వెంట్‌గా ఓనరు ఏం చెప్తే అదే చేయాల్సిందేనన్నారు. మామ తర్వాత తానే సీఎం అవుతా అన్నట్టు ఆయనకు ఆయనే ఊహించుకుని ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాటి అగ్గిపెట్టె మోసానికి, ఈనాటి రాజీనామా నాటకానికి ఏమాత్రం తేడా లేదన్నారు. హరీశ్‌రావుకు దమ్ముంటే మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో డిపాజిట్ దక్కించుకోవాలని సవాల్ విసిరారు. ఈఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడే తొమ్మిది సీట్లు గెలిచిన కేసీఆర్... ప్రతిపక్షంలో ఉండి 8 నుంచి 12 సీట్లు వస్తాయంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. హరీశ్‌రావు డ్రామాలు బంద్‌చేసి అక్రమంగా సంపాదించిన సొమ్ముతో దుబాయ్‌కో, ఇంకెక్కడికైనా వెళ్లి బతికితే మంచిదని హెచ్చరించారు.



నవచిత్రం

పెళ్ళి సమస్యను వినోదాత్మకంగా చూపించాం

అల్లరి నరేష్ తాజాగా నటించిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు.

అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి.

మే 3న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత రాజీవ్ చిలక మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.



రాజీవ్ చిలక

- సినిమాలు నిర్మించాలనే ప్రణాళికతో పరిశ్రమలోకి వచ్చాను. మంచి కథ కోసం చూస్తున్నపుడు దర్శకుడు మల్లి ఈ కథ చెప్పారు. పెళ్లి అనేది అందరూ రిలేట్ చేసుకునే అంశం. ఈ కథలో కామెడీ, ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్స్, ఫ్యామిలీ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ జోనర్ సినిమా మా మొదటి సినిమాగా సెట్ అవుతుందని భావించాం.
- యానిమేషన్ రంగం చాలా కష్టంతో కూడుకున్నది. ముందు కంపెనీని సుస్థిరం చేసే దిశగా పని చేశాం. అయితే సినిమాలు చేయాలని ఎప్పటినుంచో ఉంది. దాదాపు ఆరు యానిమేషన్ చిత్రాలు చేశాం. కంపెనీ స్థిరపడిన తర్వాత సినిమాల్లోకి రావాలని భావించాం. ఈ క్రమంలో కొంత సమయం పట్టింది. ఇకపై వరుసగా సినిమాలని నిర్మిస్తాం. ఈ కథ విన్నాకా ఫస్ట్ అల్లరి నరేష్ గారినే అనుకున్నాం. ఈ కథ నరేష్‌కే యాప్ట్. ఆయనకి ఈ కథ చాలా నచ్చింది. పెళ్లి అనేది నేటి రోజుల్లో తన ఒక్కడికే సమస్య, తనకే పెళ్లి కావడం లేదనే ధోరణితో చాలా మంది మానసికంగా క్రుంగుబాటుకి గురౌతున్నారు. ఈ రోజుల్లో సెటిల్ అవ్వడం కంటే పెళ్లి అవ్వడం పెద్ద టాస్క్‌గా మారింది. ఒకప్పుడు బంధువులు, చుట్టాలు, చుట్టుపక్కల ఉన్న వాళ్ళే పెళ్లి సంబధాలు చూసే వారు. కానీ ఇప్పుడు రోజులు మారిపోయాయి. ఒకొక్కరూ ఒకొక్క రాష్ట్రంలో, దేశంలో ఉంటున్నారు. పెళ్లి కోసం వెబ్ సైట్స్ పై ఆధారపడుతున్నారు. మ్యాట్రీమోనీ సైట్స్ ద్వారానే లక్షల్లో పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి. పైగా ఇందులో ఒకరిగురించి ఒకరికి తెలీయదు కూడా. జీవితానికి సంబధించిన పెద్ద నిర్ణయాన్ని ఇలా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. ఇది నేడు యువత ఎదుర్కొంటున్న సమస్య. అందరూ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్. ఈ కథ చాలా వినోదాత్మకంగా చెప్పాం. కామెడీ, డ్రామా, హ్యూమర్, సాంగ్స్ ఇలా అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా వచ్చాయి.
- కొన్ని టైటిల్స్ అనుకున్నాం కానీ సరిగ్గా సెట్ కాలేదు. అలాంటి సమయంలో నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' టైటిల్ సూచించారు. నిజానికి ఈ కథకు యాప్ట్ టైటిల్ ఇది. ఇందులో హీరోని అందరూ పెళ్లి ఎప్పుడని అడుగుతుంటారు. దీంతో ఇరిటేషన్‌లో హీరో పలికే సహజమైన డైలాగ్ 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ టైటిల్ పెట్టడం పెద్ద బాధ్యత. ఈవీవీగారి క్లాసిక్ సినిమా అది. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలై టైటిల్ వాడుకోవచ్చని పర్మిషన్ ఇచ్చారు.
- చాలా కాలం తర్వాత ఓ మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మేం ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం.

ఓ ఆత్మ ప్రేమకథ



ఆశిష్, వైష్ణవి చైతన్య

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో, హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు.

'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ హర్రర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా మే 25న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. రానున్న వేసవిలో వెన్నులో వణుకు పుట్టించేలా ఓ ఆత్మ ప్రేమకథతో బ్లాక్ బస్టర్ సాధిస్తామని దర్శక, నిర్మాతలు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

'ఇప్పటి వరకు ఎన్నో హర్రర్ థ్రిల్లర్స్ వచ్చాయి. వాటితో పోలిస్తే ఇది చాలా భిన్నంగా ఉంటుంది. దెయ్యాన్ని ప్రేమించాలని ఆరాటపడే ఓ యువకుడి కథే ఇది. ఓ పక్క భయపెడుతూనే మరో పక్క అందమైన ప్రేమకథని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రేక్షకులకు కావాల్సిన అన్ని రకాల అంశాలూ ఉన్నాయి. ఇది కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పించే సినిమా అని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఆశిష్, వైష్ణవి చైతన్య పోషించిన పాత్రలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతాయి. అలాగే ఈ కథలోని సోల్ అందర్నీ బాగా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.

సినిమాటోగ్రాఫర్ పి.సి.శ్రీరామ్ సినిమాటోగ్రఫీ, అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి.



ఆటలు



ఈడెన్‌గార్డెన్స్‌లో రికార్డులు బద్దలయ్యాయి. టీ20 క్రికెట్ చరిత్రలోనే రికార్డు లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ ఊదేసింది. 262 లక్ష్యాన్ని మరో 8 బంతులు ఉండగానే ఛేదించి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. జానీ బెయిర్‌స్టో (108 నాటౌట్), శశాంక్ సింగ్ (68 నాటౌట్) ఊచకోత ఇన్నింగ్స్‌లో విశ్వరూపం చూపించారు. కోల్‌కత ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (75), సునీల్ నరైన్ (71) చెలరేగటంతో ఆ జట్టు తొలుత 261 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

- పంజాబ్ కింగ్స్ రికార్డు ఛేదన
- బెయిర్‌స్టో, శశాంక్ సింగ్ అదుర్స్
- కోల్‌కత 261/6, పంజాబ్ 262/2

ఐపీఎల్‌లో నేడు

ఢిల్లీ X ముంబయి
వేదిక : న్యూఢిల్లీ , మ॥ 3.30
లక్నో X రాజస్థాన్
వేదిక : లక్నో , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

నవతెలంగాణ-కోల్‌కత

జానీ బెయిర్‌స్టో (108 నాటౌట్, 48 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సులు), శశాంక్ సింగ్ (68 నాటౌట్, 28 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సులు), ప్రభుసిమ్రన్ సింగ్ (54, 20 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. 262 పరుగుల రికార్డు లక్ష్యాన్ని 18.4 ఓవర్లలోనే ఊదేశారు. అసాధ్యమనుకున్న ఛేదనలో టాప్-4 బ్యాటర్లు ఊహకందని బ్యాటింగ్ ప్రదర్శన చేసిన పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో ప్రపంచ రికార్డు విజయం సాధించింది. అంతకుముందు,

ఫిల్ సాల్ట్ (75, 37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులు), సునీల్ నరైన్ (71, 32 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు), వెంకటేశ్ అయ్యర్ (39, 23 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (28, 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు), ఆండ్రీ రసెల్ (24, 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) రాణించగా కోల్‌కత నైట్‌రైడర్స్ 261/6 పరుగులు చేసింది.

అసాధ్యం సుసాధ్యం! : 262 పరుగుల లక్ష్యం. టీ20 క్రికెట్ చరిత్రలో ఇంతటి లక్ష్యాన్ని ఏ జట్టూ ఛేదించలేదు. వరుస పరాజయాల నైరాశ్యంలో ఉన్న పంజాబ్ కింగ్స్ సగంలోనే చేతులెత్తేస్తుందని అనుకున్నారు. కానీ పంజాబ్ కింగ్స్ ఓపెనర్ జానీ బెయిర్‌స్టో (108 నాటౌట్) అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. ఆఖరు వరకు ఓ ఎండ్‌లో నిలిచి పరుగుల వరద పారించిన బెయిర్‌స్టో 45 బంతుల అజేయ సెంచరీతో కదం తొక్కాడు. ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (54)తో కలిసి బెయిర్‌స్టో తొలి వికెట్‌కు ఆరు ఓవర్లలోనే 93 పరుగులు జోడించి ఛేదనకు గట్టి పునాది వేశాడు. రికార్డు ఛేదనలో మంచి ఆరంభం దక్కినా.. మిడిల్ ఓవర్లలో వెనక్కి తగ్గటం ఎన్నో మ్యాచుల్లో కనిపించినా.. పంజాబ్ ఆ పొరపాటు చేయలేదు. రొసో (26) జతగా ముందుకు సాగిన బెయిర్‌స్టో... ఆ తర్వాత శశాంక్ సింగ్ (68 నాటౌట్)తో జతకట్టి లాంఛనం ముగించాడు. 24 సిక్సర్లు, 15 ఫోర్లతో దండెత్తిన పంజాబ్ బ్యాటర్లు మరో 8 బంతులు ఉండగానే ప్రపంచ రికార్డు సృష్టించారు. కోల్‌కత స్పిన్నర్ సునీల్ నరైన్ (1/24) కండ్లుచెదిరే మాయజాలం ప్రదర్శించినా.. ఇతర బౌలర్లను బెయిర్‌స్టో, శశాంక్ సింగ్ ఊచకోత కోశారు. ప్రభుసిమ్రన్ 18 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. బెయిర్‌స్టో 23 బంతుల్లో అర్థ సెంచరీ.. 45 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. శశాంక్ సింగ్ సైతం 23 బంతుల్లో అర్థ సెంచరీ మార్క్ చేరుకున్నాడు.



టైటిల్ నిలుపుకుంటారా?

నేటి నుంచి థామస్ కప్ పోరు
ఉబెర్ కప్ బరిలో యువ షట్లర్లు

చెంగ్డూ (చైనా) : రెండేండ్ల క్రితం పసిడి ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించిన భారత మెన్స్ బ్యాడ్మింటన్ జట్టు.. చెంగ్డూ వేదికగా టైటిల్ నిలుపుకునేందుకు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతుంది. ఇటీవల కాలంలో భారత మెన్స్ షట్లర్లు నిలకడ లేమి ప్రదర్శనతో కంగారూ పెడుతున్నా.. థామస్ కప్‌లో మళ్లీ మెడల్ కొట్టేందుకు సై అంటున్నారు. యువ స్టార్స్ లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జ్‌లు సింగిల్స్ బరిలో ఉన్నారు. సీనియర్ షట్లర్లు కిదాంబి శ్రీకాంత్, హెచ్.ఎస్ ప్రణయ్‌లు రొటేషన్‌లో ఆడే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల విశ్రాంతి తీసుకున్న డబుల్స్ అగ్ర జోడీ సాత్విక్, చిరాగ్‌లు ప్రతిష్టాత్మక టోర్నీ బరిలోకి దిగుతున్నారు. అర్జున్, కపిల జోడీ సైతం అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఇండోనేషియా, థాయ్‌లాండ్, ఇంగ్లాండ్‌తో కలిసి గ్రూప్-సిలో ఉన్న టీమ్ ఇండియా ప్రతి మ్యాచ్‌లో చావోరేవో తేల్చుకోవాల్సి ఉంటుంది. ఇక, పి.వి సింధు దూరమైన వేళ యువ షట్లర్లతో భారత్ ఉబెర్ కప్‌లో బరిలోకి దిగుతోంది. చైనా, సింగపూర్, కెనడాలతో కూడిన గ్రూప్-ఏలో నాకౌట్ దశకు చేరటం భారత అమ్మాయిలకు కఠిన సవాల్‌గా మారింది. అష్మిత చాలిహా, అన్మోల్ కార్బ్‌లు ఉబెర్ కప్‌లో భారత్‌ను ముందుండి నడిపించనున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'సికింద్రాబాద్' కు బీఆర్ఎస్ సమన్వయకర్తల నియామకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంటుకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు. పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్లా సోహెల్, (జూబ్లీహిల్స్), తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ రాజీవ్ సాగర్ (సికింద్రాబాద్), సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ (అంబర్ పేట్), మాజీ మంత్రి మహమ్మద్ అలీ (నాంపల్లి)తో పాటు ఆయా నియోజకవర్గాలకు సమన్వయకర్తల పేర్లను ప్రకటించారు.

పార్టీ కార్యాలయాల్లో జెండావిష్కరణ కార్యక్రమాలు

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పూర్తిగా నిమగ్నమైన నేపథ్యంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను జిల్లా కార్యాలయాల్లో జరుపుకోవాలని సూచించారు. పార్టీ జిల్లా కార్యవర్గాలతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పార్టీ తరపున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

2001 ఏప్రిల్ 27న తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన బీఆర్ఎస్ (టీఆర్ఎస్), రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతులు, శ్రామికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాలు, పేద వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటుందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఉదయం 9 గంటలకు ఆయన గులాబీ జెండాను ఎగురేసి ఆవిర్భావ దినోత్సవ జెండాలను లాంఛనంగా ప్రారంభిస్తారు.

ఆ నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు : బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

అమరుల స్థూపాన్ని తాకే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కాంగ్రెస్ కుట్ర కారణంగానే 369 మంది అమరులయ్యారనీ, వారికి నివాళిగా అమరవీరుల స్థూపాన్ని నిర్మించారని తెలిపారు. సీఎం సవాల్‌ను స్వీకరించిన తమ నేత హరీశ్ రావు రాజీనామాతో లేఖతో వచ్చారని చెప్పారు. అమరవీరుల స్థూపం చరిత్ర రేవంత్ రెడ్డికి గానీ, ఆయన అనుచరలకు గానీ తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు సమైక్యవాదుల తొత్తులు..వారు పెంచుతున్న కుక్కలని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు డిమాండ్ చేసిన రుణమాఫీ గురించి మాట్లాడకుండా సీఎం రేవంత్ విషయాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ దళితులకు మూడెకరాల భూమిని కొనిచ్చిందనీ, భూముల రేట్లు పెరగడంతో దళిత బంధు పథకం తెచ్చిందని గుర్తుచేశారు.



కుల్గాంలో కిసాన్ మజ్దూర్ మెగా ర్యాలీ

కుల్గాం : జమ్ము కాశ్మీర్‌లోని కుల్గాంలో శుక్రవారం కిసాన్ మజ్దూర్ మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఎం నాయకులు మహమద్ యూసఫ్ తరిగామి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో అనంత్‌నాగ్-రాజౌరీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఇండియా వేదిక మద్దతుతో పోటీ చేస్తున్న ఎన్‌సి అభ్యర్థి మెయిన్ అల్తాఫ్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ ర్యాలీలో డిడిసి కుల్గాం చైర్‌పర్సన్ మహమ్మద్ అఫ్జల్ పారీయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గులాం నబీ మాలిక్, సిపిఎం జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ రథెర్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్‌గా తొలి మహిళ రమాదేవి



V. S. RAMADEVI (15 January 1934 – 17 April 2013)

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పడినప్పటి నుంచీ ఇప్పటివరకూ 25 మంది చీఫ్ ఎలక్షన్ కమిషనర్లుగా పనిచేశారు. వీరిలో ఒక్కరే మహిళ కావడం విశేషం. ఆమె పేరు వి.ఎస్.రమాదేవి. ఆమె తెలుగు మహిళ కావడం విశేషం. అయితే రమాదేవి ఎలక్షన్ కమిషనర్‌గా కేవలం 16 రోజులే పనిచేశారు. 1990 నవంబర్ 26వ తేదీన సిఇసిగా బాధ్యతలు చేపట్టారు. 16 రోజుల అనంతరం పదవీవిరమణ చేశారు. అనంంతరం హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక గవర్నర్‌గా చేశారు. కర్ణాటకకు తొలి మహిళా గవర్నర్‌గా కూడా రమాదేవి రికార్డు నెలకొల్పారు. సిఇసి కాకమునుపు కేంద్ర న్యాయశాఖ స్పెషల్ సెక్రటరీగా, లా కమిషన్ మెంబర్ సెక్రటరీగా, రాజ్యసభ సెక్రటరీ జనరల్‌గా పలు హోదాల్లో పనిచేశారు.

గుల్బర్గాలో నువ్వా..నేనా..!

- కాంగ్రెస్ అభ్యర్థిగా ఖర్గే మేనల్లుడు రాధాకృష్ణ
- బిజెపి నుంచి సిట్టింగ్ ఎంపి జాదవ్

కర్ణాటకలోని గుల్బర్గా ఎంపి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు కొనసాగుతోంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గె ఈసారి పోటీలో లేరనే విషయం తెలిసిందే. ఖర్గె స్థానే ఆయన మేనల్లుడు రాధాకృష్ణ దొడ్డమానిని కాంగ్రెస్ బరిలోకి దింపింది. 2019 తప్ప ఓటమి లేని ఖర్గేకి ఈసారి గుల్బర్గా గెలుపు ఎంతో ప్రతిష్టాత్మకం కానుంది. 10 సార్లు అసెంబ్లీ, రెండు సార్లు లోక్‌సభకు ఎన్నికైన ఖర్గే, రాధాకృష్ణ గెలుపుపై దృష్టి సారించారు. ఇప్పటికే పలుమార్లు ప్రచారంలో పాల్గొన్నారు.

ఖర్గే చిన్న తమ్ముడు దొడ్డమాని రాధాభాయ్, ఖర్గే కుమారుడు ప్రియంక్‌తో పాటు శరణప్రకాష్ పాటిల్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఐదు గ్యారంటీలు, కల్యాణ కర్ణాటక ఆర్టికల్ 371జె అంశం, బిజెపి వైఫల్యాలను ప్రచారాస్త్రాలుగా చేసుకొని వాటిని ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. దొడ్డమాని సౌమ్యతకు అక్కడి ప్రజలు సానుకూలత చూపుతుండటంతో హస్తం గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది.

మరోవైపు బిజెపి కూడా గుల్బర్గాలో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ ఎంపి ఉమేష్ జాదవ్‌కు సీటు కేటాయించింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన జాదవ్ 2019లో కాషాయ జెండా కప్పుకున్నారు. కేంద్రంపై వ్యతిరేకత, రాష్ట్రానికి ప్రాజెక్టులను తేలేకపోవడం వంటి ప్రతికూలతలను జాదవ్ ఎదుర్కొంటున్నారు.

ఎన్నికల తరుణంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు బిజెపి టెక్స్‌టైల్ పార్క్, బెంగళూరు టు కల్బుర్గి వరకు రెండు రైళ్ల వంటివి కేటాయించింది.

ఈ ఎన్నికల్లో జాదవ్‌కు రాధాకృష్ణ గట్టి పోటీ ఇవ్వనున్నారు. గుల్బర్గా నియోజవర్గ పరిధిలో ఎనిమిది అసెంబ్లి స్థానాలున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వాటిలో ఆరు కాంగ్రెస్ గెలవగా, మిగిలిన రెండు చోట్ల బిజెపి, జెడిఎస్ గెలిచాయి. ఇక్కడ మే 7న ఎన్నికలు జరుగుతాయి.



లక్ష్యాలను చేరుకోని పీఎం కిసాన్

- ఆరు వేల సాయం ఏ మూలకు?
- కఠిన నిబంధనలతో నానాటికీ తగ్గిపోతున్న లబ్ధిదారులు
- రెట్టింపు కాని అన్నదాత ఆదాయం
- భూమి లేని రైతులకు లభించని బాసట
- పథకానికి అంటిన అవినీతి మకిల

న్యూఢిల్లీ : వ్యవసాయ సంక్షేమమే ధ్యేయంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతోంది. ముఖ్యంగా రైతన్నల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిపోయింది. భూమి లేని రైతులకు ఈ పథకం ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అంటే 2.4 కోట్ల రైతు కుటుంబాలు ఈ పథకానికి దూరంగా ఉండిపోయాయి. దీనికి తోడు పథకం అమలులో అవినీతి చోటుచేసుకోవడంతో నిధులు వృథా అవుతున్నాయి.

రైతు కుటుంబాలకు ఈ పథకం కింద ఏటా మూడు విడతలుగా మొత్తం ఆరు వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారు. పథకం ద్వారా దేశంలో తొమ్మిది కోట్ల మంది రైతులు లబ్ది పొందినప్పటికీ 2022లో జాతీయ సగటు వ్యవసాయ ఆదాయం బీజేపీ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో 70 శాతం కంటే తక్కువగానే ఉంది. కేంద్రం ఏటా అందజేస్తున్న ఆరు వేల రూపాయల ఆర్థిక సాయం కూడా రైతులందరికీ చేరడం లేదు. కేవలం భూమి ఉన్న రైతులకే ఈ సాయం లభిస్తోంది. 2018 డిసెంబర్ 1న ప్రారంభమైన ఈ పథకాన్ని తొలుత చిన్నకారు, సన్నకారు రైతుల కోసం ఉద్దేశించారు. అయితే ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేశారు. 2019 ఫిబ్రవరిలో...అంటే లోక్‌సభ ఎన్నికలకు ముందు దీనిని మధ్యంతర బడ్జెట్‌లో చేర్చారు.

భూమి లేని రైతులను విస్మరించారు

భూమి లేని రైతులను విస్మరించడం ఈ పథకంలో ప్రధాన లోపంగా కన్పిస్తోంది. 2011లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో 5.37 కోట్ల కుటుంబాలకు భూమి లేదు. 2019లో నిర్వహించిన మరో సర్వే ప్రకారం 2.4 కోట్ల రైతు కుటుంబాలు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాయి. 2019లో జరిపిన సర్వేను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ 2.4 కోట్ల కుటుంబాలకు పీఎం-కిసాన్ పథకం ప్రయోజనాలు అందడం లేదు.

తగ్గిపోతున్న లబ్ధిదారులు

పథకాన్ని ప్రారంభించి ఐదు సంవత్సరాలు గడిచాయి. ఇప్పటి వరకూ లబ్ధిదారులకు 16 విడతలుగా ఆర్థిక సాయాన్ని విడుదల చేశారు. 2021-22 నాటికి పథకంలో 11.2 కోట్ల మంది రైతులు (11వ విడత చెల్లింపుల సమయానికి) చేరారు. అయితే ఆ తర్వాత 12, 13 విడతల ఆర్థిక సాయం అందించే నాటికి లబ్ధిదారుల సంఖ్య బాగా తగ్గిపోయింది. 14వ విడత చెల్లింపులు జరిపినప్పుడు లబ్ధిదారుల సంఖ్య 9.6 కోట్లకు చేరింది. లబ్ధిదారుల సంఖ్య ఎందుకు తగ్గుతోందో ప్రభుత్వం వివరణ ఇవ్వడం లేదు. అయితే నిబంధనలను కఠినతరం చేయడం, వివిధ రాష్ట్రాలలో అవకతవకలు చోటు చేసుకోవడం దీనికి కారణంగా తెలుస్తోంది. రైతుల పేరుతో కొందరు బయటి వ్యక్తులు ఆర్థిక సాయం పొందారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

గత సంవత్సరం మార్చి నాటికి మూడు కోట్ల మంది మహిళా రైతులు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య రెండు కోట్లకు తగ్గిపోయింది. ఫిబ్రవరి నాటికి ఈ పథకం కింద లబ్ది పొందిన రైతుల సంఖ్య 8.71 కోట్లు. ఆర్థిక సాయం పొందడానికి సవాలక్ష నిబంధనలు విధించడంతో పథకంపై రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. అనేక రాష్ట్రాలలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయి.

రాష్ట్రాల బాసట

కొన్ని రాష్ట్రాలు పీఎం- కిసాన్‌కు అనుబంధంగా పథకాలు అమలు చేస్తున్నాయి. తెలంగాణలో రైతుబంధు పథకం ఆ కోవకు చెందినదే. ఆంధ్రప్రదేశ్, ఒడిషా, హర్యానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు భూమి లేని, కౌలు రైతులకు కూడా పథకాలను అమలు చేస్తున్నాయి. జార్ఖండ్, హర్యానా రాష్ట్రాలు నిరుపేద రైతులే లక్ష్యంగా పథకాలు ప్రవేశపెట్టాయి. అనేక రాష్ట్రాలు నేరుగా రైతులకు నగదు బదిలీ చేస్తూ అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తున్నాయి.

ఇదేం సాయం?

ఏటా మూడు విడతలుగా అందజేస్తున్న ఆరు వేల రూపాయల ఆర్థిక సాయం ఏ మూలకూ చాలడం లేదు. రైతన్నల ఆదాయంపై అది ఏ మాత్రం ప్రభావం చూపలేకపోతోంది. రైతు కుటుంబం నెలకు సగటున రూ. 10,218... అంటే ఏడాదికి రూ.1,22,616 ఆదాయం పొందుతోందని 2019లో అంచనా వేశారు. 2022 నాటికి వార్షిక ఆదాయం రూ.1,67,000కు పెరిగి ఉండవచ్చునని అంచనా. మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు కుటుంబం ఏడాదికి రూ.2,42,998 ఆదాయం పొందాల్సి ఉంది. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఏటా ఇస్తున్న ఈ ఆరు వేల రూపాయల సాయం ఏ మాత్రం సరిపోదు.

దేశంలోని 76.5 శాతం రైతు కుటుంబాలకు రెండున్నర ఎకరాల కంటే తక్కువ భూమే ఉంది. వీరి సగటు నెలసరి ఆదాయం చాలా తక్కువ. ప్రతి ఏటా పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో పోలిస్తే కేంద్రం ఇస్తున్న ఆర్థిక సాయం రైతన్నల ఇబ్బందులను ఏ మాత్రం తొలగించదు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే 2019లో ఇచ్చిన ఆరు వేల రూపాయల ఆర్థిక సాయం 2023 నాటికి రూ.4,800తో సమానం. అంటే దీనర్థం రైతుల ఆదాయం 2016 నుండి 2024 నాటికి కూడా రెట్టింపయ్యే అవకాశాలు లేవు.

హామీలను నిలబెట్టుకోని హరీశ్‌రావు



- చెల్లని పత్రాలతో రాజీనామా లేఖలా?
- పదేండ్ల బీజేపీ పాలనలో మెదక్‌కు ఒరిగిందేంటి?
- మాట ఇస్తే.. తప్పించుకునేది కాంగ్రెస్ పార్టీ కాదు : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ- జగదేవపూర్

ఉత్త కాగితాలతో హరీశ్‌రావు సవాల్ విసరడం కాదని, ముందు మాట మీద ఉండటం అలవాటు చేసుకోవాలని, ఇప్పటికి ఎన్నిసార్లు మాట తప్పారో ప్రజలకు తెలుసని మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ అమరవీరుల పేరు మీద పదవులు అనుభవించిన మీరు ప్రజల్లో తేల్చుకోవాలని తెలిపారు. ఆగస్టులో నువ్వు నిజమైన రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండమని స్పష్టంచేశారు. శుక్రవారం జగదేవపూర్ మండలం దౌలపూర్ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం జిల్లా నాయకులు రచమల్ల బంగారు రెడ్డి ఇంటి వద్ద మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని అన్నారు. దేవుడిపై బీజేపీ రాజకీయం చేస్తుందని, దేవుని పేరుతో ఓట్లు దండుకోవాలని చేస్తే ప్రజలు సహించరని విమర్శించారు. పదేండ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మెదక్‌కు చేసింది ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పరిస్థితి కూడా అందరికీ అర్థమైనది అని తెలిపారు. కొండగట్టులో బస్సు బోల్తాపడి ప్రయాణికులు చనిపోతే కనీసం పరామర్శ లేదని, కానీ ఇవ్వాళ మీరు రైతుల గురించి మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ గడ్డ నుంచి నీలం మధును ఎంపీగా గెలిపించి రాహుల్ గాంధీకి బహుమానంగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఆంక్షారెడ్డి, నాయకులు ఎలక్షన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, ఎంపీపీ బాలేశం గౌడ్, పీర్లపల్లి ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, మైనార్టీ నాయకులు అజీజ్, నాయకులు సుధాకర్ రెడ్డి, కృష్ణ మండల నాయకులు నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు మే 3

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువు వచ్చేనెల మూడో తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఎవిఆర్ఎన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి కామర్స్, ఇంగ్లీష్, ఎడ్యుకేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్‌పోర్టల్ www.braou.ac.in ýñ<' www.braouonline.in ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు ఫీజు రూ.1500, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు రూ.వెయ్యి నిర్ణయించామని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో డెబిట్/ క్రెడిట్ కార్డ్ ద్వారా లేదా టీఎస్/ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లో వచ్చేనెల మూడో తేదీ వరకు చెల్లించాలని కోరారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష అదేనెల 25న ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హైదరాబాద్ కేంద్రంలో మాత్రమే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్‌ను లేదా 040-23680411/498/240 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

2025 నుంచి ఏడాదికి రెండుసార్లు బోర్డు ఎగ్జామ్స్

న్యూఢిల్లీ : 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఏడాదికి రెండు సార్లు బోర్డు ఎగ్జామ్స్ నిర్వహించడానికి విధివిధానాలు రూపొందించాలని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కోరింది. సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టే యోచనను విరమించుకున్నట్లు విద్యా శాఖ తెలిపింది.

రష్యా ఆస్తులను అమెరికా స్వాధీనం చేసుకుంటే

- డీ-డాలరైజేషన్ వేగవంతం అవుతుంది:మాజీ ఐఎమ్ఎఫ్ అధికారి



అమెరికా డాలర్‌ను "ఆయుధీకరించటం" ద్వారా స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగితే అది ప్రపంచాన్ని డాలర్ నుంచి దూరం అయ్యేలా చేస్తుందని ఒక మాజీ అంతర్జాతీయ ద్రవ్య నిధి అధికారిని ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ బుధవారంనాడు రిపోర్ట్ చేసింది.

అమెరికాలోవున్న రష్యన్ ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అనుమతించే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఈ వారం సంతకం చేశాడు. మాస్కోకు వ్యతిరేకంగా ఉక్రెయిన్కు సహాయం చేయడానికి పశ్చిమ దేశాలలో స్తంభింపజేసిన రష్యా నిధులను జప్తు చేయాలని వాషింగ్టన్ చాలా కాలంగా పట్టుబడుతోంది.

అమెరికా, దాని మిత్రదేశాలు దాదాపు 300 బిలియన్ల రష్యన్ సెంట్రల్ బ్యాంక్ ఆస్తులను స్తంభింపజేసాయి. వీటిలో సుమారు 5 బిలియన్లు ఉక్రెయిన్ సంబంధిత ఆంక్షలలో భాగంగా అమెరికా బ్యాంకుల్లో ఉన్నాయి.

"డాలర్ నిల్వలను స్వాధీనం చేసుకోవడం ద్వారా అమెరికా తన కరెన్సీని సూపర్చార్జ్ చేసిన ఆయుధీకరణ ఖచ్చితంగా అమెరికా ప్రత్యర్థులను డీ-డాలరైజేషన్ వైపు చూడడానికి పురికొల్పుతుంది" అని మాజీ ఐఎమ్ఎఫ్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ హెచ్చరించినట్టు బ్లూమ్‌బెర్గ్ ఉల్లేఖించింది. బుధవారం నాడు బిడెన్ సంతకం చేసిన రెపో చట్టం ఉక్రెయిన్ కోసం 61 బిలియన్ల సైనిక సహాయ ప్యాకేజీతో పాటు, అమెరికన్ బ్యాంకులలో ఉన్న రష్యన్ ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని ఉక్రెయిన్ పునర్నిర్మాణ నిధికి బదిలీ చేయడానికి అమెరికా అధ్యక్షుడికి అధికారం ఇచ్చింది. "స్తంభింపజేసిన రష్యన్ సార్వభౌమ ఆస్తుల విలువను అన్‌లాక్ చేయడం మా అంతర్జాతీయ సంకీర్ణానికి అవసరం, అత్యవసరం" అని అమెరికా ట్రెజరీ కార్యదర్శి జానెట్ యెల్లెన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

అమెరికా ట్రెజరీ బాండ్లకుగల విదేశీ డిమాండ్, డాలర్ వినియోగ సంభావ్య పరిణామాలపై చర్చను రెపో నిబంధన తీవ్రతరం చేస్తుందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. జి-7 దేశాల, యూరోపియన్ యూనియన్ దేశాల సమ్మతిలేకుండా రష్యా ఆస్తులను అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం లేదని కూడా బ్లూమ్‌బెర్గ్ రాసింది. "డి-డాలరైజేషన్ ప్రక్రియను చైనా వేగవంతం చేయవచ్చు" అని జెపి మోర్గాన్ విశ్లేషకురాలు కేథరీన్ లీ అన్నది. జెపి మోర్గాన్ అంచనాల ప్రకారం చైనీస్ అంతర్జాతీయ వాణిజ్యంలో 70% ఇప్పటికీ డాలర్లలో ఉంది.

"అంతర్జాతీయ వాణిజ్యం, ఫైనాన్సు కోసం డాలర్‌ను ఉపయోగించే దేశాలు తమ ఆస్తులను అమెరికా ఇష్టానుసారం స్వాధీనం చేసుకోకుండా చూసుకోవాలి" అని ది కాస్ట్ ఆఫ్ ఫ్రీ మనీ రచయిత పావోలా సుబాచి బ్లూమ్‌బెర్గ్ తో అన్నాడు. స్తంభింపచేసిన రష్యా నిధులను అమెరికా స్వాధీనం చేసుకుంటే మాస్కో వాషింగ్టన్‌తో దౌత్య సంబంధాలను తగ్గించుకోవచ్చని రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ గురువారం హెచ్చరించాడు. రష్యా ఆస్తుల స్వాధీనంపై మాస్కో ప్రతిస్పందన ఆర్థిక, దౌత్యపరమైన ప్రతిఘటనల రూపంలో ఉంటుందని ఆయన చెప్పాడు.

ఐదోదశ ఎన్నికల నోటిఫికేషన్ జారీ..

సార్వత్రిక ఎన్నికల్లో ఐదోవిడత ఎన్నికల నోటిఫికేషన్‌ను శుక్రవారం కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసింది. ఈ దశలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోని 49 లోక్‌సభ స్థానాలకు మే 20న పోలింగ్ జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదలైన ఏప్రిల్ 26 నుంచి మే 3 వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసుకునేందుకు ఇసి గడువు నిచ్చింది. మే 4న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి తేదీ మే 6. బీహార్‌లో ఐదు స్థానాలు, జార్ఖండ్‌లో మూడు స్థానాలు, మహారాష్ట్రలో 13 స్థానాలు, ఒడిశాలో ఐదు, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమబెంగాల్‌లో ఏడు, జమ్మూకాశ్మీర్‌లో ఒకటి, లడఖ్‌లో ఒక స్థానానికి ఓటింగ్ నిర్వహించనున్నారు.

లోకో పైలట్లు క్రికెట్ చూశారనడానికి ఎలాంటి ఆధారాలూ లేవు

- దర్యాప్తు అధికారులు

చెన్నై : గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగిన సమయంలో లోకో పైలట్లు క్రికెట్ చూస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తులో అందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది మార్చిలో 'లోకో పైలట్, కో-పైలట్ ఇద్దరూ క్రికెట్ చూడ్డం వలన రైలు ప్రమాదం జరిగింది' అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. లోకోపైలట్ ఎస్ఎంఎస్ రావు, అసిస్టెంట్ లోకో పైలట్ ఎస్ చిరంజీవి (రైలు ప్రమాదంలో ఇద్దరూ మరణించారు) ఉపయోగించిన మొబైల్ ఫోన్లలో డేటా వినియోగంపై పరిశోధన జరిపిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికారులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిన రైల్వే సేఫ్టీ కమిషనర్ ప్రంజీవ్ సక్సేనా కూడా తన నివేదికలో లోకో పైలట్లు క్రికెట్ చూస్తున్నారని పేర్కొనలేదు. గత ఏడాది అక్టోబర్ 29న విజయనగరం జిల్లాలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో 17 మంది మరణించారు. మరో 34 మంది గాయపడ్డారు.

ఈ ఏడాది మార్చి 3న, రైల్వే మంత్రి ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ 'లోకో పైలట్, కో-పైలట్ ఇద్దరూ ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ పరధ్యానంలో పడ్డారు. ఇప్పుడు మేము అటువంటి పరధ్యానాన్ని గుర్తించగల వ్యవస్థలను ఇన్‌స్టాల్ చేస్తున్నాము. కాబట్టి ఇప్పుడున్న పైలట్‌లు, అసిస్టెంట్ పైలట్లు రైలును నడపడంపై పూర్తిగా దృష్టి పెట్టాలి' అని అన్నారు.

రైల్వే మంత్రి వ్యాఖ్యలపై వాల్తేరు డివిజన్‌లోని ఒక సీనియర్ అధికారి స్పందిస్తూ 'లోకో పైలట్, అతని సహాయకుడు ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు, డ్యూటీలో ఉన్నప్పుడు క్రికెట్ చూస్తున్నారని ఆరోపిస్తూ రికార్డు చేయడం "తీవ్రమైన" పొరపాటు' అని అన్నారు. 'దీన్ని (రైల్వే మంత్రి ఆరోపణలు) రుజువు చేయడానికి ఇప్పుడు ఎలాంటి ఆధారాలు లేవు. ఇది కేవలం పుకారు మాత్రమే. మేము కారుణ్య ప్రాతిపదికన వారి జీవిత భాగస్వాములకు ఉపాధి కల్పించాము' అని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారి ఒకరు చెప్పారు.

బీజేపీలోకి తప్పుడు వార్తల యూట్యూబర్



న్యూఢిల్లీ : వివాదాస్పద బీహార్ యూట్యూబర్ త్రిపురారి కుమార్ తివారీ అలియాస్ మనీష్ కశ్యప్ గురువారం బిజెపిలో చేరారు. బిజెపి ఎంపి మనోజ్ తివారీ సమక్షంలో ఆ పార్టీలో చేరిన మనీష్ తరువాత పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాను కలుసుకున్నారు. బీహార్‌కు వలస కార్మికులపై తమిళనాడులో దాడులు జరుగుతున్నాయని తప్పుడు వార్తలు యూ ట్యూబ్‌లో పెట్టడంతో కశ్యప్‌ను గత ఏడాది అరెస్టు చేశారు. సుమారు తొమ్మిది నెలల పాటు తమిళనాడు జైల్లో ఉండి, గత ఏడాది డిసెంబరులో బెయిల్‌పై విడుదలయ్యాడు.

తమిళనాడులో బీహార్ వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయని తప్పుడు వార్తలు ప్రసారమవుతున్నప్పుడే.. వాటితో బిజెపికి సంబంధం ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వార్తలను ప్రసారం చేసిన కశ్యప్ ఇప్పుడు బిజెపిలో చేరడంతో ఆ విమర్శలు నిజమేనని స్పష్టమయింది. సోషల్ మీడియా పేరుతో ప్రజల నుంచి అక్రమ వసూళ్లు, పశ్చిమ చంపారన్ జిల్లాలో మహారాణి జానకీ కున్వార్ ఆసుపత్రి ఆవరణలోని కింగ్ ఎడ్వర్డ్ విగ్రహం ధ్వంసం, పోలీసులపై దాడి, పుల్వామా ఉగ్రదాడి తరువాత పాట్నాలోని కాశ్మీరీ దుకాణదారులపై దాడి తదితర కేసులలోనూ పోలీసులు గతంలో కశ్యప్‌ను అరెస్టు చేశారు. బీహార్‌లో 13, తమిళనాడులో తొమ్మిది కేసులు నమోదయ్యాయి. వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కశ్యప్‌ను బిజెపి పోటీలో నిలపనున్నట్లు తెలిసింది.

ప్రతిపక్షాలకు గట్టి దెబ్బ

- ఇవిఎంల కేసులో సుప్రీం తీర్పుపై మోడీ

పాట్నా : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎంల) కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌తోసహా ప్రతిపక్షాలకు గట్టి దెబ్బ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇవిఎంలపై అవిశ్వాసం సృష్టించేందుకు ప్రయత్నించినందుకు ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. శుక్రవారం బీహార్‌లోని అరారియా, ముంగేర్‌ల్లో జరిగిన ఎన్నికల బహిరంగ సభల్లో మోడీ ప్రసంగించారు. కాంగ్రెస్‌తో సహా ఇండియా వేదికలో పార్టీలు ఇవిఎంలపై అవిశ్వాసం సృష్టించేందుకు ప్రయత్నించాయని ఆరోపించారు.